website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

ఫిబ్రవరి 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-




## భారత రత్న పొందిన మాజీ ప్రధాన మంత్రి

## శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయిగారు



భారత రత్న పొందిన 22వ బ్రాహ్మణ రత్నం

బ్రాహ్మణ ఆణిముత్యాలు



రామకృష్ణ పరమహంస

ప్రముఖుల పరిచయం





LeadsLite
ONLINE SALES / LEADS TRACKING SOFTWARE
➤ SIMPLE ➤ AFFORDABLE ➤ CUSTOMIZABLE
GET STARTED IN 15 SEC VISIT:WWW.LEADSLITE.COM CALL :+91-9007465991

# అతి తక్కువ ఖర్చుతో ఇంటర్‌నెట్‌లో మీరు ప్రకటనలు ఇవ్వవచ్చు.

కేవలం రూ. 500/- లకే ఫుల్ పేజి సైజులో ప్రకటన ఇవ్వబడును.
సంవత్సరం కాలంపాటు ప్రకటన ఇస్తే కేవలం రూ. 5000/- లు మాత్రమే.
ఈ అపూర్వ అవకాశాన్ని ప్రకటన దారులు వినియోగించుకోండి.
www.yagnopaveetham.com
www.saisannidhi.co.in లలో వినియోగించుకోవచ్చును.
వివరములకు : 9966250595



# వధూవరులకు శుభవార్త !



మీ అబ్బాయి / అమ్మాయి ఫోటోతో మీ కుటుంబ వివరాలు, వధువు / వరుని వివరాలు యజ్ఞోపవీతం ఇంటర్‌నెట్‌లో ఒక నెల ప్రకటనకు కేవలం రూ. 500/-లు మాత్రమే. ఫుల్ పేజి అంతా మీకు కేటాయించబడుతుంది. కనుక అబ్బాయి / అమ్మాయి ఫోటోలు రెండు రకాలైన పంపవచ్చును.

ఈ ఇంటర్‌నెట్ ప్రకటన ఇచ్చిన వారికి ఒకనెల " యజ్ఞోపవీతం " పత్రిక ఉచితంగా పంపబడటమే గాక ఆ నెల యజ్ఞోపవీతం మాస పత్రికలో మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఉచితంగా ప్రచురించబడును.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595 , 94404 58966

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 350/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన ఊరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక.**

---

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్సర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో** పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1. దేశభక్తి
2. హిందుత్వం
3. ఆస్తికత్వం
4. సదాచారాల సంరక్షణ
5. వేదాల పరిరక్షణ
6. శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజ కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజ (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజ (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజ (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,

---

ప్రారంభం:అక్టోబర్-2006

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.





### గాయత్రి మంత్రం


ఓం భూర్భువ స్సువ:। ఓం త త్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్

సంపుటి : 12 (8) ఫిబ్రవరి 2015 సంచిక : 11

## విషయసూచిక




| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్,మే నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| శ్రీఅటల్‌విహారీ వాజ్‌పేయిపై ప్రత్యేక వ్యాసం. . | : | 7,8 |
| శృంగేరికి నూతన పీఠాధిపతి | : | 9 |
| రాష్ట్రస్థాయి నూతన సంఘాల కార్యవర్గాల సమాచారం | : | 10 |
| పద్మశ్రీని వరించిన శ్రీకోట | : | 11 |
| ప్రకటన | : | 12 |
| ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం - | : | 13,14 |
| శివుడు-శివరాత్రి ప్రాశస్త్యం | : | 15 |
| ధారావాహికం: మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 16 |
| కైలాస సరోవరి యాత్రా విశేషాలు-శ్రీడి.రామకృష్ణశర్మ. | : | 17,18,19 |
| ధారావాహికం: బ్రాహ్మణ ఆణిముత్యాలు-శ్రీరామకృష్ణ పరమహంస. | : | 20 |
| ప్రముఖుల పరిచయం | : | 21 |
| ధర్మసందేహాలకు సమాధానాలు-శ్రీతెలకపల్లె | : | 22, |
| వార్తలు | : | 23,24 |
| తెలుసుకుందాం! | : | 25 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 26 |
| బ్రాహ్మణుడికి బ్రతుకేతి? | : | 27 |
| బ్రాహ్మణులు చేసిన పాపం ఏమిటి? | : | 28,29 |
| సుప్రభాత సేవలు గైనుమయ్యా- శివయ్య | : | 30 |
| ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం,వార్తలు | : | 31 |
| ధారావాహికం:చిన్నారుల పేజి | : | 32 |
| ఫిబ్రవరి నెల రాశిఫలాలు | : | 33,34 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 35 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 36,37 |
| ప్రకటన,వార్తలు | : | 38 |

**మా పాఠకులకు,చందాదారులకు మరియు ప్రకటనకర్తలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు!**

**- యజ్ఞోపవీతం యాజమాన్యం.**

email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260.
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా,సెల్7842691270.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: **9966250595**ను సంప్రదించగలరు. 2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవలెను.

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

-సంపాదకులు

## జనవరి నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా శంకరంపేట ప్రతినిధి శ్రీగుడి చంద్రశేఖర్-1జీవితచందా+1-ఐదు సంవ॥ల చందా,ఇరువురు వార్షికచందాదారుల్ని.
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీఏ.సుదర్శనరావు - ఒకరిని.
మా నెల్లూరు ప్రతినిధి శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు-ముగ్గురిని.
త్రిపురాంతకం అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు-ఒకరిని.
మా పొదిలి ప్రతినిధి శ్రీఆర్.రామబ్రహ్మం- ఐదుగురిని.
మా ఆత్మీయులు శ్రీకె.యస్.నాగప్రకాష్.హిందూపూర్ వారు నలుగురిని.

## ఈనెల జీవిత సభ్యులుగా చేరినవారు-

శ్రీమాధవ శర్మ ,కడప ఇద్దరు జీవితచందాలు చేర్పించారు.

వీరికి ధన్యవాదాలు!


వధువుల వరుల జాబితా

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

ఫిబ్రవరి లో విడుదల

**300 మంది అమ్మాయిలు+ 300మంది అబ్బాయిల జాబిత**

**వివరాలకు: 9966260595.**

శుచి,రుచి.అభిరుచుల మేలుకలయిక

**శ్రీ పవన్‌సాయి**

శుచి,రుచి.అభిరుచుల మేలుకలయిక



**బ్రాహ్మణ కేటరింగ్**



అనుభవజ్ఞులైన తెనాలి వంటవారు,మర్యాదతో మెలిగే సిబ్బంది, సాంప్రదాయక రుచులతో ఏ ప్రాంతానికైనా మీకోసం...



**రంగావఝ్ఝల సత్యనారాయణ శాస్త్రి**

ఫోన్:08647-225454
సెల్:9296853812,9966460340

శ్రీవీరాంజనేయస్వామివారి దేవస్థానంలో,అరండల్‌పేట, నరసరావుపేట.గుంటూరుజిల్లా

గమనిక:గుంటూరు,ప్రకాశం,విజయవాడ,హైదరాబాద్ ప్రాంతాల వారు కూడా మా క్యాటరర్స్ సేవలు పొందవచ్చును.



## యజ్ఞోపవీతం పత్రిక విక్రయించు ఏజెంట్లు

విజయవాడ:శ్రీరాఘవేంద్ర బుక్‌స్టాల్,ఆర్.టి.సి.బస్‌స్టాండ్,సెల్: 9290083744.
విజయవాడ:శ్రీ జి.వెంకటేశ్వరరెడ్డి,సెల్:9849773681.
విశాఖపట్టణం:శ్రీవి.భాస్కరరావు,సెల్:9948290318.
విశాఖపట్టణం:శ్రీఓ.రమణ,సెల్:9948016227.
నెల్లూరు:శ్రీపి.వెంకటరత్నం,సెల్:9849773681.
ఒంగోలు: శ్రీహరి,ఆర్.టి.సి.బుక్‌స్టాల్,సెల్:9901031220.
మచిలీపట్టణం:శ్రీహరిగోపాల్‌శర్మ,సెల్:9912742349.
శ్రీకాకుళం:శ్రీవి.వి.రమణాచారి,సెల్:9440635307.

ఇతర పట్టణాలలో ఏజెన్సీకావలసినవారు సంప్రదించవచ్చు:-
యజ్ఞోపవీతం,శివాలయం వీధి,మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,సెల్:9966250595.

విజయమనేది మజిలీ కాదు. అది నిరంతర యాత్ర.

గాయత్రి యంత్రం







# సంపాదకీయం

## లెటర్‌ప్యాడ్‌లకు,విజిటింగ్‌కార్డులకు కొదవలేని కాలమొచ్చింది!

ఆంధ్రరాష్ట్రంలోని బ్రాహ్మణకుల నేతలకు కలిసొచ్చేకాలం వచ్చింది.రాష్ట్రస్థాయిలో ఇప్పటికి రెండు రాష్ట్రస్థాయి సంఘాలు ఏర్పడ్డాయి.కులసంఘంలో పదవులు కావాలని తహ తహలాడే నేతలుకానివారికి కూడా కలిసొచ్చిన కాలమయ్యింది.రెండు సంఘాలకు మేము నాయకులు కావాలన్న తపన మినహా, ప్రజాస్వామ్యబద్ధంగా మనం ఈ ఎన్నికల ప్రక్రియ జరుపుతున్నామా? అన్నది ఎవరూ ఆలోచించలేదు. పదువులు కావాల్సిన వారికి పదవుల పందారంగా జరిగిపోయింది.ఇహ కార్యవర్గాలకు క్రొత్త పదవులతో లెటర్‌ప్యాడ్‌లు,విజిటింగ్‌కార్డులకు కొదవలేదు.**ఇరు సంఘాలకు ఒక్క రూపాయి మూలధనం లేదు.బ్రాహ్మణులకు ఎలా సహాయపడగలగాలన్న వ్యూహరచన అంతకంటే లేదు.**తమ పలుకుబడికి ఉపయోగించుకోవాలన్న తపన మినహా ఏదీ కన్పించడంలేదు.సమాఖ్య అంటే అర్థం కొన్నిసంఘాల సమూహం.అది జిల్లాకు కావచ్చు.రాష్ట్రానికీ కావచ్చు.ఇక్కడ వ్యక్తులకు ప్రాముఖ్యం కాదు..మండల సంఘాల అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారులు ముగ్గురు ఆమండల ప్రతినిధులకు మాత్రమే జిల్లా సంఘంలో సభ్యత్వం ఉంటుంది.ఉండాలి.అలాగాక వారి ముగ్గురి ఆమోదంతో మరో ప్రతినిధిని జిల్లా సంఘానికి ప్రతినిధి కావచ్చు. వీరందరూ కలిసి జిల్లా సంఘం ఏర్పడాలి. అలాగే ఆ యా జిల్లాల అధ్యక్ష,కార్యదర్శ,కోశాధికారులు,వారి సంఘం నుంచి అడాప్ట్‌చేసిన మరోవ్యక్తి కలిపి రాష్ట్ర స్థాయి సంఘం ఎన్నికలు జరగాలి. ఇక్కడా రెండు సంఘాలు వారికి కావలసిన ప్రతినిధులను పిలిపించుకొని కార్యవర్గం ఏర్పాటుచేసుకున్నారు.అయితే 13జిల్లాల ప్రాతినిధ్యం రెండుసంఘాల్లోలేరు. ఒక సంఘంలో 12 జిల్లాలకు, మరోసంఘంలో 10జిల్లాలకే ప్రాతినిధ్యం లభించింది. అంటే ఆయా జిల్లాలకు చెందిన వారు ఆయా సంఘాలవారికి ఒక్క ప్రతినిధికూడా దొరకనట్లే కదా!.

23వతేదీన విజయవాడలో జరిగిన సంఘానికి ఓటింగ్ హక్కు(వారు కల్పించిన) వారందరూ రాలేదు.కేవలం 33మంది మాత్రమే అక్కడ హాజరయ్యారు. కాగా 45మందితో కార్యవర్గాన్ని ప్రకటించారు.అంటే హాజరుకానివారికి కూడా పదవులు లభించాయి. కాగా జనవరి 11తేదీన నెల్లూరులో జరిగిన సమావేశంలో హాజరుఅయినవారికీ పదవులు కటబెట్టారు.కాగా ఉపాధ్యక్షులుగా ప్రకటింపబడిన ప్రభల సుబ్రహ్మణ్యం సమాఖ్య రిజిస్ట్రేషన్ జరిగినరోజే మరణించడం విచారకరం.

ఈ రెండు సంఘాలు ఏమిచేస్తారోఅని అదృతగా,ఆశక్తిగా సామాన్య బ్రాహ్మణులు ఎదురుచూస్తున్నారు. వీరిరువురూ పోటాపోటీ సేవా కార్యక్రమాలు చేయగలరనే ఆశిద్దాం.పేద బ్రాహ్మణులకు సముచిత సహాయం,బీద విద్యార్ధులకు ఆర్ధిక సహాయం,అనారోగ్యానికి గురైన పేద బ్రాహ్మణులకు ఆర్ధిక సహాయం,ప్రతిజిల్లాల్లో బీదబ్రాహ్మణ విద్యార్ధుల కోసం హాస్టళ్ళనిర్మాణం,నిరుపేదలైన బ్రాహ్మణులకు వృద్ధాశ్రమాలు ఏర్పాటుచేయాలి. సంఘ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక భవనం కావాలి.తెలంగాణాలో కే.సి.ఆర్ ప్రభుత్వం బ్రాహ్మణభవన్‌కు రూ.10కోట్లు ప్రకటించింది.అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా బ్రాహ్మణభవన్‌కు స్థలం,నిర్మాణానికి నిధులు రాష్ట్రప్రభుత్వం ద్వారా సాధించాలి. ప్రకటించిన కార్పొరేషన్ విధివిధానాలు ప్రకటింపజేసుకొని,అర్హులైనవారికి ఉపయోగపడేలా చూడాలి.మూడో సఘం ఫిబ్రవరి ఆర్భవిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.వారూ పోటీగా బ్రాహ్మణులందరికీ ఉపయోగపడేలా వ్యవహరిస్తేమంచిది. అలాగాక మూడు సంఘాలు లెటర్‌ప్యాడ్‌లకు,విజిటింగ్‌కార్డులను చూసుకొని మురిసిపోతే వారి మనుగడనే కోల్పోతారన్నది వారు గుర్తిస్తే మంచిది.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham.com

# ఫిబ్రవరి,మార్చి ,ఏప్రెల్,మే నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహూర్తాలు

## 2015 ఫిబ్రవరి నెల పండుగలు

14 దయానంద సరస్వతి జయంతి
**17 మహాశివరాత్రి**
19 ఛత్రపతి శివాజీ జయంతి
20 రామకృష్ణ పరమహంస జయంతి

## 2015 మార్చి నెల పండుగలు

6 హోళి
**21 ఉగాది** (తెలుగు, కన్నడ, మరాఠి, (ఉత్తర్‌ప్రదేశ్))
**28 శ్రీరామనవమి**

## ఏప్రిల్‌నెల పండుగలు–సెలవులు

3 గుడ్‌ఫ్రైడే
4 మహాచైత్రీ, ఇంద్రపూజ, చంద్రగ్రహణం
5 యీష్టరు దినము
14 మేష సంక్రమణము ప 3.27, సౌరవత్సరాది
15 మతత్రయ ఏకాదశీ
17 మాసశివరాత్రి,
18 సర్వ అమావాస్య
20 చంద్రదర్శనం
21 పరశురామజయంతి, అక్షయతృతీయ, సింహాచల చందనోత్సవము రజ్జబ్‌నెల ప్రా॥
23 శ్రీశంకరాచార్య జయంతి
28 వాసవీ జయంతి
29సర్వ ఏకాదశి, అన్నవరం, కాళ్ళ కూరు, అన్నపరప్పాడు, అత్తిలి, స్వామివార్ల కళ్యాణం.

## మే-2015

1 మేడే, శ్రీనృసింహ ద్వాదశి
3 బుద్ధ పూర్ణిమ
4 వ్యాస పూర్ణిమ
7 సంకటహర చతుర్థి
11 కృత్తిక కార్తె, నిజ కార్తరీ
13 హనుమజ్జయంతి
16 మాస శివరాత్రి, శని త్రయోదశి
19 బుద్ధ జయంతి
25 రోహిణీ కార్తె
29 నిర్జల ఏకాదశి, కార్తరీ త్యాగము
30 కూర్మ ద్వాదశి.

## ఫిబ్రవరి 2015 శుభముహూర్తాలు

1 ఫిబ్రవరి 2015 ఆదివారం మాఘ శుద్ధ త్రయోదశి, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.54 ని॥లకు నూతన గృహారంభం, వివాహము, నూతన క్రయవిక్రయాదులకు.
2 ఫిబ్రవరి 2015 సోమవారం మాఘశుద్ధ చతుర్థశి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.49 ని॥అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, డోలారోహణం.
4 ఫిబ్రవరి 2015 బుధవారం మాఘబహుళ పాడ్యమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.42 ని॥లకు వివాహము.
5 ఫిబ్రవరి 2015 గురువారం మాఘ బహుళ విదియ, మఖ నక్షత్రం, తులాలగ్నము, రా.12.32ని॥లకు వివాహమ, గృహప్రవేశము
6 ఫిబ్రవరి 2015 శుక్రవారం మాఘ బహుళ విదియ, ఉత్తర నక్షత్రము, ధనుర్లగ్నము, తె.4.28 ని॥లకు వివాహము, గృహప్రవేశము
9 ఫిబ్రవరి 2015 సోమవారం మాఘ బహుళ పంచమి, చిత్త నక్షత్రం, మేష లగ్నము ఉ.11.32 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసము, గృహారంభం.
11 ఫిబ్రవరి 2015 బుధవారం మాఘ బహుళ సప్తమి, స్వాతి నక్షత్రం, మేఘలగ్నము, ఉ.10.18 ని॥లకుప్రాశన, ఉపనయనము వివాహము, గృహప్రవేశము
14 ఫిబ్రవరి 2015 శనివారం మాఘ బహుళ దశమి, మూల నక్షత్రం, మకరలగ్నము, తె.5.34 ని॥లకు వివాహమ, గృహప్రవేశము
21 ఫిబ్రవరి 2015 శనివారం ఫాల్గుణ శుద్ధ తదియ, ఉత్తరాభాద్ర నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.06 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, అక్షరాభ్యాసము.
22 ఫిబ్రవరి 2015 ఆదివారం ఫాల్గుణ శుద్ధ చవితి, రేవతి నక్షత్రము, మేషలగ్నము, ఉ.10.16 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులు
23 ఫిబ్రవరి 2015 సోమవారం ఫాల్గుణ శుద్ధ పంచమి, అశ్విని నక్షత్రం, మేష లగ్నము, ఉ.10.18 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, డొలారోహణం.
25 ఫిబ్రవరి 2015 బుధవారం ఫాల్గుణ శుద్ధ సప్తమి, రోహిణి నక్షత్రం, మకర లగ్నము, తె.4.45 ని॥లకువివాహము, గృహ ప్రవేశము

## 2015 మార్చి శుభముహూర్తాలు

2015 మార్చి 1 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి, పుష్యమి నక్షత్రము, మకరలగ్నము తె.4.28 ని॥లకు గృహప్రవేశము
2015 మార్చి 4 బుధవారం ఫాల్గుణ శుద్ధ చతుర్థి మఖ నక్షత్రం, ధనుర్లగ్నము రా.2.50 ని॥లకు వివాహము
2015 మార్చి 7 శనివారం ఫాల్గుణ బహుళ విదియ, ఉత్తర నక్షత్రం మేషలగ్నము, ఉ.8.30 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసము, వివాహము ఉపనయనము
2015 మార్చి 7 శనివారం ఫాల్గున బహుళ విదియ, హస్త నోత్రం, ధనుర్లగ్నం రా.2.36 ని॥లకు వివాహము, గృహప్రవేశము
2015 మార్చి 8 ఆదివారం ఫాల్గుణ బహుళ తదియ, హస్త నక్షత్రం, మేషలగ్నము ఉ.9.30ని॥లకు అన్నప్రాశన, ఉవయనము వివాహము
2015 మార్చి 15 ఆదివారం ఫాల్గుణ బహుళ దశమి, ఉత్తరాషాఢ నక్షత్రం, తులా లగ్నము, రా.9.54 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

## ఎప్రిల్ నెల:2015శుభముహుర్తాలు


6 సోమ బ విదియ స్వాతి డోలారోహణ క్రయవిక్రయాదీనాం మిథునం రాజా ఉ 10.59 (సవాంశ)
7 మంగళ తదియ అనూరాధ గృహారంభ ప్రవేశాదీనాం కుంభో ర తె.4.22
8 బుధ చవితి అనూరాధ డోలారోహణ క్రయవిక్రయాదీవాం సింహో ర ప 3.53
10 శుక్రషష్టి మూల డోలారోహణ ఉపనయన వివాహ క్రయవిక్రయాదీనాం మిథునం (నవాంశ ఉ 10.16) సింహో రప 3.45 డోలారోహణస్య
11 శని సప్తమి ఉ.షా గృహప్రవేశస్య కుంభోర తె 4.06
12 ఆది అష్టమి ఉ.షా డోలారోహణస్య సింహో మతాం ర సా 3.36 శ్రవణం గృహారంభ ప్రవేశాదీనాం కుంభో నమ:తె4.02 (రి:ఫ చంద్ర:)
21 మంగళ శు తదియ రోహిణి (వివాహస్య) కుంభో ర తె 3.26
22 బుధ చవితి రోహిణి అన్ననప్రాశనోపనయ నాక్షరస్వీకార వివాహ క్రవిక్రయాదీనాం మిథునం చోర: ఉ 10.48 (రి:ఫ చంద్ర) మృగశిర డోలారోహణ క్రవిక్రయాదీనాం సింహో ర ప 2.56 వివాహస్య మకరో ర రా 1.03 వివాహగృహారంభ ప్రవేశాదీనాం కుంభో వసు: రా 3.22
24 శుక్ర షష్టి అర్ద్ర అశ్వలాయనోపనయనస్య మిథునం ర ఉ 10.40 (దు.స్పర్శ) పునర్వసు గృహారంభస్య కుంభో ర తె 3.13
25 శని సప్తమి పునర్వసు అన్న రపాశనోపనయనన నాక్షర స్వీకార క్రయవిక్రయ గృహారంభాదీనాం మిథునం మతాం ర ఉ 10.35 డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకో ర ప 11.33 సింహో వసు: ప 2.43
26 ఆది అష్టమి పుష్యమి డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకో ర ప 11.28
29 బుధ ఏకాదశి ఉ.ఫ.వివాహ గృహారంభవ్రేశాదీనాం కుంభో రాజా రా 2.37 (7 చంద్ర:)

## మేనెల శుభముహూర్తాలు:

మే 1 శుక్రవారం వైశాఖ శుద్ధ త్రయోదశి, హస్త నక్షత్రం, కర్కాటక ట్నం ఉ.11.45 నిముషములకు వివాహం, నూతన క్రయ విక్రయములకు.
మే 3 ఆదివారం వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రం,కరాటక ట్నం, మ.11.48 నిముషములకు డోలారోహణం, క్రయ విక్రయాదులు, విద్యారంభం, హస్త నక్షత్రం, మకరలగ్నం, తె.4.07 ని॥లకు గృహప్రవేశము
మే 4 సోమవారం వైశాఖ బహుళ పాడ్యమి, విశాఖ నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.11.10 నిలకు డోలారోహణం, క్రవిక్రయాదులకు. విద్యారంభం
మే 6 బుధవారం వైశాఖ బహుళ తదియ, అనూరాధ నక్షత్రం, కర్కాట లగ్నం ఉ.10.46 ని॥లకు అన్నప్రాశన, ఉపనయన, వివాహం
మే 8 శుక్రవారం వైశాఖ బహుళ పంచమి, మూలా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ10.51 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, విద్యారంభం.
మే 10 ఆదివారం వైశాఖ బహుళ సప్తమి, ఉత్తరాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.48 ని॥లకు డోలారోహణం, ఉపనయనం విద్యారంభం.
మే 24 ఆదివారం జ్యేష్ఠ శుద్ధ పస్తమి, ఆశ్లేష నక్షత్రం, కర్కాటలక లగ్నం, ఉ.9.58 ని॥లకు వివాహం. నూతన విద్యారంభం, ఉపనయనం
మే 25 సోమవారం జ్యేష్ఠ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, కర్కాటక లగ్నము ఉ.9.59 ని॥లకు అన్నప్రాసన, క్రవిక్రయాదులకు ఉపయనం, డోలారోహణం
మే 28 గురువారం జ్యేష్ఠ శుద్ధ దశమి, ఉత్తర నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.9.48 ని॥లకు నూతన విద్యారంభ క్రయ విక్రయాదులకు, ఉపనయనం,
మే 29 శుక్రవారం జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, హస్త నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.10.11 ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం

# మన జాతిరత్నాల్లో శ్రీఅటల్‌బిహారివాజ్‌పాయ్ 22వ భారతరత్నం!

*భారతప్రభుత్వం ఇప్పటి వరకు 43మందికి **"భారతరత్న"**ఇచ్చి గౌరవించగా,వారిలో 22మంది బ్రాహ్మణులు కావడం బ్రాహ్మణజాతికే గర్వ కారణం.వీరిని మనందరం ఆదర్శంగా తీసుకుని భావితరాలవారు మనం కూడా ఆదర్శప్రాయుల*



## అందరివాడు అటల్

దేశంలో అత్యంత ఆకర్షణ ఉన్న నేతల్లో ఒకరైన వాజ్ పేయి అజాత శత్రువుగా పేరు పొందారు, బీజేపీలోనేగాక పార్టీలకు అతీతంగా కూడా అందరి ఆమోదం పొందిన నేతగా గుర్తింపు పొందారు. 1924 డిసెంబరు 25న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో **మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో వాజ్‌పేయి జన్మిం చారు.** ఆయన పూర్తిపేరు అటల బిహారీ వాజ్‌పేయి. కృష్ణబిహారీ వాజ్ పేయి, కృష్ణాదేవి ఆయన తల్లిదండ్రులు. ఐదు దశాబ్దాలకు పైగా పార్లమెంటు సభ్యుడిగా కొనసాగిన **వాజ్‌పేయి బ్రహ్మచారి,** మచ్చ లేని నేతగా పేరుపొందిన వాజ్‌పేయి, మంచి వక్త, కవి కూడా, **1942-45 మధ్య క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బ్రిటిష్ పాలనను వ్యతిరేకించి జైలుకెళ్లారు. తొలుత కమ్యూనిష్టుగా రాజకీయాల్లో ప్రవేశించినా... ఆ తర్వాత ఆర్ఎస్ఎస్‌పట్ల ఆకర్షితు లయ్యారు. ఆర్ఎస్ఎస్ పత్రికను నడపడానికి 1950వ దశకంలో తన న్యాయవాద చదువును వదిలేశారు. బీజేపీకి పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీకి సన్నిహిత అనుచరుడిగా మారారు. 1957లో తొలిసారిగా ఉత్తర ప్రదేశ్‌లోని బలరాంపూర్ లోక్‌సభ స్థానం నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఆర్ఎస్ఎస్ మూలాలతో జనసంఘ్‌లో మితవాద నేతగా ఎదిగారు. 1980లో బీజేపీ ఏర్పాటు అనంతరం ఆ పార్టీకి తొలి అధ్యక్షుడిగా వ్యవహరించారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేతగాను కొనసాగారు.**

**బాబ్రి మసీదు కూల్చివేత అనంతరం 90వ దశకంలో బీజేపీతో కలసి నడవడంపై ఊగిసలాటతో ఉన్న మిత్రపక్షాలు... వాజ్‌పేయి చరిష్మాతో ఆ పార్టీ వైపు మొగ్గాయి. దీంతో తొలిసారిగా కేంద్రంలో తొలిసారి బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడింది. అది కొద్దికాలమే నిలిచినా... ఆతర్వాత వాజ్‌పేయి నాయకత్వమే బీజేపీకి మార్గనిర్దేశనం చేసింది.** ఎక్కువకాలం ప్రధానిగా కొనసాగిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా వాజ్‌పేయి రికార్డు నెలకొల్పారు. బీజేపీకి జాతీయవాద పార్టీగా మరింత గుర్తింపు తేవడంలో వాజ్‌పేయి కృషి అనన్యసామాన్యం.

**ఆయన హయాంలో భారత్-పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఎంతో మెరుగయ్యాయి. 1999లో పాకిస్తాన్‌లోని లాహోర్‌కు సరిహద్దుల నుంచి బస్సులో వెళ్లడం చరిత్ర సృష్టించింది కూడా. అంతేకాదు ఎల్‌కె అధ్వానీ సహా బీజేపీ నేతలంతా బాబ్రీ మసీదు కూల్చివేతను సమర్థించినా...** దానిని వాజ్‌పేయి బహిరంగంగా స్పష్టంగా ఖండించడం గమనార్హం.

1996లో బీజేపీ ఆధ్వర్యంలో తొలి సంకీర్ణ ప్రభుత్వానికి వాజ్‌పేయి నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వం పడిపో వడంతో ప్రధానిగా 13 రోజులే కొనసాగారు.

**1998లో ఆయన ఆధ్వర్యంలో రెండోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది.** ఈసారి కూడా అన్నాడిఎంకే అధినేత్రి జయలలిత మద్దతు ఉపసంహరించుకోవడంతో 13 నెలలకే అధికారం కోల్పోయారు. అయితే పదవిలో ఉన్న ఈ కొద్దికాలంలోనే భారత్ ఎన్నో ఘనతలను నమోదు చేసింది. అమెరికా సహా ప్రపంచదేశాల హెచ్చరికలు చేసినా... 1998 మేలో పోఖ్రాన్‌లో అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించి మన సత్తాను ప్రపంచానికి చాటారు.

ఇక 1999లో మూడోసారి ఎన్డీఏ నేతృత్వంలోని స్థిర సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడగా.. అప్పటి నుంచి 2004 వరకు వాజ్‌పేయి ప్రధానిగా కొనసాగారు. ఈ సమయంలోనే 2001లో అప్పటి పాకిస్థాన్ సైనిక పాలకుడు పర్వేజ్ ముషార్రఫ్‌తో ఆగ్రా సదస్సు నిర్వహించారు. వాజ్‌పేయి వ్యక్తిత్వంపై ఎలాంటి సందేహం లేకున్నా... ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఆయుధాల కుంభకోణం వెలుగులోకి వచ్చి బీజేపీకి పెద్ద దెబ్బ తగిలింది.

## ఐదేళ్లుగా మౌనమే...!

గొప్ప వక్తగా పేరున్న వాజ్‌పేయి గొంతు అనారోగ్యంతో మూగబోయింది. 2009లో స్ట్రోక్ కారణంగా మాట్లాడలేకపోతున్నారు. జ్ఞాపకశక్తి తగ్గుదల, దీర్ఘకాలిక మధుమేహ వ్యాధితో బాధపడుతున్నట్టు సన్నిహితులంటున్నారు. నేడు 90వ వసంతంలోకి అడుగుపెడుతున్న వాజ్‌పేయి వృద్ధాప్య రుగ్మతలతో బాధపడుతున్నారు.**"కొన్నిసార్లు వారు మనుషులను గుర్తుపట్టినట్టు కనిపించినా వారు మాట్లాడలేకపోతున్నారు"** అని సన్నిహితులు చెబుతుంటారు. చెకప్ కోసం ఎయిమ్స్ అస్పత్రికి మినహా బయటకు వెళ్లిన ఉదంతాలు లేవు. **2007లో చివరిసారిగా ఆయన లక్నోలో బహిరంగ సభలో మాట్లాడారు. వాజ్‌పేయి బాగోగులను దత్తపుత్రిక నమిత చూసుకుంటున్నారు.**


## వారి సేవలకు సరైన గుర్తింపు: మోదీ

అటల్‌బిహారీ వాజ్‌పేయికు భారతరత్న పురస్కరం ప్రకటించడంపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం వారికి ప్రకటించడం... దేశానికి ఆ మహానుభావులు చేసిన సేవలకు లభించిన సరైన గుర్తింపని అభివర్ణించారు. భారతరత్న పురస్కారాల ప్రకటన వెలువడగానే **"చాలా సంతోషంగా ఉందంటూ" మోదీ ట్వీట్ చేశారు. ఒక దార్శనికుడు, సూర్తిప్రదాత, ప్రముఖుల్లోకెల్లా**

మిగతా ప్రక్క పేజీలో . . .

గొప్పవ్యక్తులందరూ ఏదో ఒకదశలో ఆత్మజ్ఞాన ప్రేరితులే.

**7వ పేజీ తరువాయి , , ,**



**ప్రముఖుడు, భారత్‌కు ఆయన సేవలు అమూల్యం"** అంటూ వాజ్‌పేయిని కొనియాడారు.

**వాజ్‌పేయితో నాది అరుదైన స్నేహం: అద్వాని**


వాజ్‌పేయికి భారతరత్న పురస్కారం అందిస్తున్న విషయం తెలియగానే వాజ్‌పేయితో ఐదుదశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. **"వాజ్‌పేయి అసామాన్య దేశభక్తుడు. ఎలాంటి కళంకం, వివాదం లేకుండా పాలన సాగించిన ప్రధాని ఆయనొక్కరే"** అన్నారు. వాజ్‌పేయికి భారతరత్న ఇవ్వాల్సిందిగా **2008లోనే అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తాను లేఖ రాశానన్నారు.** వాజ్‌పేయితో తన స్నేహం అరుదైందని, కన్నాట్‌ప్లేస్‌లోని చాట్ భండార్ వద్ద తమ కిష్టమైన గోల్గప్పవాలా తినేందుకు తన స్కూటర్‌పై ఇద్దరం కలసి వెళ్లేవాళ్లమని గుర్తుచేసుకున్నారు. వాజ్‌పేయిని గొప్పగా ఏకాభిప్రాయ సాధకుడని అధ్వాని ఓ టీవీ చానల్‌తో అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు చెందిన పీడీపీ ముఖ్యనేత ముఫ్తీమొహమ్మద్ సయీద్, ప్రముఖ ఆర్థిక వేత్త, భారతరత్న, నోబెల్ పురస్కార గ్రహిత అమర్త్యసేన్, జేడీయూ సీనియర్ నేత నితీశ్‌కుమార్‌లు వాజ్‌పేయికి భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. బిహార్ శాసనమండలిలో నితీశ్‌కుమార్ ఈ మేరకు ఒక తీర్మానాన్ని తీసుకువచ్చారు. విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ స్వయంగా వాజ్‌పేయి నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ కూడా హర్షం వ్యక్తం చేసింది. ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే... 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో **"రాజధర్మం పాటించటాలంటూ" వాజ్‌పేయి మోదీకి చేసిన హితబోధను గుర్తు చేసింది.**


**ఇతర స్పందనలు:** అటల్ బిహారీ వాజ్‌పేయికు భారతరత్న ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. నేను అంతర్జాతీయ ప్రముఖులుగా భావిస్తాను. వాజ్‌పేయి రాసిన గీతనయాగాతా హూ గీతాన్ని పాడి ఆయనకు అంకితమిస్తున్నాను." **– లతా మంగేష్కర్, ప్రఖ్యాత గాయని, 2001 భారతరత్న గ్రహీత** "ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. వాజ్‌పేయి అంటే మాకందరికీ ప్రేమ, గౌరవం" **– మమతా బెనర్జీ, పశ్చిమబెంగాల్ సీఎం, వాజ్‌పేయి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు.**

**చంద్రబాబు, కేసీఆర్ హర్షం**

వాజ్‌పేయికు భారతర్న ప్రకటించడంపై ఏపీ, తెంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, కేసీఆర్, హర్షం వ్యక్తం చేశారు. అయితే తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన మరో **మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించకపోవడం వెలితిగా ఉందని కేసీఆర్ పేర్కొన్నారు.** భారతరత్న పొందే అన్ని అర్హతలు పీవీ నరసింహారావుకు ఉన్నట్టు ఆయన వివరించారు. ఇప్పటికైనా పీవీకి భారత్న ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు.

## శృంగేరి 37వ పీఠాధిపతి గా విధుశేఖర సన్యాస స్వీకరణ





**చిక్కమగుళూరు:** కర్ణాటకలోని విఖ్యాత శృంగేరి శారాదాపీఠం అధిపతి భారతీతీర్థస్వామి వారసుడిగా విధుశేఖర స్వామి సన్యాసం స్వీకరించారు. **జనవరి 22 ఆరంభమైన సన్యాస స్వీకారోత్సవం జనవరి 23తో ముగిసింది.** ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా అనంతవరానికి చెందిన కుప్పా వెంకటేశ్వర ప్రసాద్ శర్మను భారతీ తీర్థస్వామి వారసుడిగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. సన్యాస స్వీకారం అనంతరం ఆయన పేరును **విధుశేఖర భారతి స్వామిగా**మార్చారు. ధార్మిక సంప్రదాయాల ప్రకారం సన్యాస స్వీకారోత్సవం నిర్వహించారు. **విధుర శేఖర భారతిస్వామి శృంగేరి శారాదాపీఠం 37వ పీఠాధిపతి.**


## ఇది శారదాంబ అనుగ్రహామే

**శృంగేరి:** మనుష్యత్వం, ముముక్షత్వం, సత్సాంగత్యం, జీవితాన్ని సుసంపన్నం చేస్తాయని **శృంగేరి పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతి అన్నారు.** ఈ పీఠంలో ఆ మూడూ తనకు తనకు లభించాయని అనుగ్రహ భాషణ సందర్భంగా చెప్పారు. శారదాదేవి కరుణ, గురుదేవుల అనుగ్రహంతో లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ధర్మ పరిరక్షణకు కృషిచేస్తానన్నారు. గుంటూరు జిల్లా అనంతపరం వాసి కుప్పా వేంకటేశ్వర ప్రసాద్ శర్మను శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారిగా నియమించే **శిష్య స్వీకార ఉత్సవం** జనవరి 23వ తేది వైభవంగా జరిగింది ఈ సందర్భంగా పీఠాధిపతి భారతీతీర్థ స్వామి ప్రసాద్‌శర్మకు సన్యాస దీక్ష ఇచ్చి, యోగపీఠం మీద కూర్చోబెట్టారు. అనంతరం ఆయనకు **"విధు శేఖర భారతి"** పేరును అనుగ్రహించారు. అనంతరం వారిద్దరూ అనుగ్రహభాషణం చేసారు. ఉత్తరాధికారిని సాక్షాత్తు ఆ శారదాంబే ఎంపిక చేశారని భారతీతీర్థ తెలిపారు. **మహోన్నత గురుశిష్య పరంపర సత్సంప్రదాయం 1200 ఏళ్లుగా ఈ పీఠం పాటిస్తున్నదని చెప్పారు. పీఠాధిపత్యం కోసం జాతకంలో యోగానుకూల తను అర్హతగా పరిగణిస్తారని, కాని శారదాపీఠంలో అమ్మవారి ఆనతి అయితేనే లభిస్తుందని వివరించారు. శారదాంబ ఆశీర్వచనం తర్వాత రెండు రోజులుగా పూజలో ఉంచిన దండాన్ని భారతీతీర్థ శిష్యునికి అందించి సన్యాస దీక్ష ఇచ్చారు. రెండు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో దేశవిదేశాల నుంచి 40 వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.**

# శృంగేరి పీఠానికి నూతనపీఠాధిపతి







**పేరు:కుప్పా వెంకటేశ్వర ప్రసాద్ శర్మ,వయసు: 21 సంవత్సరాలు**
**పుట్టినతేది:24-7-1993,పుట్టిన స్థలం: తిరుపతి.**
**తల్లిదండ్రులు:కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, సీతానాగలక్ష్మి**
**అన్న: కుప్పా వెంకట కౌండిన్యశర్మ (27), ఇంజనీరు,ముంబాయి**
**అక్క: శ్రీకృష్ణప్రియ (24), అమెరికా.**
**తాత: కుప్పా రామగోపాల వాజపేయయాజి.**
(వేదాలు, సంస్కృతం,తర్క మీమాంస,వేదాంత శాస్త్రాలలోనిష్ణాతులయ్యారు.)
**నానమ్మ: కల్పకాంబ సోమపీదిని.**

**సు**మారు పన్నెండొందల సంవత్సరాల కిందట దక్షిణ భారతీయుల పుణ్యఫలంగా కేరళలోని **కాలడి** సమీపాన పూర్ణానది తీరంలో **శంకరులుగా అవతరించారు శంకర భగవత్పాదులు**అందుకే ఆయన ఆది శంకరులు అయ్యారు. **ఆయన తన ఎనిమిదోయేటనే చతుర్వేదాలను ఔపోసన పట్టారు. తాను భౌతికంగా ఉన్న 32 ఏళ్లలో 12 ఏళ్ల పాటు సమస్త వైదిక విద్యలు అధ్యయనంచేశారు. పదహారేళ్లకే శంకరభాష్యాలు (ప్రస్థానత్రయం) రాశారు. మిగిలిన పదహారేళ్లకే దేశమంతా విజయయాత్ర చేశారు.**

**"అద్వైతం"** అనే వేద ధర్మాన్ని స్థాపించారు. నలుగురు శిష్యులను తయారు చేశారు. ఆ నలుగురు శిష్యులతో ప్రపంచ యాత్ర చేస్తూ **శంకరులవారు శృంగేరి లోని తుంగానది తీరంకి వచ్చారు.** అక్కడ ఆశ్చర్యకరమైన సంఘటన చూశారు. **ఒక కప్ప ప్రసవిస్తోంటే దానికి పాము తన పడగ నీడ పడుతోంది. సహజవైరం కలిగిన జంతువులే అలా మిత్రబంధంతో ఉండే స్థల మహత్యాన్ని గుర్తించారు. అందుకే మొదటి పీఠాన్ని ఇక్కడే స్థాపించాలని సంకల్పించారు. తన శిష్యపరంపరలో మొదటి పీఠాధిపతిగా సురేశ్వరాచార్యులవారిని నియమించారు.** సాక్షాత్తు సరస్వతీదేవిని శారదా దేవిగా ప్రతిష్ఠింప చేశారు. ఆ పరంపరలో ప్రస్తుతం **శ్రీశ్రీశ్రీభారతీతీర్థ మహాస్వామి ఇప్పుడు ఉత్తర పీఠాధిపతిగా వేంకటేశ్వర ప్రసాదశర్మను ప్రకటించారు.** శర్మ తండ్రి శివసుబ్రహ్మణ్య అవధాని.

**వేదాధ్యయనం కోసం స్కూలు మాన్పించారు:**

కుప్పా వేంకటేశ్వర ప్రసాదశర్మ తమ తల్లిదండ్రుల మూడో సంతానం. ఎల్‌కేజీ నుంచి రెండో తరగతి వరకు సికింద్రాబాద్ సైనిక్‌పురిలోని భవాన్స్ శ్రీరామకృష్ణ విద్యాలయంలో చదివారు. తర్వాత తండ్రి అతడిని స్కూల్ మానిపించారు. తాతగారు కుప్పా రామగోపాల వాజపేయాజి దగ్గర కృష్ణ యజుర్వేదం అధ్యయనం చేయించారు. అలా శర్మకు తాతగారే తొలి గురువు. తొమ్మిదేళ్లలో శర్మ కృష్ణ యజుర్వేదం పూర్తి చేశారు. అనంతరం శృంగేరిలో చేరారు. అక్కడ ఐదేళ్ల పాటు సంస్కృత సాహిత్యం, తర్కశాస్త్రం అభ్యసించారు.

**పండిత వంశం:**

శర్మ తండ్రి ప్రస్తుతం, శ్రీవేంకటేశ్వర ఉన్న వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు తిరుమల
లోని ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. దానికి ముందు కిసరగుట్ట వేదపాఠశాల ప్రిన్సిపల్‌గా పద్దెనిమిదేళ్ల పాటు సేవలందించారు. కిసరగుట్టకు బదలీ కావడానికి కొద్ది రోజుల ముందే తిరుపతిలో శర్మ పుట్టాడు. (అప్పటికి ఆయన తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో వేద పారాయణదారుగా ఉన్నారు) శ్రీగోవిందరాజస్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రంలో పుట్టడం, అది శనివారం కావడంతో తనయుడికి ఆ స్వామివారి పేరే పెట్టుకున్నారు. శివసుబ్రహ్మణ్య అవధాని. శర్మ పుట్టముందు ఆయన తిరుమల ఆలయంలో వేద పారాయణ దారుగా ఉండేవారు.

**పీఠంలో ప్రాంతీయ భేదం ఉండదు:**

శృంగేరి పీఠం వైదిక విద్యాపీఠం. వైదిక విద్యలన్నీ సంస్కృత మాధ్యమంగానే ఉంటాయి. అక్కడ తెలుగువాళ్లు, తమిళులు, కన్నడిగులు అన్న తేడా ఉండదు. అది పూర్తిగా పండిత పీఠం.

36వ పీఠాధిపతి అయిన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి పట్టాభిషిక్తులై 25 సంవత్సరాలు గడిచింది. ఈ సందర్భంగా పట్టాభిషేక రజతోత్సవాలు జనవరి 3, 4 తేదీల్లో నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి శిష్యగణం భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఆ రజతోత్సవానికి శర్మ తల్లిదండ్రులు, తాతగారు, నాయనమ్మ అంతా కలసి వెళ్లారు. **'అమ్మవారి ఆజ్ఞగా మీ అబ్బాయిని ఉత్తరాధికారిగా నియమిస్తున్నాము.... మీకు సమ్మతమేనా"** అని జగద్గురువు అడిగారు. **"తమరి ఆజ్ఞ. శిరోధార్యం"** అంటూ శర్మ తండ్రి తలూపారు. ఆ రోజు రాత్రి అందరి సమక్షంలో శర్మ పేరును **ఉత్తరాధికారిగా** ప్రకటించారు. జగద్గురువు సమక్షంలో ఉత్తరాధికారిగా వైదిక సంస్కారాలు చేసారు.

**- సాక్షిదినపత్రిక సౌజన్యంతో . . .**

వందమాటలు చెప్పటం కంటే ఒక్క మంచి పని చేసి చూపటమే మేలు - కందుకూరి వీరేశలింగంపంతులు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక !




**నూతన అధ్యక్షునిగా** జె.శ్రీకాంత్(అనంతపురం),**ప్రధాన కార్యదర్శిగా కార్యదర్శిగా** కోనూరు సతీష్‌శర్మ (గుంటూరు),**కోశాధికారిగా** మల్లాదిశ్రీనివాస్ (ఏలూరు),ఎన్నిక కాగా, **ఉపాధ్యక్షులుగా** వి.యస్.వి.జి.శేషగిరిరావు(విశాఖపట్టణం), వి.యస్.మధుబాబు (ఏలూరు), తాడికొండ మల్లికార్జునరావు(విజయవాడ),అన్నంరాజు సుబ్బారావు(ప్రకాశంజిల్లా),కె.కాశీ విజయకుమార్(అనంతపురం),కే.పి.ఈశ్వర్,(విజయనగరం), **కోఆప్టెడ్ ఉపాధ్యక్షులుగా** కే.సి.కల్కూరా(కర్నూలు), సోమ యాజులు కృష్ణప్రసాదు(శ్రీకాకుళం)లు, **కార్యదర్శులుగా** ఈమని సత్యనారాయణ,**శ్రీమతి మార్తి ఉదయలక్ష్మి,(కృష్ణాజిల్లా)**,సి.ఏ.పి.శ్రీనివాసరామానుజాచార్యులు (ఏలూరు),పి.వెంకట రమణ (చిత్తూరు), ఏ.రామారావు(విజయనగరం),మాదిరాజు శ్రీనివాస్ (రాజమండ్రి), ఎమ్.ఎల్.ఎన్.సురేష్‌బాబు,(కడప),**కోఆప్టెడ్ కార్యదర్శులుగా** కే.వి.రామభద్రుడు,(విశాఖపట్టణం),ధూళిపాళ శ్రీనివాస్ (గుంటూరు), **కార్యవర్గసభ్యులుగా:**ప్రాత రామనారాయణరావు(విశాఖపట్టణం),ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, (అనంతపురం),పి.సోమశేఖర్, (గుంటూరు), పి.పురుషోత్తమశర్మ(తెనాలి),,హేమాద్రి పూర్ణచంద్ర రావు(విజయవాడ),వంకాశ్రీహరి ప్రసాదరావు (నెల్లూరు), పి.గుర్రాజు(విజయనగరం), వి.కృష్ణసుధీర్(నెల్లూరు), ఎస్.కామేష్ (తణుకు), పి.నారాయణశర్మ(పిడుగురాళ్ళ), ఎస్.మురళి (కడప), బి.సుదర్శనశర్మ (కడప),వూటుకూరి పార్ధసారధి(విజయవాడ), బి.శ్రీనివాస్ (గుంటూరు), జి.సీతారామ్ (హైదరాబాద్), పి.చంద్రశేఖర్(హైదరాబాద్), సి.వి.యల్.సుబ్రహ్మణ్యం(ఒంగోలు),చీమలమర్రిసుబ్బారావు (ఒంగోలు),ఓ.ఏ.మల్లిక్(మార్కాపురం), సి.హెచ్.వి.ఆర్‌ప్రసాద్(కనిగిరి), బి.సాయికృష్ణశర్మ(కొత్తపట్నం),**శ్రీమతి ఎస్.శివశైలజ (పాలకొల్లు)**వీరు గాక **సమాఖ్య గౌరవఅధ్యక్షునిగా టి.వి.కె.యస్.శర్మ, (విజయవాడ),ఆర్గనైజింగ్ సెక్రటరిటి.యన్.శర్మ,యూత్‌వింగ్ అధ్యక్షులుగా సూరంపూడి రమేష్(తణుకు)లుఎన్నిక (ఎంపిక) చేసినట్లు ఏ.ఐ.బి.యఫ్ తరుపున రాష్ట్ర సమాఖ్యకు నియమితులైన ఎన్నికల సంఘ అధ్యక్షులు పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ, సభ్యులు ఈశ్వరప్రసాద్‌లు ప్రకటించారు.జనవరి 23వతేదీన విజయవాడలోని హొటల్ రాయల్‌గ్రాండ్‌లోని మినీకాన్ఫరెన్సు హాలులో జరిగింది.** ప్రధానకార్యదర్శి పదవికి మినహా అన్నిపదవులకు కూడా పోటీజరుగలేదు.ప్రధానకార్యదర్శి పదవికి పోటీకి గుంటూరుకు చెందిన శ్రీధర్,ఇదే గుంటూరుకు చెందిన సుధీర్‌శర్మ పోటీచేయగా **సుధీర్‌శర్మకు28 ఓట్లురాగా,శ్రీధర్‌కు 5ఓట్లు మాత్రమే వచ్చాయి.** మొత్తం పోలింగ్ ఓట్లు 33.**ఈ ఎన్నికలను ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ చీఫ్ అడ్వయిజర్ కోట శంకరశర్మ పర్యవేక్షణలో జరిగాయి.ఈ కార్యవర్గంలో ఇద్దరు మహిళలకు చోటు దొరికింది.**

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఏర్పాటు



**నెల్లూరు:** నెల్లూరు రామూర్తినగర్‌లోని బాలపేరయ్య కల్యాణ మండపంలో **జనవరి 11న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన కమిటీ ఎంపిక సమావేశం జరిగింది.** ఈ సమాఖ్య తొలి కార్యవర్గ **అధ్యక్షునిగా బలరామకృష్ణమూర్తి(విజయవాడ) కార్యనిర్వాహక కార్యదర్శిగా మత్తనపల్లి శివరామకృష్ణప్రసాద్ (నర్సరావుపేట).** ప్రధాన **కార్యదర్శిగా ఎన్.వెంకటరామరాజు(కర్నూలు) కార్యదర్శులుగా** ఎ. సూర్యనారాయణమూర్తి (విశాఖపట్నం), పి.సూర్యనారాయణ (పశ్చిమ గోదావరి) **ఉపాధ్యక్షులుగా** స్వయంపాకుల శ్రీనివాసులు (నెల్లూరు), ఎ.సనత్ కుమారాచార్యులు (తిరుపతి), దవళ వెంకట్రావు (విజయనగరం), ప్రభల సుబ్రహ్మణ్యం (తూర్పుగోదావరి), **కార్యనిర్వాహక కార్యదర్శులుగా** జె.వి.రమణ (శ్రీకాకుళం), ఎ.రవిప్రకాష్ (అనంతపురం), మాచిరాజు రమణయ్య (కడప), **కోశాధికారిగా చక్రాల వెంకటలక్ష్మీనరసింహం (నెల్లూరు), అధికార సభ్యులుగా** ఇస్కపల్లి కామేశ్వరప్రసాద్(నెల్లూరు),తుళ్లూరు ప్రకాష్ (గుంటూర్) ఉన్నారు.ఈ కార్యక్రమంలో **కార్పోరేటర్ ఉచ్చి భువనేశ్వరప్రసాద్** పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య పేరుతోనే "మరోసంఘం" ఏర్పాటుకు సన్నాహాలు !

ఫిబ్రవరి రెండవ వారంలో **సమాఖ్య మాజీ అధ్యక్షకార్యదర్శులు చంద్రమౌళి,కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సేవాసంఘ సమాఖ్యపేరుతోనే నూతన కార్యవర్గాన్ని ప్రకటించనున్నట్లు చంద్రమౌళి తెలిపారు.**సమాఖ్యలో 80మంది కార్యవర్గ సభ్యులు వున్నారని,వారిలో కేవలం 5,6మంది సభ్యులే బయటికివెళ్ళి వేరేసంఘాలుపెట్టుకున్నారని,తమ సంఘానికి ఢోకాలేదని,తమవద్ద సమాఖ్యనిధులు రూ. 2లక్షలు వున్నాయని,ఈ పేరుతో ఎవరూ ఏమిచేసినా చెల్లదని,తమవద్ద అవసరమైన రికార్డులన్నీ ఉన్నాయని **చంద్రమౌళి వెల్లడించారు.**

ప్రతి ఒక్కొరు తనకు అనుకూలమైన విధంగా భగవంతుని భావించవచ్చు - స్వామి వివేకానంద.

# కోట శ్రీనివాసరావును వరించిన "పద్మశ్రీ"



తెలంగాణ రాష్ట్రం విడిపోయినతర్వాత ఆంధ్రరాష్ట్రంలో తొలిసారి **పద్మాశ్రీ**ని అందుకున్న కోటాశ్రీనివాసరావు అభినందనీయుడు.తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కోట శ్రీనివాసరావుకు ప్రత్యేక స్థానం వుంది. విలక్షణ నటుడు.విలన్‌గా **"ప్రతిఘటన"**సినిమాలో మంచి గుర్తింపు లభించింది .తెలుగు,తమిళ్,హింది, మళయాళం భాషలలో అనేక పాత్రలను చేశారు.గబ్బర్‌సింగ్ సినిమాలో ఒక పాటను ఆయనే స్వయంగా పాడారు. ఆపాట చాలా పాపులర్ కూడా అయ్యింది.

కృష్ణాజిల్లా కంకిపాడు కోటశ్రీనివాసరావు స్వస్థలం.వీరి తండ్రి కోట సీతారామాంజనేయులు ఒక వైద్యుడు.శ్రీనివాసరావు స్టేట్‌బ్యాంకులో క్లర్క్‌గా కొంతకాలం పనిచేశారు. చిన్నప్పటి నుండి రంగస్థలమంటే మిక్కిలి మక్కువ వుండేది. దీంతో పలు నాటకపోటీలకు వెళ్ళి అవార్డులు,ప్రశంసలు అందుకున్నారు.వీరి భార్యపేరు రుక్మిణి,వీరికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు.కాగా,2010లో ఒక రోడ్డుప్రమాదం లో హైదరాబాద్‌లో కుమారుడు మరణించారు. కుమారుడు కూడా రెండు సినిమాల్లో నటించారు.తండ్రి కొడుకులూ కలిసి **గాయం** అనే సినిమాలో నటించారు.అతని పేరు కోట ప్రసాద్.

కోట శ్రీనివాసరావు తమ్ముడు కోట శంకరరావు కూడా చాలా చిత్రాల్లోనటించారు. ఎక్కువగా ఇటీవల టి.వి.సీరియల్స్‌లో నటిస్తున్నారు.ఈయన బ్యాంకు ఉద్యోగే.శ్రీనివాసరావు **విజయవాడ తూర్పులో భారతీయ జనతాపార్టీ పై పోటీచేసి 1999-2004 వరకు శాసనసభ్యునిగా ఉన్నారు.ఇప్పటి వరకు సుమారు వివిధ భాషల్లో 800 చలనచిత్రాలకు పైగా నటించారు.**

**రాష్ట్రప్రభుత్వం ఆరుసార్లు నంది ఆవార్డులతో సత్కరించింది.** 1998లో ఉత్తమవిలన్‌గా **"గణేష్"**చిత్రం ద్వారా తొలినందిని అందుకున్నారు.రెండవసారి ఉత్తమవిలన్‌గానే 2000సం॥లో **చిన్నా** చిత్రం ద్వారా అందుకున్నారు.మూడవసారి ఉత్తమక్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా **చిన్నా** చిత్రంద్వారానే మరో నందిని అందుకున్నారు.నాల్గవసారి 2002లో ఉత్తమసహాయనటుడిగా **"పృథ్వీ నారాయణ"** చిత్రంద్వారా పొందారు. ఐదవసారి 2004లో ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా **"ఆ నలుగురు"**చిత్రం దాంవరా అందుకున్నారు.ఆరవసారి మరోసారి ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టుగా 2006లో **"పెళ్ళయిన కొత్తలో"**సినిమా ద్వారా ఆరోనందిని అందుకురన్నాడు.
ఉత్తమ సహాయ నటుడుగా సైమా అవార్డు **"కృష్ణవందే జగద్గురుం"**-2012లో అందుకున్నారు.
అల్లూరి రామలింగయ్య స్మారక అవార్డును 2014 డిసెంబరులో అందుకున్నారు.
**కాగా 2015లో జాతీయస్థాయిలో "పద్మశ్రీ" పురస్కారంను అందుకున్నారు.**మరెన్నో చిత్రాలలో నటించి ఉన్నతస్థాయి అవార్డులు అందుకోవాలని ఆశిద్దాం.

## అర్చకులకు 5వేల జీతం: మాణిక్యాలరావు

**రాజంపేట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల జీతాలను 5వేలకు పెంచడానికి కృషి చేస్తానని దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు పేర్కొన్నారు. కడపజిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని జనవరి 23వ తేదీ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో భద్రాద్రిగా పేరుగాంచిన కడపజిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయ బ్రహోత్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని తెలిపారు. ఒంటిమిట్ట కోదండ రామాలయం భద్రాద్రి ఆలయం కంటే ఎంతో చారిత్రక ఆలయంగా కనిపిస్తోందని, ఇక్కడి శిల్ప సంపద అమోఘమన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టి నదుల అనుసంధానంతో రాయలసీమను రతనాలసీమగా అభివృద్ధి చేస్తామన్నారు. పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుడి స్వగ్రామం తాళ్లపాకను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు.



## 311మంది విద్యార్థులకు రూ॥11లక్షల స్కాలర్‌షిప్‌ల పంపిణి

మచిలీపట్నం: ఆంధ్రరాష్ట్రంలో ప్రతిష్టాకరమైన **"బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీసుట్రస్టు"** వారు ఈ జనవరి 26వతేదీన రాష్ట్రంలోని వివిధప్రాంతాలకు చెందిన 311మంది విద్యార్థులకు 11లక్షల రూపాలయ స్కాలర్‌షిప్‌ను ట్రస్టు ఛైర్మన్ సర్వే రామ్మోహనరావు పంపిణీ చేశారు.**తమ సంస్థ వద్ద ప్రస్తుతం కోటీ 60లక్షల రూపాయల నిధులు ఉన్నాయని, మరో కోటీ రూపాలను ట్రస్టు సేకరించే పనిలోవుందని,భవిష్యత్తులో ఎక్కువమంది విద్యార్థులకు,న్యూటెక్నాలజీతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌ద్వారా స్కాలర్‌షిప్‌లను అందించేందుకు కృషిచేస్తామని రామ్మోహన్‌రావు తెలిపారు.** (కొండూరి వెంకటసుబ్రహ్మణ్యం,ఉండి)

నిజమైన స్నేహితుడు మనస్సు విప్పి మాట్లాడతాడు, చక్కని సలహా ఇస్తాడు, కష్టాల్లో ఆదుకుటాడు.






# ఆధ్యాత్మ రామాయణం




–శ్రీ గోటేటి శ్రీరామారావు, చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.



కైకేయి మందిరమునున్న తండ్రికి నమస్కరించెను. అపుడు దశరథుడు రాముని కౌగించుకొని సంభ్రమముతో చేతులు చాచెను. కానీ దు:ఖోద్వేగమున **"హా రామా రామా"** అనుచూ కుప్పలా భూమిపై పడిపోయెను. శ్రీరాముడు – అయ్యో ఏమైనది అంటూ హృదయమున హత్తుకుని ఒడిన చేర్చుకొనెను.

మహారాజు అట్లు మూర్ఛిల్లుట గని రాణివాస స్త్రీలు ఏడువసాగిరి. ఈ రోదనము లేవిటి అంటూ వశిష్ఠుడచటకు వచ్చెను. శ్రీరాముడు **"మహారాజు దు:ఖమునకు హేతువేమి"** యని కైకేయిని ప్రశ్నించెను.

**"రామా! మహారాజు దు:ఖోపశమునము కావలెనన్న అది నీ చేతుల్లోనే ఉన్నది. ఆయన హితమునకై నీవొక కార్యమును చేయవలెను. నీవు సత్యవంతుడవు. మహారాజును కూడా సత్యవంతుని చేయవలెను. ఆయన నా యందు ప్రీతి కలిగిన రెండు వరములు ఇచ్చి ఉన్నారు. ఆ వరముల పాలనము నీయందున్నది. మహారాజు ఆ విషయము నీతో చెప్పుటకు సంకోచించుచున్నారు. సత్యపాశబద్ధుడవై, నీవు తండ్రిని, తండ్రి మాటను కాపాడవలెను. పుత్ర శబ్దము తండ్రిని నరకము నుండీ రక్షించువాడనేగా అర్థము. కైకేయి మాటలు రాముణ్ని శూలముతో పొడిచినట్టుగా ఉండుట జూచి, "అమ్మా! నేడు నాతో ఇట్టి మాటలేల పలుకుచుంటివి తండ్రిగారి కొరకై నేను ప్రాణములునైనా ఈయగలను. భయంకరమగు విషమునైనా త్రాగగలను. నా భార్య యగు సీత, కన్నతల్లి యైన కౌసల్యలనైనా విడిచి పెట్టగలను. రాజ్యమును కూడా విడిదెను. తండ్రి ఆదేశించుటకు ముందుగనే ఆయన అభీష్టమును నెరవేర్చు పుత్రుడే ఉత్తమ పుత్రుడు. తండ్రి ఆదేశించిననూ చేయని వాడు అధముడు. కావున తండ్రి నాకు ఏమాదేశించిననూ తప్పక నెరవేర్చెదను. ఇది సత్యము. రాముడు రెండు మాటలెన్నడునూ పలుకడు.** అని పలుకగా –

శ్రీరాముని ప్రతిజ్ఞ నాలకించిన కైకేయి, **"రామా! నీ పట్టాభిషేకమునకు ఏ సామగ్రి తేబడెనో దానితో నా ప్రియపుత్రుడగు భరతునికి పట్టాభిషేకము జరుపవలెను. తండ్రి ఆదేశానుసారముగా రెండవ వరము నీవు వెంటనే జటావల్కధారివై అడవికి వెళ్ళవలెను. అచట మునిజనములు భుజించే కందమూల ఫలాదులతో పద్నాల్గేండ్లు వనవాసము చేయవలెను. ఇవియే నీ తండ్రి కొరకు సాధించవలసిన కార్యములు. కానీ, మహారాజు ఈ మాటలు నీతో చెప్పుటకు సంశయించుచున్నారు"** అని కైకేయి దెలుపగా –

**"తల్లీ భరతునికే ఈ రాజ్యాభిషేకమగుగాక – నేనిపుడే దండకారణ్యమునకు బయలుదేరుచున్నాను. కానీ ఈ మాటలు మహారాజు నాతో స్వయముగా ఏల చెప్పకున్నారు. దీనికి కారణము తెలియనైతని."**

రాముని చూచి దశరథుడు దు:ఖితుడవుచూ – **"రామా ! స్త్రీ పరవశుడను. వక్రగామినిని, పాపాత్ము డను. నన్నెదిరించి ఈ రాజ్యమును కైవశము చేసుకొ నుము. దానివలన నీకెట్టి పాపమునూ కలుగదు. నాకు అసత్య దోషమూ అంటదు"** అంటూ విలపిస్తూ, **"హా రామా! నా ప్రాణ జగన్నాధా – నా ప్రాణ ప్రియా – నన్ను విడిచి ఘోరాటవులకు ఎటుల వెళ్లెదవు"** అని అంటూ దశరథుడు శ్రీరాముణ్ణి కౌగలించుకుని ఎలుగెత్తి ఏడవ దొడగెను. శ్రీరాముడు తండ్రి కన్నీళ్లు తుడిచెను. మెల్లగా తండ్రిని ఓదారుస్తూ **"తండ్రీ! ఇందు దు:ఖింపవలసిన హేతువేమున్నది. నా తమ్ముడు భరతుడు రాజ్యపాలనము కావించును. నేను మీ ప్రతిజ్ఞను పాలించి మరల అయోధ్యకు తిరిగి వత్తును. అదియునూ గాక – నాకు వనమునందు కోటి రెట్లు సుఖముందును. దీనివలన సత్యవాక్పాలనము, దేవకార్యము జరుగును. తల్లి యగు కైకేయికి మనోభీష్టము సిద్ధించును. తండ్రీ! నాకు వనవాసముననే ఎక్కువ ప్రయోజనమున్నది. ఇహ – నేను వేగమే వనములకు వెళ్లగోరుచున్నాను. తల్లి కైకేయి హృదయ క్షోభము శాంతించుగాక. రాజ్యాభిషేకమునకై కూర్చబడిన సామాగ్రిని వేఱుగా భరతుని కొరకు భద్రపరచుడు.** నా తల్లి కౌసల్యకు ధైర్యము చెప్పి, ప్రియ సతీమణి జానకిని సమాధానపరచి, నేనిపుడే వచ్చెదను. మీ చరణములకు వందనమాచరించి సుఖముగా అడవులకు పోయి రాగలవాడను. అంటూ తండ్రి దశరథునికి ప్రదక్షిణ నమస్కారము చేసి, తల్లియగు కౌసల్యను చూచుటకై కౌసల్య మందిరమునకేగెను.


అచట ఆ సమయమున కౌసల్య రాముని శుభముకోరి విష్ణు భగవానుని పూజించుచుండెను. అత:పూర్వము హోమ ములు చేయించి బ్రాహ్మణులకు ఘనముగా సంభావనలిచ్చెను. పిమ్మట మౌనము బూని ఏకాగ్ర చిత్తముతో విష్ణువుని ధ్యానించు చుండెను.

అందరికీ అంతర్యామి అయినవాడు, ఆదిమధ్యాంత రహితుడు, అద్వితీయుడు తన అద్వితీయ ప్రభావమున అందరి అతిశయమునూ పారద్రోలు స్వభావము కలవాడు, సచ్చిదానంద మయుడగు మహావిష్ణువును తన హృదయమున ధ్యానించుచున్న కౌసల్య రాముని రాకను గమనించలేదు.

సుమిత్ర రాముని రాకను జూచి సంబరమందుతూ, ధ్యానములో నున్న కౌసల్యను లేపి రాముడు వచ్చి యున్నాడని చెప్పగా – ఆమె ధ్యానసమాధి నుండి వెలికివచ్చి, రాముణ్ణి కౌగలించుకుని, గుండెనందు చేర్చుకుని రామా! ఎంత ఆకలిగొన్నావో ఏమో కొంచెము మధురాన్నము భుజించుము అని అనునయిస్తూ చెప్పగా – అమ్మా! ఇది భోజనం చేసే సమయం కాదు. నేనిపుడు

మిగతా ప్రక్క పేజీలో . . .

13వ పేజీ తరువాయి . . .



వెంటనే దండకారణ్యమునకు పోవలెను. సత్య వ్రతుడగు తండ్రి, దేవియగు కైకకు యిచ్చిన వరముల కారణంగా భరతునికి రాజ్యాభిషేకం, నాకు అరణ్య రాజ్యావాసమూ నిర్ణయించారు. అచట మునివేషధారినై పదునాలుగు సంవత్సరములుండి వెంటనే తిరిగి వచ్చెదను. నీవు చింతింపవలదుయని చెప్పిన మాటలలను విని కౌసల్య మూర్ఛి ల్లెను. కొంతసేపటికి స్పృహకు వచ్చి, దు:ఖము నాపుకోలేనిదై రామా! నీవు నిజముగా వనము కేగ నిశ్చయించినచో, నన్ను కూడా నీవెంట గొనిపొమ్ము. నిన్ను విడిచి నేను అరక్షణమైననూ జీవించి ఉండలేను. ఆవు తన లేగదూడను విడిచి ఉండలేనట్టు. నేను నా ప్రియపుత్రుడైన నిన్ను విడిచి ఉండలేను. మహారాజుకు భరతునిపై ఇష్టమున్నచో అతనికి రాజ్యమునిచ్చుగాక – నా ప్రియ పుత్రుడవగు నీకు వనవాస మేల విధించినాడు. కైకేయికి వరము లిచ్చి, ఆమెకు మహారాజు సర్వమూ సమర్పించును గాక. దానికి అభ్యంతరము లేదు. కానీ నీవు ఆయనకు గానీ, ఆమెకు గానీ ఏవి అపకారము చేసితివి? రామా – తండ్రి నీకు గురుసమానుడైన, తల్లినైన నేను నీకు అంతకన్నా అధికురాలను. నిన్ను ఆయన వనవాసమునకు పొమ్మనిన, నేను నిన్ను వలదని వారించుచున్నాను. నీవు నా ఆజ్ఞను మీరి వనముల కేగినచో నేను ప్రాణములను త్యజించి యమపురి కేగుదును. అంటూ శోకించడం జూచి లక్ష్మణుడు అత్యంత కోపితుడై **"అన్నా – ఉన్మత్తుడూ స్త్రీ ఉన్మతుడూ స్త్రీ భ్రాంతుడూ, కైకేయి వశుడైన దశరధుని బంధించి, భరతుణ్ణి, అతని సహాయకులగు మేనమామలనూ ఇతర సంబంధిత బంధువు లందర్నీ సంహరించెదను.** శత్రు దమనా – రామా! నీవు రాజ్యాభిషిక్తుడవువమ్ము. ఇందుకు విఘ్నము కలిగించిన వారెల్లరినీ ధనుర్బాణములు ధరించి చంపివేయుదును. అని లక్ష్మణుడు క్రోధావేశుడై పలుకగా, రాముడు లక్ష్మణున్ని కౌగలించుకుని నీవు అట్టివాడివే! మీదు మిక్కిలి మేఘ సమూహము లందు తృటిలో మెరసి మాయమగు మెరుపు తీగల వంటి చంచలమైనవి. కాలిన ఇనుముపై బడిన జల బిందువుల వలె క్షణికములు. పాము నోటినందు పడిన కప్ప మరణించబోవుచు పాము నోటిలో మృదుమాంసం తినుటకు యత్నించు నటులుగా, అనిత్యములైన భోగములకు ప్రాకులాడుదురు. కేవలము శారీరక భోగములకై మానవుడు రేయింబవళ్లు కష్టమును సహించి, వివిధములైన పనులు చేయుచుండునన్న ఎంత ఆశ్చర్యము కలుగును! ఒకవేళ శరీరము ఆత్మకాన్నా భిన్నమైనదని తెలసి ఉండి కూడా పురుషుడు ఏ భోగములను ఎటుల అనుభవించగలడు?

తల్లీ, తండ్రి, పుత్రులు, సోదరులు, స్త్రీలు, బంధువులు – వీరందరికి చేరిక చలివేంద్రముకడ ప్రాణుల వంటిది. నదీ ప్రవాహమున చేరిన కట్టెలవలె కలిసి విడిపోవునట్టి క్షణికమైనవి. సంపద నీడవలె చంచలమైనది. యవ్వనము నీటి అలల వలె అనిత్యము. స్త్రీ సుఖము స్వప్నము వలె మిధ్య. ఆయువు అత్యంత అల్పము. ఇవిలా స్పష్టమయిననూ ప్రాణులు వీటిని స్వంతమని భావింతురు. ప్రపంచం స్వప్న సదృశ్యం. శరీరము రోగాది సంకులం. ఆకాశ మున చేరిన మేఘముల వలె మిధ్య. అయిననూ జనులు – వీనిని నిత్యమని భావింతురు. నిత్యమూ సూర్యోదయాది అస్త మయములతో ఆయువు వశిస్తూంటూంది. వార్ధక్యం మరణమును సూచిస్తూంటుంది. అయిననూ మూఢుడు దీన్ని గ్రహించడం లేదు. భోగముల వెనుకనే పరుగిడుచున్నాడు. కాలగతిని పరికిం చుటలేదు. పచ్చి కుండలోని నీటివలె ఆయువు ప్రతిక్షణమూ క్షీణించుచున్నది. రోగములు శతృవుల వలె బాధించుచున్నవి. వృద్ధాప్యం ఆడపులివలే వేధించుచున్నది. నేను లోకప్రసిద్ధుడనగు రాజునని మానవుడు ఏ శరీరమును చూచుకుని భావించుచున్నాడో, చివరకు ఆ శరీరమే మలముగా భస్మముగా మారిపోవు చున్నది. దీన్ని నాశ్రయించిన ఈ లోకమును దగ్ధముచేయ సంకల్పించితివా, లక్ష్మణా! నీవే తెలుపుము. ఆ దేహము చర్మముతో, ఎముకలతో, మాంసముతో, మల మూత్రములతో, శుక్ర కల్పితములతో వికారమైనది. అట్టి నశ్వరమైన దేహము ఏ విధముగా ఆత్మకాగలదు. లక్ష్మణా – దేహాత్మ భావముల అభిమానములు గల పురుషుని యందే సమస్త దోషములు ప్రకటితమగును, నేను దేహము అనెడు బుద్ధికి **"అవిద్య"** అని పేరు. నేను దేహమును కాను, చేతనత్వము కల **"ఆత్మ"**ను అనెడి బుద్ధి **"విద్య"** యని తెలియనగును ఓ శత్రుదమనా! కామ క్రోధాలు యీ సాధన యందు విఘ్నములు కలిగించు శతృవులు. వాస్తవమున మోక్ష మార్గమున విఘ్నము కలిగించుటకు కేవలమూ ఒక్క క్రోధమే చాలును. అది ఆవేశించినచో పురుషుడు తల్లి తండ్రులను బంధువులను, మిత్రులను కూడా చంపును. సంసార బంధమును కలిగించునదీ, ధర్మమును నశింపచేయునదీ క్రోధమే! కావున నీవు క్రోధమును విడిచి పెట్టుము. క్రోధము మహాశత్రువు, తృష్ణయే వైతరణీనది. సంతోషమే నందనవనము. శాంతియే కామధేనువు, కావున నీవు శాంతి వహింపుము. అట్లు కావించిన నీకు శతృవెవడూ ఉండడు. కావున సర్వదా నీ హృదయములో బుద్ధ్యాదులకన్నా ఆత్మనుభిన్నమైన దానిగా అనుభవములోనికి తెచ్చుకొనుము. ఈ సమస్త బాహ్య వ్యవహారమునూ అనుభవించుము. ప్రారబ్ధము సుఖరూపమైననూ, దు:ఖరూపమైననూ అనుభవింపుము. శోకమును కోపమును విడువుము. బాహ్య ఇంద్రియముల ద్వారా ఏ కార్యము వచ్చిననూ ఫలాపేక్ష లేకుండా చేయుచుపోయిన నీవు బంధములలో చిక్కవు. అంత:కరణము నందు రాగద్వేషము లేక శుద్ధ స్వభావము కలిగియుండుట చేత నిన్ను కర్మలు అంటవు. నాయొక్క ఈ మాటలను హృదయమున ధరింపుము, అటుల చేయుటవలన సాంసారిక దు:ఖముల చేత బాధింపకుండ ఉండెదవు – అంటూ కౌసల్య వంక తిరిగి **"అమ్మా! నీవు కూడా ఈ పలుకులను హృదయమున ఉంచుకొనుము. మరల నా రాకకై ఎదురుచూచుచుండుము. నీవు ఎక్కువ కాలము దు:ఖపడనవసరం లేదు. ప్రారబ్ధ కర్మానుసారముగా ప్రాణులందరూ సర్వదా ఒక్కచోటనే కలిసి ఉండుట సాధ్యము కాదు.**

*మిగతా వచ్చే సంచికలో . . .*

నిన్ను నీవు బానిసగా భావించుకుంటే బానిసగానే ఉండిపోతావు – స్వామి వివేకానంద

# శివుడు – శివరాత్రి ప్రాశస్త్యం

– మాడుగుల శివశ్రీశర్మ,కడప.

**శి**వం అంటే శుభం అని అర్థం. శివుడు అంటే శుభకరుడు. మంగళకరుడు అని భావం. ఈ ప్రపంచం సృష్టి, స్థితి, లయలు అదే స్థితులను పొందించేటటువంటి వాడే శివుడు. అయితే పరమేశ్వరుడై **ఈ సృష్టి అంతటికీ ఆధారం అయి ఉన్న పుటికీ సృష్టి కార్యంలో బ్రహ్మగా పాలించడంలో విష్ణువుగా లయం చేయటంలో శివుడిగా ప్రకటింపబడు తూన్నాడు.**

అయితే ముఖ్యంగా ప్రళయ కాలంలో తనలోకి లయం చేసుకొనే శివుడిగా ఉగ్రస్వరూపుడై రుద్రుడై ఉన్నాడు. మళ్లీ సృష్టి చేసే ముందు సర్వ శాంతిని పొంది బ్రహ్మగా సృష్టి కార్యాన్ని ఆరంభిస్తూ ఉన్నాడు. ఇలా లోకం ఏర్పడటానికి లోకం నడవటా నికి, లోకం నశించటానికి సత్వము, రజస్సు, తమస్సు అనే త్రివిధ గుణాలతో లోకాన్ని అనుగ్రహిస్తూ ఉన్నాడు శివుడు. అందుకే శివుడు శుభకరుడు మంగళకరుడు.

*శ్లో॥శివం శాంతం జగన్నాథం లోకానుగ్రహ కారకం।*
*శివ మేక పదం వందే శికారాయ నమో నమః॥*
*శ్లో॥ వాహనం వృషభోయస్య వాసుకి: కంఠభూషణం।*
*వామే శక్తిధరం వందే వకారాయ నమోనమః॥*

అన్నది వేద ప్రమాణం. పరమ శాంత స్వరూపుడు, జగన్నాథుడు, లోకాలను అనుగ్రహించేవాడు **"శివం"** అనే ఏకైక పదం కలవాడు పరమేశ్వరుడు అంటున్నది వేదం. పురుషుడైన తాను ప్రకృతి స్వరూపిణి ఐన శక్తి (జగదంబ)ను ఎడమ భాగంలో ధరించి అర్ధనారీశ్వరుడై వాసుకి అనే సర్పాన్ని కంఠమున ధరించి లోకంచే పూజింపబడుతున్నాడు.

లింగస్వరూపుడు–జ్యోతిర్మయుడు పాతాళం నుండి నభస్తలాంతంవరకు ఈ భువన బ్రహ్మాండాన్ని ఆవరించి లింగాకృతిలో స్పటిక ధవళ వర్ణుడై జ్యోతిర్మయుడై పూజింపబడుతు న్నాడు. ఈ స్పటిక లింగాకృతిని ధరించి పరమ జ్యోతి స్వరూపు డిగా అవతరించిన రాత్రికి పేరే**"శివరాత్రి"** అందుకే **ప్రతి మాఘబహుళ చతుర్థశి "మహాశివరాత్రి"** పర్వదినం అయింది. పద్మనాభుడైన విష్ణువు, పద్మసంభవుడైన బ్రహ్మ వ్యక్తిగత గొప్ప తనాలతో పరస్పరం వాదించుకొనుచుండగా ఇద్దరికీ జ్ఞానోపదేశం చేసి తద్వారా లోకానికి వెలుగు నందించిన నిరాంబరుడు ఈ**"భోళాశంఖరుడు"** ఏదిఏమైనా ఈ పరమేశ్వరుడు ఏకాదశ రుద్రు లుగా 11రూపములతో, నామములతో అనుగ్రహిస్తూ ఉన్నాడ న్నది పురాణవచనం. ఏకాదశి అన్నా ఏకాదశి తిథి అన్నా, 11మార్లు రుద్ర పారాయణంతో అభిషేకం చేయించుకోవటం అన్నా, పరమప్రీతి ఈ పరమేశ్వరుడికి.

విషశ్వీకరణము, దేవదానవులు పోటీ పడి అమృతం కోసమై సముద్ర మదనం చేయగా మొట్టమొదట విషం దక్కింది ఆవిషమును లోకహితం కోసమై శివుడు స్వీకరించి తన కంఠ మున దాచుకున్నాడు. అందుకే శ్రీకంఠ:, సితికంఠ:, అని కీర్తిస్తు న్నది అరురకోశం. ఆగరళం యొక్క తాపాన్ని (వేడిని) తొలగించు కొనుటకే నిత్యం జలాభిషేకములు చేయించుకొని ఉపశాంతిని పొందుతాడు శివుడు. తద్వారా భక్తులను అనుగ్రహిస్తాడు కూడా. అయినా ఇంతటి గరళాన్ని మ్రింగినపుడు భర్తను వారింపక మంగళ సూత్రాన్నే గట్టిగా నమ్మిన మంగళగౌరికి, లోక రక్షకుడైన శివుడికి ఎంతమ్రొక్కినా తక్కువే. అలాంటి శివ పార్వతులను, ఆదిదంపతులను **ఈ శివరాత్రి** సందర్భంగా **అభిషేకించి, పూజించి జన్మ సార్థం** చేసుకుందాం. **– సేకరణ కైలాస్‌సాగర్, కడప**



# మహాశివరాత్రి మహోత్సవం

– తెలకపల్లె విశ్వనాథశర్మ,.కేరళ

**ఏ** దేవతకేగానీ, ఏ శాస్త్రముకేగానీ దానికి సంబంధించిన **గ్రంథము** సంపూర్ణమైన ఆధారము. శివమహాపురాణం అనే ఒక గొప్ప ఉద్గ్రంథము ఉన్నది. శివునికి సంబంధించిన విషయాలన్నిటికి అది మిక్కిలి ప్రమాణ గ్రంథము. దానిలో **మార్గశిరమాసములోని అర్ద్రా నక్షత్రమున అర్థరాత్రి వ్యాపించిన దినము లింగోద్భవకాలము అని ఉన్నది. మార్గశిర మాసములో ఆర్ద్రా నక్షత్రము పున్నమినాడే రావచ్చును తర్వాత 2 దినములలో కూడా రావచ్చును. అంతకంటే తేడా రాదు.**


లోకములో మాఘమాసము కృష్ణపక్షము చతుర్దశి ఘడియలు అర్థరాత్రి వ్యాపించిన సమయమున **లింగోద్భవము అగునని లోకము లో వాడుక ఉన్నది. కాని ఆ సమయమున ధ్యాన లింగోద్భవమైనది. "జ్ఞానం మహేశ్వరాదిచ్ఛేత్"** అని శాస్త్రములు చెప్పుచున్నది. పరమ శివుని వలన జ్ఞానం పొందవలెనని (జ్ఞాన స్వరూపుడు కనుక) **"మోక్ష మిచ్ఛేత్ జనార్థనాత్"** జ్ఞానము యొక్క వ్యాపించు స్వభావ రూపమైన విష్ణువు నుండి మోక్షము పొందవలెనని ఉన్నది. అందుకే **శివాయ విష్ణురూపాయ** అన్నారు. శివునికి, విష్ణువుకు భేదము లేదు. జ్ఞానఘనుడు పరమేశ్వరుడు (చెరువులో నీళ్లు ఉన్నట్లు) **ఆ జ్ఞానం వ్యాపించు నప్పుడు విష్ణువు అని పేరు.** ***వ్యాప్నోతీతి విష్ణు:*** అప్పుడు బ్రహ్మ, విష్ణువు మధ్యలో జ్యోతిర్లింగములో నుండి మాఘకృష్ణ పక్ష చతుర్థశి అర్థరాత్రి **"శివగీత"** అనే జ్ఞానం పుట్టింది.

నిన్న మొన్నటిది కనుక శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీతకు ఎక్కువ ప్రచారము ఉన్నది **"శివగీత"** వేదము వలె సనాతనమైనది. అందులో చాలా జ్ఞాన, విజ్ఞానములున్నవి. దానిని ప్రచారములోనికి తెచ్చినచో సమాజమునకు చాలా శ్రేయస్సు కలుగును.

పరమశివుని తమోగుణస్వరూపుడు అందురు. తమోగుణము అంటే ఏమి తెలియని బండ వలె ఉండుట. మొక్కకైతే నీరుపోసినచో తెలియును. దానివలన వికసించును. ఈ తేమ ఉన్నంతవరకు ప్రసరించును. బండలో అటువంటివి ఉండవు. అందుకని తమోగుణము అనగా బండవలె ఏమియును తెలియకుండుట. పరమశివుడు అట్టి వాడు కాదే. జ్ఞానఘనుడు అని వేదాలు చెప్పుచున్నవి. మన సూర్యగోళము భూమి మొదలగు అన్ని గ్రహములతో సహా క్రికెట్ బంతి అంతలావున నొక్కి దగ్గర చేసినచో ఎంత సాంద్రత ఘనముగా ఉండునో పరమశివునిలో జ్ఞానము అంతకంటే సాంద్రఘనముగా ఉండునట. తమోగుణమునకు అధిష్ఠాన దేవత తన వశములో పెట్టుకొని ప్రజలకు మరణాయసాదులు తెలియకుండా వైద్యునివలె ఆ తమోగుణమును అవసరమైనప్పుడు అవసరమైనంత మేర మాత్రమే ప్రసరింప చేయునని భావము. వైద్యుడు మన అరికాలు కోయునప్పుడు కోత పెట్టినప్పుడు ఆ భాగము మాత్రమే ఏమి తెలియకుండా తమోగుణమైనట్లు చేసి కోత పెట్టును, అది మనకందరికి తెలియదు అదే విధముగా పరమశివునికి **భిషక్ తముడు** కనుక తమోగుణము ప్రసరింపజేయును.

**నిజమైన ప్రేమ త్యాగమనే పునాదిపై నిర్మితమౌతుంది – మదర్ థెరిసా.**



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గత సంచిక తరువాయి**

**658.** <u>**శత్రు - షష్ఠాష్టకములు**</u> : మేషం-కన్య, తుల-మీనం, వృషభం-ధనుస్సు, మిధునం-వృశ్చికం, కర్కటకం-కుంభం, సింహం-మకరం. **"విద్యఆనందాత్మకం"**

**659.** <u>**గ్రహదశలు**</u> : రవి-60సం॥లు, చంద్రుడు-10సం॥లు, కుజుడు-7సం॥లు, రాహువు-18సం॥లు, గురువు-16సం॥లు, శని-19సం॥లు. లగ్నం - భావాధిపతులు.

| **660.** | **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** | **10** | **11** | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| లగ్నం | అధిపతి | ద్వి | తృ | చ | పం | ష | స | అ | న | ద | ఏకా | ద్వా.ఆ |
| మేషం | కుజ | శుక్ర | బు | చం | ర | బు | శు | కు | గు | శని | శని | గురువు |
| వృషభం | శుక్ర | బుధ | చం | రవి | బు | శు | కు | గురు | శని | శని | గురు | కుజుడు |
| మిథునం | బుధ | చంద్ర | రవి | బుధ | శుక్ర | కుజ | గురు | శని | శని | గురు | కుజ | శుక్రుడు |
| కర్కటకం | చంద్ర | రవి | బుధ | శుక్ర | కుజ | గురు | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ |
| సింహం | రవి | బుధ | శుక్ర | కుజ | గురు | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర |
| కన్య | బుధ | శుక్ర | కుజ | గురు | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి |
| తుల | శుక్రుడు | కుజ | గురు | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి | బుధుడు |
| వృశ్చికం | కుజుడు | గురుడు | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి | బుధ | శుక్రుడు |
| ధనుస్సు | గురువు | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి | బుధ | శుక్ర | కుజుడు |
| మకరం | శని | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి | బుధ | శుక్ర | కుజ | గురువు |
| కుంభం | శని | గురు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి | బుధ | శుక్ర | కుజ | గురు | శని |
| మీనం | గురువు | కుజ | శుక్ర | బుధ | చంద్ర | రవి | బుధ | శుక్ర | కుజ | గురు | శని | శని |
| | లగ్నం | ధన | తృతీయ | వాహన | పంబరు | షష్టమ | సప్తమ | అష్టమ | భాగ్య | రాజ్యజీవన | లాభ | వ్యయాధిపతి |

**661.** యజ్ఞముల వలన, దానమువలన, తపస్సు వలన మానవులు తరించుటకు మార్గము. యజ్ఞముల వలన సకాలములో వర్షములు కురిసి సస్యశ్యామలమగును. లోకము సుఖ శాంతులతో నుండును.

**662.** రాహుకేతువులు ఛాయాగ్రహాలు. అమృతం సేవించిన రాక్షసుని తల **'రాహువుగా'**, మొండము **'కేతువు'గా** మారాయి. గ్రహ శాస్త్ర ప్రకారం భూమి-చంద్రుడు సూర్యుని చుట్టూ తిరుగుతూ కక్ష్యలో చంద్రుడు రెండు సార్లు ఖండించే బిందువులను **'రాహు-కేతువు'**లు అంటారు. ఇవి ఏ రాశిలో వుంటే ఆ రాశి ఫలితాలను, ఏ గ్రహంతో ఉంటే ఆ గ్రహఫలితాలిస్తాయి.

**"ఎంత చదువుకున్న వాడైనా చెడ్డవాడైతే దూరంగా వుంచు"**

**663.** <u>కాలసర్ప భయ నివారణ మంత్రము</u> :

*"జరత్కారు జరత్‌గౌరి మానసాసిద్ధియోగినీ ।*
*వైష్ణవీ నాగ భగినీ శైవీ నాగేశ్వరీ తథా ।*
*జరత్కారు ప్రియాస్తీక మాతా విషహరే తి చ ।*
*మహాజ్ఞానయుతా చైవ సాదేవీ విశ్వపూజితా ॥"*

రాహు కేతువుల పూజ చేయించాలి. ఇంట్లో నెమలి ఈకనుంచండి. (620,621 లను చూడుము)

మిగతా వచ్చే సంచికలో . . .

**ఇతరులు మనల్ని, నిందిస్తున్నప్పుడు, అసహ్యించుకొంటున్నప్పుడు ఆ చోటు విడిచిపెట్టడం మంచింది - షిర్డీసాయిబాబా**

# కైలాస మానస సరోవర యాత్రా విశేషాలు



వ్యాసకర్త: దావులూరి రామకృష్ణ శర్మ.



ప్రాచీన కాలం నుంచి కైలాస శిఖరం దేవతలకు, దానవు లకు, యక్ష, కిన్నెర, విధ్యాధర, గాంధర్వ, అప్సర, యోగి ముని, సిద్ధులకు, తపస్వినులకు, మానవులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రతీతి. గురు మహాత్యాన్ని వివరిస్తూ శతమహాముని – *"కైలాస శిఖరే రమ్యే భక్తానుగ్రహతత్పరమ్ ప్రణమ్య పార్వతీ భక్త్యా శంకరం పరిపృచ్ఛతి"* అంటారు. భక్తితో కొలిచిన వారిని తన వద్దకు చేర్చుకునే పరమేశ్వరుని పార్వతీదేవి కైలాస శిఖరం మీద చూచినంతనే భక్తితో శిరస్సు వంచి ప్రణమిల్లి ఆ కైలాసవాసుడ్ని స్తుతించింది. స్కాంద పురాణంలో చెప్పినట్టు కైలాస పర్వతం ఈశ్వరుని నివాసం. అక్కడ్నించి (పవిత్ర గంగానది) మహావిష్ణువు పాదాలనుంచి ఉద్భవించిన పవిత్ర గంగానది కైలాసాన్ని చేరింది. లంకాధీశుడైన రావణుడు కైలాస పర్వతం వద్దకఠోర తపస్సు చేసి, శివుని సాక్షాత్కారాన్ని పొందాడు. అంతటి మహిమాన్వితమైన కలాస శిఖరాన్ని, సమీపంలోని మానస సరోవర సరస్సుని దర్శించటానికి ప్రతి సంవత్సరం అనేక మంది యాత్రికులు, వివిధ దేశాల నుంచి వస్తుంటారు. కైలాస మానస సరోవర యాత్ర ఇలా వెళ్లి అలా వచ్చే తీర్థయాత్ర కాదు.

ప్రస్తుతం కైలాస మానస సరోవరం చైనా భూభాగంలో వుంది. కనుక కైలాసపర్వత ప్రాంతాన్ని దర్శించాలంటే చైనా ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరి. అంటే **వీసా ఉండాలి.**

కైలాస పర్వతాన ఉన్న టిబెటన్లు **మేరు పర్వతమని** కూడా అంటారు. వెండి కొండ కైలాస సముద్ర మట్టం నుంచి సుమారు 22,028 అడుగుల ఎత్తున ఉండటం చేత, ప్రయాణం కష్టతరమనే చెప్పాలి. మనదేశం నుంచి కైలాస మానస సరోవరం చేరటానికి ఆరు మార్గాలున్నాయి. కాశ్మీరులోని లడఖ్ ప్రాంతం నుంచి ఒక మార్గం, గంగోత్రి నుంచి కైడా కైలాస మానస సరోవరాన్ని చేరే మార్గముంది. బద్రీనాథ్ నుంచి కూడా ఒక మార్గముంది. జోషిమఠ్‌కి ఈశాన్య దిక్కున ఉన్న నివిఘాట్ నుంచి కూడా కైలాస పర్వతాన్ని చేరుకోవచ్చు, ఐదవ మార్గం ఆల్మోరా మీదుగా ఉంది. యిక ఆరవ మార్గం నేపాల్ నుంచి ఉంది ఇది పూర్తిగా బస్సు ప్రయాణం,నేరుగా బస్సు మానస సరోవరం వరకు వెళ్తుంది.

క్రితం నెల 8వ తేదీన **శ్రీకుర్తాళం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీతీర్థ స్వామి వారితో 126 మంది కైలాస మానస సరోవర యాత్రకి బయలుదేరారు.** వారితో యాత్ర చేసే అదృష్టం నాకు, నా సతీమణి లక్ష్మీకి దక్కింది. మా బృందమంతా 2014 మే నెల 8వ తేదీన శంషాబాద్ విమానాశ్రయంలో కలుసుకుని ఢిల్లీవెళ్లి, అదేరోజు సాయంత్రానికి నేపాల్ రాజధాని ఖాట్మండ్ చేరాం. మా యాత్రని నిర్వహిస్తున్న కైలాష్ ట్రెక్స్ వారు ఖాట్మండ్ విమానాశ్రయంలో నేపాల్ సంస్కృతి ఆధారంగా మమ్మల్ని పట్టు కండవాలతో సత్కరించి, మేము బస చేయవలసిన హోటల్ షాంగ్రీలాకు తీసుకెళ్లారు. అక్కడి సిబ్బంది మా అందరికి తిలక ధారణ చేసి దీపాలతో, పుష్పాల తో స్వాగతించారు. మరునాడు ఉదయం పశుపతినాథ్ దర్శనం చేసుకున్నాం. పశుపతినాథ్ దేవాలయం బాగ్‌మతినది ఒడ్డున ఉన్నది. కాశీలోని హరిశ్చంద్ర ఘాట్‌లోవలె, యీ నది ఒడ్డన మృతదేహాలు కాలుతుంటాయి. అక్కడ్నుంచి 12కిలోమీటర్ల దూరంలోని బుధ్ నీలకంఠ దేవాలయానికి వచ్చాం. యిక్కడ 20 అడుగుల పొడవున్న నారాయణుడు ఒక కొలనులో పడుకొని దర్శనమిస్తాడు. కనుక ఆ మూర్తిని జల నారాయణుడంటారు. అక్కడ్నుంచి ఒక కొండమీద ఉన్న **"స్వయంభూ",** గౌతమబుద్ధుని స్థూపాన్ని దర్శించి, ఆవునేయితో దీపాలు వెలిగించి ప్రపంచ శాంతికోసం ప్రార్థించాం. సాయంసంధ్య సమయంలో శక్తి పీఠాల్లో ఒకటిగా చెప్పబడే గుహ్యేశ్వరి మందిరానికి వచ్చాం. చరిత్ర ప్రకారం యీ దేవాలయాన్ని ప్రతాప్‌మల్ల మహారాజు 17వ శతాబ్దంలో నిర్మించాడు. లలితా సహస్రనామాల్లో 707 వ నామము **"గుహ్యరూపిణి"**యీ ఆలయంలోని **"అమ్మ"** యొక్క ఆవిర్భావాన్ని తెలుపుతుంది. యీ ఆలయం బాగ్‌మతినది ఒడ్డున పశుపతినాద్ దేవాయలయం నుంచి కిలోమీటర్ దూరంలో ఉంది. **యీ ఆలయంలో వివాహం చేసుకుంటే ఆరుజన్మల దాంపత్యం అన్యోన్యంగా ఉంటుందని భక్తుల విశ్వాసం.**

హోటల్‌కి తిరిగి వచ్చిన తర్వాత, సమావేశ మందిరంలో శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీస్వాముల వారు మమ్మల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, కైలాస మానస సరోవర క్షేత్ర సందర్శన అంటే పరమశివుని నివాస ప్రదేశానికి వెళ్లటమేనన్నారు. యిలాంటి అదృష్టం చాలా కొద్ది మందికి ప్రాప్తిస్తుందంటూ, మానస సరోవరం అమ్మవారి స్వరూపమని, **యాభై ఒక్క శక్తి పీఠాల్లో సరోవరం ఒక శక్తి పీఠమని, యిది సతీదేవి చేతులు పడ్డ ప్రదేశమని వివరించారు.** మానస సరోవర ప్రదేశమంతా పవిత్రమైనదనీ, పది శతాబ్దాలక్రితం తపస్సుచేసిన **"మిలారేవ"** అనే బౌద్ధ సన్యాసి ఖాట్మండ్‌కి 150 కిలోమీటర్ల దూరంలో వున్న గుహలో తపస్సు చేసేవాడని, మమ్మల్నందర్నీ దారిలోని ఆ గుహని దర్శించమని చెబుతూ వారి మంగళాశాసనాల్ని పలికారు. అంతకుముందు కైలాస్ ట్రెక్స్ అధినేత ప్రకాష్ శ్రేష్ఠ సరోవర యాత్రకి వెళ్ళేటప్పుడు తీసుకొవాల్సి న జాగ్రత్తల్ని సూచనల్ని చెప్పారు. **(మన రూపాయలను చైనా కరెన్సీ 'యూరాన్'లోకి ఇక్కడే మార్చుకున్నాం.)**

కైలాస్ మానస సరోవర ప్రాంతంలో గాలిలో ఆక్సిజన్ శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక నడక వేగంగా ఉండదని, చలి వాతావరణం నుంచి తట్టుకోవడానికి జాకెట్స్ ధరించమని చెప్పారు. మర్నాడు ఉదయం అంటే 10వ తేదీన ఉదయం

మిగతా ప్రక్క పేజీలో . . .

17వ పేజీ తరువాయి . . .



8.30 గంటలకి కైలాస మానస సరోవర యాత్రని ప్రారంభించాం. యిందులో ఖాట్మండ్‌కి 90 కిలో మీటర్ల దూరంలో ఉన్న **"కొదారి"** మొదటి మజిలీ. కొదారిలో హిమాలయన్ ఇకో రిసార్ట్‌లో మధ్యాహ్న భోజనం ముగించుకొని సుమారుగా ఒక కిలోమీటర్ నడిచి తోతాపాణి చేరి / నేపాల్, చైనా సరిహద్దుల్ని వేరు చేసే కోసీనది మీద కట్టిన ఫ్రెండ్‌షిప్ బ్రిడ్జిని దాటి ఇమిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లాం. ఇక్కడ వీసా, పాస్‌పోర్టు, సామాన్లు తనిఖీ పూర్తి చేసుకొన్న తర్వాత, చైనాలోని టిబెట్‌లోకి ప్రవేశించాం.ఇక్కడ వాతావరణం సాధారణంగానే ఉంది.

ఈ ప్రాంతం నుంచి మా టూర్ ఆపరేటర్‌లు సిద్ధంగా ఉంచిన చైనా బస్సులో యాత్ర కొనసాగించాం. సుమారుగా 50 కిలోమీటర్లు హిమాలయ పర్వతాల్ని, లోయల్ని వీక్షిస్తూ ప్రయాణించి రెండవ మజిలీ **"న్యాలం"** సుమారుగా సాయంత్రం 5.30 గంటలకి చేరాం. ఇక్కడికి రాగానే చాలామందికి తలభారం, తలత్రిప్పటం మొదలైన రుగ్మతలు ప్రారంభమయ్యాయి. ఎత్తైన భూభాగానికి వెళ్లటం, విపరీతమైన చలిగాలులు వీటికంతటికి కారణం. చైనా కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకి న్యాలంలోని షిషాభ భాంగ్మా హోటల్‌లో బస చేశాము. యీ ప్రదేశమంతా మంచు కొండల నడుమ ఉంటుంది. యిక్కడ ఎముకలు కొరికే చలిగాలులు వీస్తుండటంతో థెర్మల్స్,ఉన్ని వస్త్రాలు మొదలైనవి ధరించాం. 11వ తేదీ ఉదయం హోటల్ ప్రక్కనే 1360 అడుగుల ఎత్తులో ఉన్న పర్వతాన్ని షెర్పాల్ సహాయంతో ఎక్కటానికి వెళ్లాము. కైలాసపర్వత పరిక్రమచేయదలిస్తే, యీ పర్వత మెక్కటం, పరిక్రమకి శిక్షణగా భావించాం. మాలో చాలామంది యీ పర్వతాన్ని ఎక్కలేకపోయారు. మేము ఆ పర్వతాన్ని అధిరోహించి వచ్చిన తర్వాత పరిక్రమ చేయగలమనే ఆత్మస్థైర్యం ఏర్పడింది.

యిక 12వ తేదీ ఉదయం అల్పహారం సేవించి, న్యాలం నుంచి **"సాగా"** బయల్దేరాం. న్యాలం నుంచి **"సాగా"** 260 కిలోమీటర్లుంది. సరోవరం వరకు రోడ్డు చాలా బాగుంటుంది. చలి గాలి సుమారుగా గంటకి 100 కిలోమీటర్లు వీస్తుంటుంది. దారి పొడవునా, మంచుతో కప్పబడిన హిమాలయ పర్వత శ్రేణులు, ఇసుక తిన్నెలు తప్ప ఎక్కడా ఒక గడ్డిపోచ కూడా కనపడదు. న్యాలంకి 11 కిలో మీటర్ల దూరంలో రోడ్డు ప్రక్కనే ఆగి లప్పుప్చిగాంగ్ లోయలో సుమారుగా 800 మెట్లు దిగి క్రిందికి వెళ్లి మత్సుంగ్ నది ఒడ్డున ఉన్న బౌద్ధ మఠం దర్శించాం. అది **"మిలారేప"** గుహ అని చెప్పారు. **"మిలారేప"** 11వ శతాబ్దానికి చెందిన టిబెటన్ బౌద్ధ సన్యాసి, తత్త్వ వేత్త ఆయన 950 సంవత్సరాలు జీవించారని అక్కడివారు చెప్పారు. ఈ మఠంలోని విశాలమైన మందిరంలో రెండవ బుద్ధుడుగా పిలువ బడే పద్మసంభవుని విగ్రహం ప్రక్కనే మిలారేప తపస్సు చేసిన గుహ, అందులో ఆయన విగ్రహం మొదలైనవి చూశాం. కాళ్లనొప్పులతో బాధపడేవారికి. మొట్లు దిగటం కంటే. ఎక్కడం కాస్త యిబ్బందిగానే ఉంటుంది. ఆ గుహ వద్ద కొంచెం సేపు ధ్యానించి సాయంత్రానికి **"సాగా"** చేరుకున్నాం. సాగాలో తోంగా హోటల్‌లో బసచేశాం. 13వ తేదీ ఉదయం 4 గంటలకి 560 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ మార్గమధ్యంలో స్వచ్ఛమైన నీటితో, అక్కడక్కడ మంచుతో కప్పబడిన పవిత్ర బ్రహ్మపుత్ర నదిని, చిన్న చిన్న సరస్సుల్ని ఇసుక తిన్నెల్ని వీక్షిస్తూ 5.30 గంటలకి మానససరోవర తీరాన్ని చేరుకున్నాం.

వెంటనే సరోవర పరిక్రమకి బస్సులో బయలుదేరాం. మానస సరోవరం సముద్ర మట్టం నుంచి 4485 మీటర్ల ఎత్తులో (16 వేల అడుగులు) 320 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో ఉంది. దాని చుట్టుకొలత 86 కిలోమీటర్లు సరోవరం కేంద్ర భాగంగా కనీసం 90 మీటర్ల లోతు ఉంటుందని చెప్పారు. ఆకాశం నిర్మలంగా, నీలంగా ఉండటం చేత సరోవరం కంటికింపైన నీలివర్ణంలో స్వచ్ఛమైన నీటితో, చిన్న చిన్న అలలతో దర్శన మిచ్చింది. సరోవరం రమణీయతను చెప్పడానికి మాటలు చాలవు. పరిక్రమ చేసేటప్పుడు తెలుపు వర్ణంలో ఉండే రాజహంసల్ని బూడిద వర్ణంలో ఉండే సాధారణ హంసల్నీ,తలలు ముంచి స్నానాలు చేయటం గమనించగలిగాం. కొంచెం దూరంలో మానస సరోవరం నుంచి వెళ్ళే ఒక చిన్న పాయతో, అర్ధచంద్రాకారంలో వేరొక సరస్సు కనబడింది. అందులోని నీరు కూడా నీలంగా ఉండి చాలా అందంగా కనబడింది. అదే **"రాక్షస్‌తల్"** 225 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నయీ సరస్సుని రావణాసురిని సృష్టి అనీ, రావణుడు తపస్సు చేస్తే ఈశ్వరుని సాక్షాత్కారం అయిందని పురాణాల కథనం. అయితే యీ రాక్షస్‌తల్‌లోని నీటిని జంతువులు కూడా ముట్టవు. సరోవర పరిక్రమ సమయంలో సూర్యాస్తమయం జరుగుతుంటే, ఉత్తరం వైపు మహిమాన్వితమైన, శక్తి జనితమైన కైలాసపర్వతం ఒక ప్రక్క ఎర్రగా ఉండి దర్శన మిచ్చింది. ఆ దృశ్యాన్ని చూచి ఆనంద భాష్పాలతో, శంకర నామాల్ని, స్తోత్రాల్ని ఉద్వేగంతో చదువనారంభించాం. అనుకో కుండా శరీరంలో ఒక రకమైన ప్రకంపనలు, కైలాస పర్వత దర్శన అద్భుతం. వర్ణనాతీతం. సాక్షాత్తు పార్వతీ పరమేశ్వరులు మమ్మల్ని ఆశీర్వదిస్తూన్నారన్నట్లుగా ఆ దృశ్యం చూస్తున్నప్పుడు అనిపించింది. మరొకవైపు దక్షిణాన పూర్తిగా తామ్రవర్ణంలో మాంధాత గణేష్ పర్వతాలు మంచుతో కప్పబడి దర్శనమిచ్చాయి. మాంధాత పర్వత ప్రాంతంలో నాగలోకముందని అంటారు. ప్రాచీనకాలంలో యీ ప్రాంతానికి మహారాజైన మాంధాత, యీ ప్రదేశంలో పరమేశ్వరుని గూర్చి తపస్సు చేశారు. అందుచేత దీన్ని మాంధాత పర్వతం అని పిలుస్తారు. సరోవర తీరంలో సూర్యాస్తమయం జరుగుతుంటే తూర్పున పున్నమి నాటి చంద్రుడు దర్శనమిచ్చాడు. చీకటి పడుతుండగా వెన్నెల కాంతుల్లో సరోవర అందాల్ని చూసి, మంత్ర ముగ్ధులమయ్యాం. సూర్యబింబాన్ని తలపించే సరోవరం మధ్యలో

మిగతా ప్రక్క పేజీలో . . .

అగ్నిని, రుణాన్ని అదుపులో ఉంచకపోతే అవి నిన్ను దహించి వేస్తాయి.

18వ పేజీ తరువాయి . . .




ఒకప్పుడు ఒక పెద్దవృక్షం ఉండే దట. ఆ వృక్షానికి కాసిన పండ్లు సరస్సులోని నీటిలో పడినప్పుల్లా **"జమ్, జమ్"** అనే శబ్దం వచ్చేది. ఆ కారణం చేత,ఈ ప్రాంతానికి జంబులింగమని, జంబూద్వీపమని పేరు వచ్చింది.

కైలాస మానససరోవర ప్రాంతంలో సట్లెజ్. సింధు, బ్రహ్మపుత్ర నదులు ఆవిర్భవించాయి. సరోవర ప్రాంతంలో ఎనిమిది బౌద్ధ క్షేత్రాలున్నాయి. వాటిలో ఒకటి, మానస సరోవరానికి ఉత్తరాన ఉన్న క్షుత్రం **"దార్చెన్"** యిక్కడ్నుంచి కైలాస శిఖరం పరిక్రమ ప్రారంభమవుతుంది. హిందూ ధర్మం ప్రకారం,శివుడు,మాయని,భ్రాంతిని హరించేవాడని అలాంటి దేవదేవుడు యీ కైలాస పర్వత శిఖరాన్ని పార్వతీ సమేతంగా అధీష్టించి యిక్కన ధ్యాన నిమగ్నుడై ఉన్నాడని విశ్వాసం. చార్లెస్ అలెన్ అనే బ్రిటీష్ సందర్శకుడు కైలాస్ పర్వత అందాన్ని చాలా చక్కగా వర్ణించాడు. **కైలాస పర్వతానికి నాలుగు ముఖాలున్నాయని.,తూర్పు ముఖం స్పటిక వర్ణం, ఉత్తర ముఖం కెంపు లేదా పద్మరాగం వర్ణంలో దర్శనమిస్తుంది. దక్షిణం ముఖం బంగారు వర్ణం, పడమ ముఖం లేదా వైఢూర్య వలె మెరుస్తుంటుంది.** ఈ ప్రాంతం బౌద్ధ. జైన,హిందూమతాల వారికి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి కెక్కింది. కైలాసపర్వతం విశ్వానికి కేంద్రబింధవు. కాస్మిక్ కిరణాలు యిక్కడ కేంద్రీకృతమవటం చేత, యీ ప్రాంతంలో ధ్యానానికి కావలసిన ఏకాగ్రత కుదురుతుంది.

ఈ విధంగా సరోవర ప్రాంత పవిత్రతని కైలాస పర్వత ప్రాంతాన్ని తలుచుకుంటూ, తీరంలోని **"భుగుంపా పరమాత్మ"** హోటల్‌కి సాయంత్రం 7 గంటలకి చేరాం. యిక్కడ మనదేశానికి చెందిన చిదానంద స్వామీజీ గదుల్ని కట్టించారు. ఆ రాత్రి అంటే 14వ తేదీన, ఉష్ణోగ్రత 5 డిగ్రీలు సెల్జియస్ ఉందన్నారు. రాత్రి 2.30 గంటలకు ప్రాంతంలో మానస సరోవరం అందాన్ని చూడాలని తీరం వైపు వెళ్లితే సరోవర ప్రాంతం, చుట్టు వున్న కొండలు వెలుగులో ప్రకాశిస్తూ అందంగా కనబడ్డాయి. 3 గంటల ప్రాంతంలో ఒక నక్షత్రం క్రిందికి దిగి మానససరోవరం నీళ్లని తాకుతున్న దృశ్యం మాలో చాలా మందికి కనబడితే, వీడియోల్లో ఆ చిత్రాన్ని బంధించాము. సిద్ధేశ్వరానంద భారతీతీర్థస్వాముల వారు యీ సన్నివేశాలని వివరణ యిస్తూ రాత్రి 2గంటల ప్రాంతంలో పార్వతీ పరమేశ్వరులు సరోవరంలో స్నానం చేస్తారని, ఆ సమమయంలో సరోవర పరిసరాలు ప్రకాశ వంతంగా కనబడతామయని, తర్వాత దేవతలు దివినుండి భువికి నక్షత్రాల రూపంలో వచ్చి సరోవరంలో స్నానం చేసి వెళ్తుంటారని చెబితే జన్మ తరించిందని తృప్తిపడ్డాం. ఆ తర్వాత ప్రాత:కాలంలో హంసలు, శిరస్సు ముంచి స్నానం చేయటం చిత్రీకరించి సూర్యోదయ కాలంలో కైలాస పర్వత శిఖరం దక్షిణం వైపున బంగారు వర్ణాన్ని కూడా తిలకించి ఆనంద పరవశమయ్యాం. ఆ అద్భుత దృశ్యాల్ని అనుభూతుల్ని స్వయంగా అనుభవించాల్సిందే తప్ప మాటలు చాలవు.

సరోవరంలో నీరు పై భాగం మంచు పొరతో కప్పబడి ఉండటం చేత వైశాఖ పూర్ణిమ అవటం చేత, పుణ్య స్నానమాచరించాలని వెళ్లితే, సాహసించాల్సి వచ్చింది. స్నానమాచరించి, కుర్తాళం స్వామి వారు తల పెట్టిన కాలభైరవ హోమంలో మధ్యాహ్నం ఒంటి గంటవరకు పాల్గొని, భోజనానంతరం లక్షవత్తులను వెలిగించి,స్వామి వారి పాదపూజలో పాల్గొని, మర్నాటి పరి క్రమకి సమయత్తమవుతుంటే, పరిక్రమ రెండవ దశలో హిమ పాతం బాగా ఉంటడం చేత చైనా ప్రభుత్వం అనుమతి తిరస్క రించిందని తెలిసింది.

కొంచెం నిరాశ చెందినప్పటికి 15వ తేదీ ఉదయం, బస్సుల్లో డార్చెన్ వెళ్లి అక్కడ పోలీసు సిబ్బంది తనిఖీ పూర్త చేసుకొని, కైలాసపర్వతానికి అతి దగ్గరగా వెళ్లాం. మేరు పర్వత మనే కైలాస పర్వతం చూస్తుంటే, శివపార్వతుల సందర్శనం, అక్కడే ఒకవైపు నందీశ్వరుడు, మరొక వైపు చండీశ్వరుడు పర్వతాల రూపంలో దర్శనమిచ్చారు. అక్కడే యమద్వార్, తారా పోచ అనే ప్రదేశంలో ఉంది **యమద్వారం గుండా వెళ్లితే, జీవితంలో మరణమంటే భయపడే సామన్య మానవుడు మనో ధైర్యాన్ని పొందుతాడని తెలుసుకొని, యమద్వార్ గుండా బయటికి వచ్చాం.** కైలాస్ పర్వతాన్ని మళ్లీ మళ్లీ చూస్తూ, పార్వతీ, పరమేశ్వరులకు నమస్కరిస్తూ **జగత:పితరే వందే పార్వతీ పరమేశ్వరౌ** అని ఆనందభాష్పాలు జాలువారుతుండగా తిరుగు ప్రయాణం ప్రారంభించాం. ఆవిధంగా మాకు చెప్పలేని అనుభూతుల్ని ఇచ్చిన యాత్రని పూర్తి చేసుకొని మే 21వ తేదీన శంషాబాద్ విమానాశ్రయానికి చేరాం. **కైలాస మానస సరోవర యాత్ర, జీవితంలో అరుదైన అనుభవం. అన్నిటికంటే పార్వతీ పరమేశ్వరుల దర్శనాన్ని కైలాసపర్వతరూపంలో పొందినందుకు జన్మధన్యమైందని తృప్తిపడ్డాం.**

**కైలాస మానస సరోవర యాత్ర**

యాత్ర చేయడానికి అనువైన మాసములు

**మే, జూన్, జులై, ఆగష్టు**

పాస్‌పోర్టు తప్పక ఉండవలెను

భారతదేశము నుండి ఈ యాత్ర చేసేవారు ఖాట్మండుకి తమ స్వంత ఖర్చులతో రావలయును. వెళ్లవలయును.

**మానస సరోవర యాత్ర చేయండి!**

**మానవజన్మనే చరితార్థం చేసుకోండి!!**




**కాంటాక్టు: టచ్ కైలాస్ టూరిజం ప్రైవేట్ లిమిటెడ్,**
హౌస్‌నెం. 10-2-టిడి, నేతాజీ కాలని, పైప్‌లైన్ రోడ్డు, ఫతేనగర్, హైదరాబాద్-500010,
డి.కామాక్షి శర్మ :9441674418, సి.వి.భార్గవ:9676756565,
ఎస్.రామ యాజి గుప్తా 9245216297, 9849124905,
ఇ-మెయిల్: touch.kailash2014@gmail.com.

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

-కీ॥శే॥జానమద్ది హనుమశ్ఛాస్త్రి,కడప.

## శ్రీరామకృష్ణ పరమహంస



**“అన్ని ప్రాణుల్లోనూ ఉన్న దేవుడు ఒక్కడే”** అని చెప్పి ఆ రోజు సత్సంగాన్ని ముగించారు గురువు గారు.

వచ్చినవారంతా వెళ్ళారు. ఒకరు తప్ప.

అతను గురువుగారి దగ్గరకు వచ్చి **“అయితే అందరి లోనూ దేవుడు ఉన్నాడంటారా?”** అని అడిగాడు.

**“ఉన్నాడు నాయనా?”**

**“మీలో, నాలో, చీమలో, దోమలో, ఏనుగులో, గుర్రం లో” “ఉన్నాడు”**

అది విన్న అతడు విచిత్రమయిన భావావేశం పొంది గురువు పాదాలకు నమస్కరించి, అక్కడ్నించి చకచకా వెళ్ళిపోయాడు.

గురువుగారు ఆయన పనుల్లో ఆయన మునిగిపో యాడు. వెళ్ళినతను రోడ్డు మీదా అదే భావావేశంతో వెడుతు న్నాడు. మదించిన ఏనుగు రోడ్డుమీద అతనికి ఎదురుగా వస్తోంది. అతను చూసికూడా దానికి ఎదురుగా, దగ్గరగా వెడుతున్నాడు.

ఏనుగుపై ఉన్న మావటివాడు అరిచాడు **“దగ్గరకు రాకు, ఏనుగు మదించి ఉంది”** అని, అయి నా పట్టించుకోలేదు అతను. జనం పరుగుతీసున్నారు. పరిగెట్టే జనం కూడా అరుస్తున్నారు,**“దగ్గరకు వెళ్ళకు”** అని.

అతను ఏమాత్రం భయపడలేదు. గురువు గారు చెప్పారు ఆయనలో, నాలో, చీమలో, దోమలో, ఏనుగులో, గుర్రంలో అంతటా ఉన్నది దేవుడే, అను కుంటూ నిర్భయంగా ఏనుగు దగ్గరకు వెళ్ళాడు. ఆ ఏనుగు కూడా నిర్భయంగా ఆయనను తొండంతో చుట్టి,ఓ తిప్పు తిప్పి అవతల పడవేసింది. కళ్ళు బైర్లుకమ్మాయి, కాలు, చేయి విరిగాయి. ఫలితం రెండు నెలలు పనీపాటా లేకుండా పోయాయి. కాలు, చేయి సరి అయ్యాక కుట్టు తీసిన వెంటనే గురువు దగ్గరకు వెళ్ళాడు.

అక్కడ చాలా మంది జనం ఉన్నారు.

**“ఏం నాయనా! చాలా రోజులుగా రాలేదు”** గురువు గారు ఆప్యాయంగా అడిగాడు.

**“వచ్చేట్టు చేశారా మీరు? తెలికపోతే తెలీదని చెప్పాలి. అన్నీ తెలిసినట్టు చెప్పి నా కొంప ముంచారు. కాలు, చేయి విరిగింది. రెండు నెలలు పనీపాటా లేకుండా ఇంట్లో కూర్చున్నా”** భగ్గుమన్నాడు అతను.

అగ్గిపులకు అగ్గి నెత్తిమీదే ఉంటుంది. ఏ మాత్రం తాకిడికి గుర్రైనా భగ్గుమని మండి పోతుంది. అతని పరిస్థితి అలాగే ఉందని గ్రహించి, దగ్గర కూర్చోపెట్టుకుని ఓదార్పుగా అడిగాడు గురువుగారు.

అతను మాత్రం చాలా ఆవేశంగా జరిగింది జరిగినట్టు చెప్పాడు.

పైన జనం కూడా ఉన్నారు. ఇలాంటి బోధవల్ల ఎన్ని కష్టాలు వస్తాయో అందరూ తెలుసుకో వాలని కూడా అనుకున్నాడు.

అంతావిని, గురువుగారు అడిగారు.

**“ఆరోజు నువ్వు నన్ను ఏం అడిగావు. బాగా గుర్తుచేసుకుని చెప్పు.”**

**“నాకంత మతిమరుపు ఏమి లేదు.నాలో, చీమలో, దోమలో, ఏనుగులో, గుర్రం లో దేవుడు ఉన్నాడా అని అడిగాను. ఉన్నాడని చెప్పారు మీరు”.**

**అవును చెప్పాను. మావటి చెప్పాడు. తోటిజనం చెప్పారు. ఏనుగు వద్దకు వెళ్ళవద్దని, వారిలో దేవుడు లేడా? చెప్పు. చెప్పినా వినకుండా పోయి నెత్తిమీదికి తెచ్చుకొన్నావు. ఇప్పుడు నన్నంటే ఎలా?”**

గురువుగారి మాటలు అర్థమయ్యాయి. శిష్యుడికి జ్ఞానోదయం అయింది.

### శబరిమలలో తెంగాణ భవన్ ఏర్పాటు

**ఫతేనగర్, హైదరాబాద్:** తెంగాణ స్వామి అయ్యప్ప భక్తుల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కోరిన మేరకు కేరళ ముఖ్యమంత్రి ఉమన్ చాందీ శబరిమలలో తెంగాణ భక్తుల సౌకర్యం కోసం 5 ఎకరముల స్థలాన్ని కేటాయించినట్టు తెలంగాణ ముఖ్యమంత్రి సభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు.

### బ్రాహ్మణ గాయకులు




స్వార్థాన్ని ఒక ప్రక్క నుంచి తరిమి వేయండి మరొక ప్రక్క నుండి భగవంతుడు ప్రవేశిస్తాడు. - స్వామి వివేకానంద.

# ప్రముఖుల పరిచయం

## పుంభావ సరస్వతి
## బ్రహ్మశ్రీ పుల్లెల సత్యనారాయణ



**సా**హిత్య విద్యా ప్రవీణ, ఎం.ఎ. సంస్కృతము, జ్యోతిషము డిగ్రీలు పొందిన పుల్లెల సత్యనారాయణ జ్యోతిషంలో, సాహిత్యములో అపూర్వ పాండిత్యము కలిగి, ముఖ్యముగా ఆరోగ్యము, విద్యా, వివాహం మొదలుగా గల విభాగములలో కృషి చేసిన ప్రతిభాశాలి.వీరు 1960 అక్టోబరు16న జన్మించారు. స్వగ్రామము అన్నంపల్లి, ముమ్మిడివరం మండలం తూర్పు గోదావరి జిల్లా తండ్రి సత్యనారాయణమూర్తి. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సహధర్మచారిణి వర్దని. ఈమె భర్తకు అన్ని విధముల అనుకూలవతియైన శ్రీమతి. గౌతమ విద్యాపీఠం సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. ప్రస్తుతం వీరు సంస్కృత ఉపాధ్యాయులుగా ఆంధ్రాయువత సంస్కృత కళాశాలలో పనిచేయు చున్నారు.

వీరు అసమానమైన జ్యోతిష పాండిత్యముతో ఫలిత విభాగములో విశేష కృషి చేసి, వాక్శుద్ధి కలిగి, నూరుపాళ్ళు నిక్కచ్చిగా జోస్యం చెప్పగల పండితులు. పవిత్రమైన భావన, నిర్మలమైన మనస్సుతో వీరు ప్రవచించే మాటలు ప్రజలకు ఎంతో ఓదార్పు కలిగిస్తుంది. అందువల్లనే వీరి ఇంటి వద్ద రోజుకు సుమారు వంద మందికి పైగా, జ్యోతిషం తెలుసుకుంటు, సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.

2019లో ఉద్యోగములో పదవీవిరమణ చేసిన తర్వాత జ్యోతిశ్శాస్త్రములో విశేష కృషి, ఖగోళ శాస్త్రములో సంచరించు గ్రహములు, వాటి కక్ష్యలు జీవలోకముపై వాటి నిర్దిష్ట ప్రభావము, మొదలుగాగల అంశములో విశేష పరిశీలన జరుపుతానని తెలియ చేశారు. **ధర్మబద్ధత, గాయత్రీ జపము బ్రాహ్మణునకు శ్రీరామరక్ష అని,వంశ,కుల గౌరవములను కాపాడుకొంటు జీవయాత్ర సాగించాలని, సమాజములో ఉన్నత స్థితికి చేరుటకు ధృఢ సంకల్పముతో కృషి చేయాలని సాటి బ్రాహ్మణులకు సందేశ యిచ్చారు.**

**వారి చిరునామా:** పుల్లెల సత్యనారాయణ, ఎం.ఎ, డోర్‌నెం. 23-1-29/2, లలితా నగర్, 3వ వీధి, **రాజమండ్రి-533105**, ఫోన్:0883-2460380, సెల్:9849697580.

**సేకరణ: కామర్సు శ్రీరామారావు, రిటైర్ట్ ఇంజనీర్, బొమ్మూరు**

## సోంపల్లి గురుకుమార్



**పుట్టిన తేదీ:** 13-2-1984

**గోత్రము:** రతీతరస

**పుట్టిన స్థలము:** రాజంపేట (కడప జిల్లా)

**స్వస్థలము:** మదనపల్లి (చిత్తూరు జిల్లా)

**తల్లిదండ్రులు:** ఎస్.రాఘవేంద్రమూర్తి, విశ్రాంత సహకార శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, ఎస్.వరలక్ష్మి, గృహిణి.

**విద్యార్హత:** ఎం.ఎస్సీ, బి.ఇడి., ఐఆర్ఎస్,

**ప్రాథమిక విద్య:** సిఎస్ఐ పాఠశాల, మదనపల్లి.

**ఉన్నత విద్య:** హోప్ పురపాలక ఉన్నత పాఠశాల (కోటబడి) మదనపల్లి.

**కళాశాల విద్య: ఇంటర్మీడియట్:** శ్రీసిద్ధార్థ జూనియర్ కాలేజ్, మదనపల్లి, **డిగ్రీ:** శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, మదనపల్లి, **పి.జి:** బి.టి.కళాశాల, మదనపల్లి, **బి.ఇడి:** రుక్మిణి అరండల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, మదనపల్లి,


**ప్రారంభ ఉద్యోగములు:** ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా, పుంగనూరు రెవిన్యూ సబ్ రిజిస్ట్రార్‌గా.

**సివిల్ సర్వీసులకు ఎన్నిక కాబడిన సంవత్సరం:** 2011 మే

**ప్రస్తుత హోదా మరియు పనిచేయు స్థలము:** సహాయ కమీషనర్ - ఆదాయపు పన్ను శాఖ, మాసాంబ్ ట్యాంక్, హైదరాబాద్.

**వివాహస్థితి:** అవివాహితులు. సేకరణ: ఎం.ఆర్.నాగపద్మకుమార్,మదనపల్లి,

## విశ్వరచన చేయగల విలక్షణ రచయిత




**హైదరాబాద్:** ఆంధ్ర జ్యోతి అనుబంధ **నవ్య వారపత్రిక** ఎడిటర్, ప్రసిద్ధ కధారచయిత జగన్నాథశర్మకు **"పాలగుమ్మి పద్మరాజు పురస్కారం"** ప్రధానం చేశారు. జనవరి 23వ తేదీన **రవీంధ్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో**జరిగిన కార్యక్రమంలో **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకున్నారు.** అంతర్జాతీయ ఖ్యాతిని గడించిన ఏకైక తెలుగు కథకుడు పాలగుమ్మి పద్మరాజు శతజయంతి సందర్భంగా ఈ పురస్కారం అందించారు, "అంతర్జాలాన్ని రచయితలు వినియోగించుకోవాలి. దానివల్ల తెలుగువారి సాహిత్యం విశ్వవ్యాప్తం అవుతుంది. అంతే కాదు అంతర్జాతీయ స్థాయి రచనలు చేయడానికి వీలు అవుతుంది. ఇలాంటి విశ్వసాహిత్యం సృష్టించగల విలక్షణ రచయిత జగన్నాథ శర్మ" అని మండలి కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు రచనలకు గుర్తింపు వచ్చేలా జగన్నాథశర్మ లాంటి వారు ప్రయత్నించాలని కోరారు.






శృంగేరీ పీఠాధిపతులు
పెద్దస్వామి,చిన్నస్వామి



# ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వఛ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లె
విశ్వనాధశర్మ ఎం.ఏ.,హైదరాబాద్.

డి.యస్.కె. మోహన్, విజయవాడ.

**1.శైవులకు, స్మార్తులకు మధ్యభేదమేమిటి? శివాలయములలో శైవులు మాత్రమే అర్చకులుగా ఉండాలా? స్మార్తులు ఉండకూడదా? నియమములేమైనా ఉన్నాయా?**

**జవాబు:** స్మార్తులు అనగా స్మృతి అను గ్రంథముల ఉపదేశం ప్రకారం నడుచుకొనువారు. శృతి అనగా వేదం. **త్రపి** వేదమునకు సూత్ర కర్తలు ఉన్నారు. వారు సూత్రములను స్మృతులందురు. కృష్ణ యజుర్వేదమునకు ఆపస్తంబ, బౌధాయన, హిరణ్యకేశీయాదులు చాలా భూత, భవిష్యత్, వర్తమాన జ్ఞానం కలవారు. ఋషులు శ్రౌతసూత్రములను, వేదములో చెప్పిన (యజ్ఞయాగాది చెప్పు శాస్త్రం) ధర్మసూత్రము. కృష్ణయజుర్వేదులందరు ఆచరించవలసిన ధర్మాదులు గృహ్య సూత్రములు అనగా **వివాహోపనయనములు ఏ మంత్రములతో చేసుకోవలెనో అనునవి ఉన్నవి. ఈ సూత్రముల ప్రకారం నడుచుకొనువారు స్మార్తులు. శ్రౌతసూత్రములలో దిట్టలైనవారు శ్రౌతులు. ఇట్లే వేదములు ఈ సూత్రకర్తలను అనుసరించువారని స్మార్తులందురు.** పాప, పుణ్యములు వచ్చునవి వీటి ద్వారానే. శైవగమములు అన్ని **వేదం** కాని కొన్ని శివుడు గొప్ప అని చెప్పి ఆ శివుని ఆరాధించినవే శివానుగ్రహం కలిగి మోక్షం వచ్చును. **ఆ శివుని ఆరాధించు విధి విధానములను ఆ శైవాగమములు బోధించును. వారిని శైవులందురు.** పాపములు పోగొట్టుకొనే ప్రాయశ్చిత్తములు పుణ్యములు సంపాదించుకొనే పుణ్యకర్మలు వీటిలో ఉండవు. వీరు శైవులు కనుక శైవక్షేత్రములో శివునికి దగ్గరివారైన వీరిని అర్చకులుగా సుమారు 500, 600 సంవత్సరాల పూర్వమే నియమించిరి. స్మృతులు ప్రకారం శివారాధన చేసినను శివానుగ్రహం కలుగుతుంది. కాబట్టి శైవునకు మాత్రమే నియమించుట అను విషయము, వైష్ణవ ఆలయములో వైష్ణవులనే నియమించవలెనను విషయమును **"గోరెదాటు"** అన్నవరం సత్యనారాయణస్వామి వారి దేవాలయములో అది ప్రసిద్ధ **వైష్ణవ ఆలయమైనను అర్చకులుగా ఇప్పటికిని స్మార్తులే ఉన్నారు.** అందువలన డిఎస్‌కె మోహన్‌రావు వైష్ణవ ఆలయములలో అర్చకులుగా నియమించుట శివాలయములలో శైవులనే అర్చకులుగా నియమించుట అనునది గతానుగతికమైన అవివేకము.

**2.ఉత్తరచండీశ్వరుని గురించి వివరముగా తెలుపగోరు ప్రార్థన?**

**జవాబు:** ప్రాచీన కాలపు స్వయంభూ దేవాలయములలో శివాలయ గర్భగుడికి ఉత్తరమున చండీశ్వరుడు అను గణదేవత యొక్క ఆలయ ముండును. రుద్రాభిషేకములలో **ఉత్తరత: చండీశ్వరాయ నమ: నిర్మాల్యం విసృజ్య** ఉత్తరం వైపుగా వేసి చండీశ్వరునికి సమర్పింపవలెను. అట్లు **చండీశ్వరాలయము ఉన్నచో శివాలయమునకు సంపూర్ణ ప్రదక్షిణ చేయవచ్చునని సంప్రదాయం చెప్పుచున్నది.** చండీశ్వరాలయముల లేనిచో సోమసూత్రం వరకే వచ్చి మరల **వెనుకకు తిరిగి వెళ్లవలెను.** అది శివాలయ ప్రదక్షిణ విధానము. ఎంతోమంది కోట్ల గణాధిపతులలో చండీశ్వరుడు కూడా ముఖ్యుడు నందికేశ్వరుడు కూడా గణాధిపతియే.

**3.నవగ్రహములలో శనైశ్చరుడిని దర్శించుకొని, ప్రదక్షిణములు చేసిన తర్వాత కాళ్లు కడుగుకొని స్వామి వారిని దర్శనం చేసుకోవలెనా?**

**జవాబు:** అవసరం లేదు.

**4.శనిదేవులవారు పరమ దయ కలవారు కదా. ఆయన గురించి భక్తులకు భయమెందుకు? దయచేసి తెలుపగోరు ప్రార్థన?**

**జవాబు:** దేవతలు ఎప్పటికేకాని భయపడవసిన పిశాచములో, రాక్షసులో కాదు. వారు చేస్తే మేలు చేస్తారు. కాని కీడు చేయరు. మనకు కష్టములు రాబోవుచున్నవని ఆయన స్థానముల ద్వారా సూచన చేసి ఆ కష్టములు పోయే శాంతికములు మనతో చేయించి మనకు మహోపకారము చేసే దేవుడాయన. ఆకాశములో ఉప గ్రహము కాదు శని. ఆ గ్రహములో ఆ లక్షణము ఉన్నదని ఆ దేవునికి ఆ పేరు పెట్టిరి. ఆకాశములో తిరిగే గ్రహములు వేరు, అధిష్ఠాన దేవతలు వేరు.

**యాదగిరిగుట్టలో బ్రాహ్మణ నిత్యాన్నదానసత్రం**



వైకుంఠ ద్వారం వద్ద, యాదగిరిగుట్ట
నల్గొండ జిల్లా.



**"అన్నిదానముల కెల్లా అన్నదానం మిన్న"**
**అన్నంరాజు జనార్ధనరావు**
**శ్రీలక్ష్మీనరసింహ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు**
**సెల్:9603145946, 9652468130.**
**అన్నదానికి సహకరించండి!**

**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:.......................................................................

ఊరు:.......................................................................

మీప్రశ్న:...................................................................

...................................................................................

...................................................................................

...................................................................................

పంపినవారి సంతకము.

ఫలాపేక్ష లేని కర్మ మనసును పవిత్రం చేస్తుంది - షిర్డి సాయిబాబా

# బ్రాహ్మణనేతలు జవాబు చెప్పాలి!

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రాహ్మణ సేవా సంఘాలు తప్ప మిగిలిన కులసంఘాలన్నీ వారివారి కులాల అభ్యున్నతికోసం అహింసామార్గంలో పలు రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో వైపు అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ వారి వారి కుల సంక్షేమం కోసం అభివృద్ధి వైపు నడుస్తున్నారు. ఐతే మండల స్థాయి నుంచి జాతీయ సంఘాలు బ్రాహ్మణులకు ఉన్నప్పటికినీ పేద బ్రాహ్మణుల సమస్యల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే బ్రాహ్మణసంఘం నేతలు ఏఒక్కరు కనిపించక పోవడం బాధాకరం. ఆ మధ్య కాలంలో ఇందిరా పార్కు వద్ద అప్పటి రాష్ట్ర బ్రాహ్మణ సంఘఅధ్యక్షులు చంద్రమౌళి నాయకత్వంలో ధర్నా జరిగింది. దీన్ని కొందరు తెంగాణ బ్రాహ్మణ సంఘం నేతలు అడ్డుకోవటం జరిగింది. కొందరు బ్రాహ్మణసంఘ నేతలు విజిటింగ్ కారులకు పదవులను ఉపయోగించుకుంటున్నారు. **మరి కొందరు అడ్డదారిలో పదవులు పొంది ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆ మధ్య కాలంలో కొంతమంది నిరుపేద బ్రాహ్మణ యువత నుంచి నెల్లూరు జిల్లాలో లక్షలు వసూళ్ళు చేసుకొని అడ్రెసు లేకుండా పోయి మళ్ళీ ఈ మధ్య కాలంలో బ్రాహ్మణ సంఘంలో పదవులు పొంది తెరపైకి వస్తున్నారు. ఇలాంటి మోసగాళ్ళను బ్రాహ్మణ సంఘాల పెద్దలు ప్రోత్సహిస్తే తల్లికి మోసం చేసినట్లు అవుతారు.** సమాజంలో పేద బ్రాహ్మణులు పడుతున్న సమస్యలను ఇప్పటికైనా బ్రాహ్మణ సంఘాల ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడి నాయకులైనా అహింసా మార్గంలో ఆందోళనలు చేసి పేద బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పదవులను అడ్డుపెట్టుకుని పైరవీలు చేసుకునే బ్రాహ్మణ సంఘ నేతలను ఆ గాయత్రి అమ్మవారు ఎప్పటికి క్షమించదని తెలియచేస్తున్నాను.

**– బందాత్మకూరు సుదర్శనశర్మ, రైల్వేకోడూరు**

## భరతమాత 108 అడుగుల విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న శారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర

**అనకాపల్లి:** భారతీయ సంస్కృతి వినాశనానికే దేశంలో విదేశీ మతాలు చొరబడ్డాయని విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి మహాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి మండలం సత్యనారాయణపురం కనకదుర్గమ్మ ఆలయ కొండపై జనవరి 23వ తేదీన 108 అడుగుల ఎత్తూన భరతమాత విగ్రహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమమంటూ మాట్లాడే పార్టీలకు హిందువుల సంక్షేమం పట్టడం లేదన్నారు. ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు చీకటిలో కర్రసాములు చేయకుండా బలవంతపు మతమార్పిడులపై కర్ర తిప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పూర్వాంధ్ర ప్రాంత ప్రధాన కార్యదర్శి మిన్ని కంటి హనుమంతరావు, భారతమాత చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వార్తలు

## కడపలో ఘనంగా జరిగిన సంక్రాంతి పోటీలు



సమైక్య బ్రాహ్మణ సమాఖ్య మహిళా విభాగం వారు బ్రాహ్మణ మహిళలకు సంక్రాంతి ముగ్గులపోటీలు జనవరి 11వ తేదీ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో 32 మంది బ్రాహ్మణ మహిళలు పాల్గొన్నారు. వారిలో **ప్రథమ బహుమతి శ్రీమతి బి. నీరజ. ద్వితీయ బహుమతి శ్రీమతి కె.గాయత్రి, తృతీయ బహుమతి శ్రీమతి కె.సుకన్య కన్సోలేషన్ బహుమతి ఎ.సావిత్రి గెలుపొందారు.** ఈ కార్యక్రమానికి నగరములోని బ్రాహ్మణ సోదర సోదరీమణులు హాజరయ్యారు. పోటీల అనంతరం కడప జిల్లా బ్రాహ్మణ అధ్యక్షులు జి.వి.శివరావు అధ్యక్షతన సమావేశం జరిగినది. వారు ప్రసంగిస్తూ **పేద బ్రాహ్మణ కుటుంబాలకు తగినంత సహకార మందిస్తామన్నారు.** పోటీలలో గెలుపొందిన వారికే కాక పాల్గొన్న వారికందరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సి. హెచ్.నాగభూషణరావు ఆర్థిక సహాయము అందజేయగా డాక్టర్ కె.గోపీనాథ్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమములో న్యాయనిర్ణేతలుగా శ్రీమతి వసుంధర, కె.పద్మ. ఎ.యస్.బాలకృష్ణ వ్యవహరించారు. వీరితోబాటు సమాఖ్య సభ్యులు కుమారస్వామి, వెంకటేశ్వర్లు, కైలాస్‌సాగర్, బాలాజీ, లక్ష్మి, పద్మ, సరోజమ్మ లలిత, నరసింహారావు తదితర సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు. **– మాచిరాజు రమణయ్య, కడప**

## శ్రోతలను అలరించిన శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాలు



**కడప:** స్థానిక యుజివో కాలనీలో ఉన్న సంగీత సాగర సమాఖ్య వారి ఆధ్వర్యంలో త్యాగరాజస్వామివారి 168వ ఆరాధన ఉత్సవాలు చేయటం జరిగింది. ఈ ఉత్సవాలను సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కె.వి. సరోజాదేవి, డా॥కె.గోపీనాథ్‌లు జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.గోపీనాథ్, మాట్లాడుతూ త్యాగరాజ స్వామి రచించి గానం చేసిన కీర్తనలో సంగీత శాస్త్ర మార్గాలను చూపిన ఏకైక వాగ్గేయకారుడని కొనియాడారు. తదుపరి ప్రముఖ గాయకుడు టివిఎస్ ప్రకాష్, వారి శిష్యబృందంచే పంచరత్న కీర్తనలు ఆలపించి ఆహుతులందరిని ఆకట్టుకున్నారు. విచ్చేసిన అందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. **సేకరణ కైలాస్‌సాగర్, కడప**

## కుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాలు

**బేగంపేట:** తెంగాణ ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో తొలి సారిగా జరుగుతున్న పుష్కరాలను కుంభమేళ తరహాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తామని**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. పుష్కరాల కోసం రూ.వంద కోట్లతో సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు** తెలం గాణ రాష్ట్ర దేవాదాయధర్మాదాయశాఖ ఆలయఅర్చక,ఉద్యో గులసంఘంసదస్సు సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులోని జోదాష్టి యన్ క్లబ్‌లో జనవరి 5వ తేదీన జరిగింది. ఈ కార్యక్రమా నికి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, పార్లమెం టరీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ ఫ్లోర్‌లీడర్, ముషీరా బాద్ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ**తెలంగాణాలో గోదావరి పుష్కరాలను ఆంధ్రాపాలకులు పట్టించుకోలేదని, ఆంధ్రా ప్రాంతంలో మాత్రం ఘనంగా నిర్వహించారని తెలిపారు.** జూన్‌లో జరుగనున్న గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని స్థాయిలో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఉత్తర భారతదేశంలో జరిగే కుంభమేళలాగా పుష్కరాలను నిర్వహించి, ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించే ఆలోచనలో సీఎం ఉన్నారని పేర్కొన్నా రు. తెలంగాణ అర్చకుల సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కార దిశగా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. **అన్ని ఆలయాలను దేవాదాయశాఖ పరిధి లోకి తీసుకోవాలని, ట్రెజరీల ద్వారా ఉద్యోగులకు అర్చకు లకు వేతనాలు చెల్లించాలని, ధూపదీప నైవేద్యాలకు ఆరువేల రూపాయలను చెల్లించాలని ఉద్యోగుల సంఘం నాయకులు మంత్రి విన్నవించారు.** ఈ కార్యక్రమంలో టీజేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆలయఅర్చక,ఉద్యోగులసంఘం అధ్యక్షుడు గంగూ భాను మూర్తి, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వరశర్మ, నిర్వాహక కార్యదర్శి శ్యాంప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

**-దోర్భల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్.**


## తొగుట క్షేత్రంలోమహాశివరాత్రి విశేషఅభిషేకములు

మహాశివరాత్రి ఫిబ్రరి 17 మంగళవారం రోజున ఉ॥ 9 గం॥నుండి మెదక్ జిల్లా తొగుట క్షేత్రంలో మాధవా నందస్వామివారి ఆశీ:పూర్వక పర్యవేక్షణలోరాత్రి 3 గంటల వరకు చంద్రమౌళీశ్వరస్వామి వారికి నిరంతర గోక్షీరాభిషే కాలు నిర్వహించనున్నట్లు స్వామి వారు తెలిపారు. లోకకళ్యా ణార్థం ఈ మహాభిషేకానికి భక్తులు తరలిరావాలని సూచిస్తూ స్వామివారు ఒక ప్రకటన చేసారు. కేవలం ఆవుపాలతో నిరంతర అభిషేకం నిర్వహించబడునని ఇట్టి కార్యక్రమానికి భక్తాదులు హాజరై తీర్థ ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

**సేకరణ:గుడి చంద్రశేఖర్, పెద్ద శంకరపేట**

తెలంగాణ వార్తలు

## గొల్లపూడికి "లోక్‌నాయక్" సాహిత్య పురస్కారం



**హైదరాబాద్:**లోక్‌నాయక్ ఫౌండేషన్ 1వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖనటుడు, సాహితీ వేత్త గొల్లపూడి మారుతీరావుకు **సాహిత్య పురస్కారం** ప్రధానం చేసారు. జనవరి 17న విశాఖట్నం, మద్దిల పాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గొల్లపూడి ని సత్కరించారు. ఫ్రాన్స్‌లో తెలుగు ఆచార్యులు డేనియల్ నిగర్స్, కెనడాలో బంజారా రెస్టారెంట్ల అధిపతి వీరెళ్ల రాజేశ్వరరావులకు జీవిత సాఫల్య పురస్కారం కూడా ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానిక ముఖ్యఅతిథిగా తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య హాజరయ్యారు. సభాధ్యక్షత సుప్రీంకోర్టున్యాయమూర్తి జస్టిస్ జాస్తి లమేశ్వర్ వహించారు. కార్యక్రమం లో కస్టమ్స్, ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ అధ్యక్షుడు జస్టిస్ జి.రఘురాం,ఏపీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపీలు కంభంపాటి, మత్తంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ధూప దీపం అర్చకులకు శుభవార్త



**తెలంగాణలోని 1800 దేవాలయాలలోఅర్చ కులుగా పనిచేస్తూ ఆలయాల్లో నిత్యం ధూప, దీప, నైవేద్యాలు సమర్పిస్తూ పూజలు నిర్వహిస్తు న్న అర్చకులకు తీపి వార్త.** జనవరి 9 తేదీన హన్మకొండ లో కాకతీయ డిగ్రి కళాశాల మైదానంలో జరిగిన అర్చక మహాసభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరై అర్చకులజీతాలను రూ. 6వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ సభకు అర్చక సంఘ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ అధ్యక్షత వహించారు. ఈ సభలో అర్చకుల సమస్యలు పరిష్కా రం చేస్తానని, రాబోయే మార్చి నుండి ధూప, దీపం నైవేద్యం అర్చకులకు 6000/- రూపాయల వేతనం చేస్తామని సభ్యుల హర్షాతిరేకాల మధ్య ప్రకటించారు

## పదికోట్లతో హైదరాబాద్‌లో బ్రాహ్మణ పరిషత్ భవనం

**- తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు**

హైదరాబాద్‌లో 10 కోట్ల రూపాయలతో **బ్రాహ్మణ పరిషత్** భవనాన్ని నిర్మాణం చేయిస్తానని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. ఈ సభను శ్రీమన్నారాయణ,ఇనజీయర్‌స్వామివారు మంగళా శాసనములు అందిం చారు. **"అర్చకస్య హరిసాక్షాత్ చరరూపీనసంశయ:"** అంటూ జియర్ స్వామి వారు తమ అనుగ్రహభాషణమును అందిస్తూ అన్యాక్రాంతమైన దేవాలయభూములను కాపాడాలని, అర్చకులు సంతోషంగా ఉన్ననాడు, సమాజంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ముఖ్యమంత్రి అన్నారు. ఫిబ్రవరిలో పెద్ద దేవాలయాలు అర్చక ఉద్యోగులకు తీపి కబురు అందిస్తా నన్నారు. ఈసభలో పార్లమెంట్ సభ్యులు కడియం శ్రీహరి, ఉపముఖ్యమంత్రి డా॥టి.రాజయ్య, శాశనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్, శంకర్‌నాయక్, బ్రాహ్మణ సంఘం నాయకులు జగన్‌మోహన్‌శర్మ, సత్యమోహన్,పవన్ కుమార్,భద్రకాళిప్రధానార్చకులు శేషగిరిశర్మ,చిలుకూరు బాలాజి ఆల యం అర్చకులు సౌందర్యరాజన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సతీష్‌శర్మ నిట్టూరి హాజరైనారు. **సేకరణ:గుడి చంద్రశేఖర్, పెద్ద శంకరపేట**

**ఆకలిగొన్నవారికి అన్నం పెట్టు, దిగంబరునికి వస్త్రాలు ఇవ్వు. ఇదే మతం అంటే - షిర్డి సాయిబాబా**

# మతం మారితే కులం ఉండదు

చెన్నై: ఒక మతంలో వెనుకబడిన అత్యంత వెనుకబడిన తరగతికి, **షెడ్యూల్ కులానికి చెందిన వ్యక్తి మతం మారితే అతనికి పాత మతంలో కులం వర్తించదని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది.** వెనుకబడిన తరగతికి చెంది, మతం మారిన ఓ మహిళ తనకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యన్ ఈ సంచలన తీర్పు వెలువరించారు. మతం మారినా తనకు వెనకబడిన తరగతి కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్న పిటీషనర్ వాదనతో న్యాయమూర్తి విభేదించారు. **"ఒక వ్యక్తికి వెనుకబడిన కులం అనేది పుట్టుకతో వస్తుందే తప్ప. అది సామాజిక హోదా కాదు మతం మారడం ద్వారా అంతకుముందున్న కుల ముద్ర నుంచి సదరు వ్యక్తి విముక్తుడవుతాడు"** అని న్యాయమూర్తి తెలిపారు. అలాగే **ఒక మతంలో అగ్ర కులంలో ఉన్న వ్యక్తి అకస్మాత్తుగా ఇస్లాంలోకి మారి, తనకూ వెనుకబడిన తరగతుల జాబితా లో అవకాశాలు ఇవ్వాలంటే కుదరదని కూడా న్యాయమూర్తి పేర్కొన్నారు.** దీనికి అనుమతిస్తే, వెనుకబడిన తరగతులు అన్న విధానానికి అర్థమే ఉండదని తెలిపారు. **ఒక హిందువు కుల భావనలేని క్రిస్టియన్‌గానో, మరో మతంలోకో మారి, తనకు పాత మతంలో కులం కొనసాగాలని కోరలేదని గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని కూడా న్యాయమూర్తి ఈ సందర్భంగా ఉటంకించారు. అలాగే మతం మారిన వారికి కులం లేదని 1952 లోనే మద్రాస్ హైకోర్టు ధర్మాసనం పేర్కొన్న విషయాన్ని కూడా న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.**

***ఉద్యోగం కోసం.....*** ప్రస్తుతం కేసుకు సంబంధించిన పిటీషనర్ ఎస్.యాస్మిన్ వెనుకబడిన తరగతికి చెందిన **క్రిస్టియన్ నాడార్ కుటుంబంలో జన్మించింది. ఈమె ఇస్లాం స్వీకరించి, ముస్లిం వ్యక్తిని వివాహం చేసుకుంది.** 2012లో గ్రూప్ – 4 ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుంది. అప్పటికే ఆమెకు 30 ఏళ్లు నిండాయి. అయితే రిజర్వేషన్ కేటగిరీ కింద వయసులో ఐదేళ్ల సడలింపు ఆధారంగా రాత పరీక్షల్లో ఉత్తీర్ణురాలైంది. కాగా, క్రిస్టియన్ నుంచి ఇస్లాం మతంలోకి మారినందున ఆమెను "ఇతర తరగతులు (ఓసి)" కేటగిరీలోకి మారుస్తామని, అందువల్ల **రిజర్వేషన్ వర్తించదని కౌన్సిలింగ్ అధికారులు స్పష్టం** చేసింది.

# పరమ పవిత్రం "రావి"

తెలుసుకుందాం!

ప్రకృతిలో ఉన్న వృక్షరాజాలలో రావి చెట్టు ఒకటి. ఈ చెట్టు ఏ ప్రదేశంలోనైనా చక్కగా పెరగగలగడమే కాదు, గోడల చీలికల్లో కూడా ఇది పెరుగుతూ ప్రత్యే కతను చాటుకొంటుంది. పద్మపురాణం రావిచెట్టును విష్ణు స్వరూపంగా తెలియ జేసింది. బ్రహ్మ వైవర్త పురాణంలో కూడా రావిచెట్టు ప్రస్తావన ఉంది. ఈ చెట్టు శ్రేష్టమయినదిగానూ, దేవతా వృక్షంగానూ, పురాణాలు రావిచెట్టును అశ్వర్థ వృక్షంగానూ, పరమ పవిత్రమైన దిగానూ చెప్తున్నాయి. గౌతమ బుద్ధునికి రావిచెట్టు కింద జ్ఞానో దయమైంది. కనుక రావిచెట్టును బోధివృక్షం అని కూడా పిలుస్తారు. రావిచెట్టు మొదట్లో విష్ణువు, బోదెలో కేశవుడు, కొమ్మలలో నారాయణుడు, ఆకుల్లో హరి, పండ్లలో అచ్యుతుడు ఉంటాడని పురాణాల ద్వారా తెలుస్తోంది. రావిచెట్టు నుంచి ప్రసరించే గాలి వాతావరణ కాలుష్యాన్ని పారద్రోలుతుంది. రావిచెట్టు మొదట్లో నీళ్ళు పోసి, చెట్టుకు ప్రదక్షణం చేసి నమస్కరించడం వల్ల భగ వంతుని సేవించిన పుణ్యం లభిస్తుంది. అయుష్షు పెరుగుతుంది. పాపాలన్నీ తొలగిపోతాయి. స్వర్గలోక ప్రాప్తి, మోక్షం కలుగుతుంది. రావిచెట్టు భగవంతుడే నెలవేకాక పితృదేవతల ఆవాసంగా కూడా పరిగణించబడుతోంది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు తన స్వరూపమే రావిచెట్టు అని చెప్పాడు. రావిచెట్టును శని పరిహారం చేసే వృక్షంగా కూడా నమ్ముతారు. ఆయుర్వేద వైద్యంలో రావిచెట్టుకు ప్రాధాన్యత ఉంది. రావిచెట్టు వృక్షం కింద యజ్ఞాలు, యాగాలు, హోమాలు, వ్రతాలు చేసినా, పురాణాలు చెప్పినా, విన్నా సత్ఫలితాలు లభిస్తా యని పురాణ గ్రంథాలు తెలుపుతున్నాయి. ఆధ్యాత్మిక పరంగా రావిచెట్టుకు ప్రాశస్త్యం ఉన్నట్లే, వైజ్ఞానిక పరంగా, వైద్య పరంగా కూడా వృక్షం ఎంతో ఉపయోగకరమని తెలుపబడింది. రావిచెట్టు నుంచి ప్రాణవాయువు అధికంగా లభిస్తుంది. **రావి చెట్టు సమీపంలో నివశించేవారికి ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబం లో ఆపదలు వచ్చినా, ఆర్థిక పరమయిన ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని తొలగించుకోవాలంటే రావి ఆకులను తోరణంగా తయారు చేసి ఇంటి ముఖద్వారానికి కట్టాలి. అవి ఎండిపోయిన తర్వాత వాటిని తీసేసి తిరిగి మరో తోరణం కట్టాలి. ఇలాగ తొమ్మిదిసార్లు చేసినట్లయితే సత్ఫలితం పొందవచ్చు.**



# ప్రధాన తపాల కార్యాలయాల్లో ప్రత్యేక దర్శనం టోకెన్ల జారీ

**తిరుపతి:** తిరుమల శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు జారీ ప్రక్రియ జనవరి 5వ తేదీ ప్రారంభమైంది. తిరుపతి ప్రధాన తపాల కార్యాలయంలో తితిదే కార్యనిర్వహణాధికారి సాంబశివరావు, తపాలాశాఖ ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ వీవీ సుధాకర్ వీటి జారీని లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 55 ప్రధాన తపాల కార్యాలయాలు, రెండు ఉపతపాలా కార్యాలయాల్లో **రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు తెలిపారు.** గ్రామీణ ప్రాంత ప్రజలకు శ్రీవారి దర్శనం అందుబాటులోకి తెచ్చేందుకు తపాలాకార్యాలయాలు ఎంతో ఉపకరిస్తాయని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. ఉభయ రాష్ట్రాల్లో కంప్యూటరీకరణ జరిగిన 2,350 తపాలాకార్యాలయాల్లో ప్రత్యేక దర్శనం టోకెన్లు అందుబాటులోకి తెచ్చేయుకు ప్రయత్నించాలని ఆయన తపాలా అధికారులను కోరారు. ఇంటర్నెట్ కేంద్రాల్లో భక్తుల నుంచి ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారనేఆరోపణలను తగ్గించడానికి అవకాశముంటుందని వివరించారు. తపాలాశాఖ ద్వారా తితిదేకి ఆశీర్వచనం పథకం ద్వారా నెలకు రూ.4 కోట్ల ఆదాయం సమకూరు తుందని సుధాకర్ చెప్పారు. అద్దెగదుల బుకింగ్, ఇతర సేవా టోకెన్ల జారీ అవకాశాన్నీ తపాలాశాఖకు కల్పించాలని తితిదే కార్యనిర్వహణధికారిని కోరారు.

వ్యక్తి సాధించే విజయం వెనుక మంత్ర దండం ఉండదు. కష్టపడి అంకిత భావంతో పనిచేయడమే – మోక్షగుండం విశ్వేశ్వరయ్య.

## గోత్రాలు

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| కులకర్ణి | ఋగ్వేదం | భరద్వాజ | లక్ష్మీనరసింహ, ఇస్లాపూర్, భవానిదేవి తులజాపూర్ | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | ముద్గల్ | భవానీమాత, తులజాపూర్, ఖండోబా ఆనందరూర్, నల్‌దర్గ దగ్గర | తులజాపూర్ ఉస్మానాబాద్ |
| కులకర్ణి | ఋగ్వేదం | శాండిల్య | భవానీమాత, తులజాపూర్, త్రయంబకేశ్వర్, నాశిక్ (10వ జ్యోతిర్లింగం) | తెలగావ్, దాందేర్, పూణె |
| కులకర్ణ | ఋగ్వేదం | విశ్వామిత్ర | డొంగరాయ్, కేడ్గావ్, బిరహడ్‌సిద్ధా, కవాతే అఖండ్ | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | భరద్వాజ | శాఖాంబరీదేవి, బాదమి, వేంకటేశ్వర, తిరుమల | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | భరద్వాజ | భవానీ, తులజాపూర్ | తెలియదు |
| కులకర్ణి | యజుర్వేదం | కశ్యప | యోగేశ్వరీదేవి, అంబేజొగాయ్ | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | అత్రి | దుర్గా/అంబ/హరినాయ్, భూషంగడ్ | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | అత్రి/ఆత్రేయ | తులజాభాయ్ భవాని/ఖండోబా, మయిలర్ | గోబుర్‌వాడి (కర్ణాటక), బీదర్ (కర్ణాటక) |
| కులకర్ణి | ఋగ్వేదం | గౌతమ మహర్షి | శాఖాంబరీదేవి, బాదమి | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | కశ్యప | యమాయ్, అవుంధ్ | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | కశ్యప | రేణుక, మహూర్, నాందెడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | జమదగ్ని | రేణుక, మహూర్, నందేడ్ జిల్లా మహారాష్ట్ర | తెలియదు |
| కులకర్ణి | యజుర్వేదం | వశిష్ట | సప్తశృంగి, వాణి (నాసిక్), హర్తాలా, జల్గావ్ జిల్లా | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | ముద్గల్య | రేణక (యల్లమ్మ) సౌదత్తి, కర్ణాటక | తెలియదు |
| కులకర్ణి | యజుర్వేదం | గార్గేయ | భవాని, తులజాపూర్ | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | తెలియదు | సప్తశృంగి, వాణి (నాశిక్) | తెలియదు |
| కులకర్ణి | యజుర్వేదం | గౌతమమహర్షి | తులజాపూర్ భవాని, ఖండోబా | తెలియదు |
| కులకర్ణి | ఋగ్వేదం | భరద్వాజ | తులజాపూర్ భవాని, ఖండోబా జజూరి | తెలియదు |
| కులకర్ణి | యజుర్వేదం | మాండవ్య | రేణుక, చాంద్‌వాడ, నాశిక్ జిల్లా, మహారాష్ట్ర, | మానేగావ్, ఔరంగాబాద్ జిల్లా, మహారాష్ట్ర |
| కుంబోజ్కర్ | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| కుర్హేకర్ | ఋగ్వేదం | భరద్వాజ | తెలియదు | తెలియదు |
| లాబే | తెలియదు | భరద్వాజ | లక్ష్మీదేవి, యవట్మల్ జిల్లా | నాగ్‌పూర్, మహారాష్ట్ర |
| లహాడె | తెలియదు | గౌతమ | తెలియదు | అహ్మద్‌నగర్ |
| లడ్డు | తెలియదు | వశిష్ట | రేణుక | పైతాన్ |
| లహన్కర్ | ఋగ్వేదం | భరద్వాజ | నరసింహ, పద్బాని జిల్లా | తెలియదు |
| లక్రస్ | ఋగ్వేదం | కశ్యప | భవాని, తులజాపూర్ | తెలియదు |
| లాలె | యజుర్వేదం | వత్స | తెలియదు | తెలియదు |
| లాసనే | యజుర్వేదం | భరద్వాజ | భవాని,తులజాపూర్, యమాయ్, రకేల్, ఖండోబా ఆనందూర్ | తెలియదు |
| లతుర్‌కర్ | ఋగ్వేదం | భరద్వాజ | శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుపతి, జెజూరి ఖండోబా, భవాని, తులజాపూర్ | లతూర్ |
| లౌల్కర్ | యజుర్వేదం | భరద్వాజ | మహాలక్ష్మీ జ్యోతిబా, కొల్హాపూర్‌లౌల్, | పండర్‌పూర్, సంగోలా, సోలాపూర్ జిల్లా, మహారాష్ట్ర |

(ఇంకావుంది)

నిన్ను నీవు తీర్చి దిద్దుకోవడంలోనే విద్య ప్రాధాన్యత ఇమిడి ఉంది - గాంధీజీ

ఆలోచించండి మహాశయా!



# బ్రాహ్మణుడికి బ్రతుకేది?



–ఓరుగంటి మల్లిక్.

బ్రాహ్మణుడు కులవృత్తికి గౌరవం ఇచ్చి, అభిమానంతో పనిచేయకపోవడం వల్లే అప్పటినుండి అన్యకులస్థులు ఆ వృత్తిని స్వీకరించడం మొదలెట్టారు. ఇది ఆఖరుకు **'భస్మాసుర హస్తలా"** తయారయ్యింది. దీనికితోడు ప్రభుత్వ పాలసీలు బ్రాహ్మణుడ్ని కులవృత్తి కూడా చేసుకొనేలా చేయలేకపోయాయి. తొలుత తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్చకత్వం అన్యులకు ఇవ్వడం. అన్నిటా రిజర్వేషన్‌తోపాటు తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్చకుల విషయంలో అవలంభించారు.

మన పూర్వీకులు ఎంతోశ్రద్ధతో వారసత్వంగా మనకు అప్పగించిన సాంప్రదాయాన్ని మనం విస్మరించాం. భక్తిశ్రద్ధలు, ఓ భరోసాతో తాము వంశపారంపర్యంగా అనుభవిస్తున్న అర్చకత్వం కోసం దేవస్థానాలకు తమ ఆస్థుల్ని వ్రాసి బజారునపడిన వారికి ప్రభుత్వం ఆసరా కల్పించలేకపోయింది. వీనికితోడు వారిపై కర్రపెత్తనంతో దేవాదాయశాఖ అధికారుల వేధింపులకు పలువురు బలవుతున్నారు. రాజశేఖరరెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ధూపదీప నైవేద్యపథకంలో బ్రాహ్మణేతరులు (ఎక్కువగా తెలంగాణా ప్రాంతంలో) తమ రాజకీయ పలుకుబడితో వారు ఆయా దేవాలయాలలో అర్చకులుగా చొరబడి ఆప్రభుత్వ పథకానికి తూట్లు పొడిచారు. దానిపై శ్రర్ధ పెట్టిన అధికారి లేదు. ప్రజాప్రతినిధీ లేదు.

ఒకప్పుడు బ్రాహ్మణుడికీ అన్నిరంగాల్లో పెద్దపీట వేసేవారు. ఎందుకంటే అన్ని రంగాల్లో వారు కష్టించి మెదడుకు పదునుపెట్టి పనిచేసి వెయ్యిమందిలోనైనా బ్రాహ్మణుడ్ని గుర్తించి సముచిత గౌరవమిచ్చేవారు. కులవృత్తితో కడుపునిండక చాలా మంది ఉద్యోగాన్వేషణలో సఫలీకృతులయ్యారు. ఇది వెనుకటి కాలం. బ్యాంకుల్లో,యల్.ఐ.సి.లో,జూడీషియల్‌శాఖల్లోపాత్రికేయవృత్తిలో, సంపాదకులుగాను,ఉపాధ్యాయ రంగంలో ఇలా ఒకటేమిటి అన్నిరంగాల్లో అగ్రగణ్యుడిగా మెలిగారు. తరువాతి కాలంలో ఏఫీల్డులోనూ మనవారికోసం వెతుక్కునేస్థితి ఏర్పడింది. ఒక్కోక్క ప్రభుత్వ కార్యాలయంలో ఒకప్పుడు పదిమందిలో ఎనిమిది మంది బ్రాహ్మణులు ఉండేవారు. నేడు ఒక్కోక్క కార్యాలయంలో ఒకరో లేక ఇద్దరో వుంటున్నారు. ఒక్కోక్క కార్యాలయాలలో అసలు బ్రాహ్మణులు పనిచేయని ప్రభుత్వ కార్యాలయాలు అనేకం అయ్యాయి. ఇక ప్రైవేట్ సెక్టార్‌లో స్కిల్ చూపగలపోస్టులో బ్రాహ్మణుడ్ని అత్యవసరమై వినియోగించుకున్నారు తప్ప,మిగతా సిబ్బంది అంతా సంస్ధ యాజమాన్యంకు చెందిన సామాజికవర్గం వారికే ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారు.

సంఘంలో ప్రతిరంగం నుండి బ్రాహ్మణుడికి పోటీ వస్తుంది. అవకాశాలు అన్యులే తన్నుకు పోతున్నారు. మన వారు ఉన్నతస్థాయిలో ఉన్నా చేయందించే సహకారం లేకపోవడంతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. దివంగిత ప్రధాని పి.వి.నరసింహారావు ధర్మమా అని సాఫ్టవేర్ రంగంలో మనవారికి అవకాశాలువచ్చి, ఒక ఉన్నత స్థాయిలో జీవించగలుగుతున్నారు. అయితే ఇటీవల కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలు స్కిల్‌ను ప్రక్కనపెట్టి పలుకుబడితో అన్యులు ఉద్యోగాలు పొందడంతో స్కిల్ ఉన్న బ్రాహ్మణులు నిరాసక్తులవుతున్నారు.

అగ్రవర్ణాలకు చెందిన బ్రాహ్మణులు నేడు అణగారిన వర్ణాలవారిగా ఉండిపోతున్నారు. బ్రాహ్మణుల బ్రతుకుకు ఆసరాగా ప్రభుత్వమే నిలవాలి.

**1.** జాతీయస్థాయిలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జాతీయ బడ్జెట్‌లో కనీసం 5శాతం నిధులు కేటాయించాలి. ప్రతిరాష్ట్రంలో వారి వారి బడ్జెట్‌లో జనాభాప్రాతికతిన నిధులు కేటాయించి,ఉపాధికి సబ్జిడీ రుణాలివ్వాల్ని.

**2.** జనాభా ప్రాతిపదికగా ప్రతి రాష్ట్రంలోనూ కొన్ని కార్పోరేషన్లలోను,నామినేటెడ్ పదవుల్లో బ్రాహ్మణులకూ రిజర్వేషన్ కల్పించాలి.

**3.** అర్చకత్వంలో బ్రాహ్మణుడికి తప్ప మరేఇతర కులస్థులకు అవకాశం ఇవ్వకూడదు.

**4.** అర్చకులకు దేవాదాయ స్థాయినిబట్టి ఆయా అర్చకులకు జీతపు స్కేళ్ళు ఏర్పాటు చేయాలి.

**5.** ప్రతి దేవాలయంలో తప్పనిసరిగా ఒక బ్రాహ్మణుడ్ని ధర్మకర్తలి మండలి సభ్యునిగా నియమించాలి.

**6.** ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం ఇచ్చేందుకు వారి **మేధస్సుకు పరిక్ష పెట్టి వారికే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి.** రిజర్వేషన్లను **ముఖ్యంగా వైద్యం,ఇంజనీరింగ్ ప్రాధాన్యత శాఖల్లో ఉన్నత స్థాయిల్లో అమలుపర్చకూడదు.** రిజర్వేషన్ల విధానం అమలు పర్చడం తప్పదన్న పరిస్థితుల్లో **ఉన్నతస్థాయి ప్రమోషన్లకు పరీక్షలు నిర్వహించి ఎక్కువ మార్కులు సాధించినవారికే ఉన్నతస్థాయి ప్రమోషన్లు ఇవ్వాలి.**

---

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేకాభిషేకాలు

మెదక్ జిల్లా తొగుట మండలం రాంపురంలోని మదనానంద సరస్వతి పీఠంలో జనవరి 2వతేదీన వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా మాధవానంద సరస్వతీస్వామి ఆశీ:పూర్వక పర్యవేక్షణలోన 2000 మంది భక్తుల సమక్షంలోన ఆలయంలో చంద్రమౌళీశ్వర స్వామి వారికి 10008 (ఒక వెయ్యి ఎనిమిది కిలోల) పెరుగుతో మహాధధి అభిషేకం నిర్వహించారు. లోకకళ్యాణార్థం ఆలయంలో నిర్వహించిన ఈ అభిషేకరములో విశేషముగా పూజాధికాలు నిర్వహించారు. స్వామివారు నారాయణ స్మరణపూర్వక శుభాశీస్సులు భక్తులకు అందించారు. ముక్కోటి ఏకాదశి వైశిష్ట్యాన్ని వివరింఆచరు. తదుపరి అన్నదానం నిర్వహించారు. **(గుడి చంద్రశేఖర్)**

మన వేదాంతం స్వేచ్ఛకు ప్రతీక, కాని లౌకిక చట్టాలకు బానిస కాదు – స్వామి వివేకానంద



# బ్రాహ్మలు చేసిన పాపం ఏమిటి?



చరిత్రలో హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, మారణహోమాలు సాగించినవారిని ఆధునిక భారతం గతం గత: అనుకుని క్షమించి వదిలివేసింది అంతకుమించి, మన సంస్కృతిక వారసత్వ సంపదను, జ్ఞానసంపదను పంచిపెట్టిన విశ్వవిద్యాలయాలను, సమున్నతమైన చారిత్రక కట్టడాలనూ ధ్వంసం చేసిన వారికి విలాసవంతమైన జీవితాన్ననుభవించేందుకు కావలసిన వసతులు సమకూరుతున్నాయి. కాని... **ధర్మ పరిరక్షణకు, సమాజ సంక్షేమానికి కట్టుబడిన బ్రాహ్మణులు మాత్రం ఆధునిక భారతావనిలో పీడనకు గురవుతూనే ఉన్నారు.**

గత రెండు శతాబ్దాలుగా ఈ విధమైన బ్రాహ్మణ వ్యతిరేకత సమాజంలో వేళ్లూనుకుపోయింది. ఇతరులెవరికీ విద్యా బుద్ధులు నేర్చుకునే అవకాశాన్ని బ్రాహ్మణులు ఇవ్వలేదనేది వారు చేసే వితండవాదం సమాజంలో తమదే ఉన్నస్థానమని చాటుకునేందుకే బ్రాహ్మణులు హిందూ ధర్మశాస్త్రాలను స్వయంగా రూపొందించుకున్నారని, సమాజంలో తలెత్తిన వైపరీత్యాలకు ఈధోరణే కారణమైందనేది చాలామంది మేధావుల అభిప్రాయం కూడా. అయితే **ఈ రకమైన వాదనల్లో హేతుబద్ధతగాని, వాటికి చారిత్రిక ఆధారాలుగానీ లేవు. ఒక అబద్దాన్ని పదే పదే చెబితే అదే నిజమవుతుందనే నానుడికి ఇలాంటి వాదనలు అద్దం పడతాయి.**

***బ్రాహ్మణులు ఎప్పుడూ పేదలే***. సమైక్య భారతావనికోసం చంద్రగుప్త మౌర్యుడికి **చాణక్యుడు సహకరించాడు**, చంద్రగుప్తుడు చక్రవర్తి అయ్యాక చాణక్యుడి కాళ్ళపై పడి రాజగురువుగా కొనసాగుతూ తన ఆస్థానంలోనే ఉండిపొమ్మని వేడుకున్నాడు. అప్పుడు చాణుక్యుడు **"నేను బ్రాహ్మణుడిని. పిల్లలకు విద్యాబుద్దులు గరపడం నా ధర్మం. వారు బిక్షమెత్తుకుని తెచ్చిందే నాకు జీవనాధారం. కాబట్టి నేను నా గ్రామానికి వెళ్లిపోవడమే ధర్మం"** అని జవాబిచ్చాడు.**పురాణాల్లో గాని చరిత్రలోగాని ధనవంతులైన బ్రాహ్మణులు ఉన్న ఉదంతాన్ని ఒక్కటైనా చెప్పగలరా?** కృష్ణ భగవానుడు జీవితగాధలో సుధాముడి (కుచేలుని)కి ప్రత్యేక స్థానం ఉంది. సుధాముడు పేద బ్రాహ్మణుడు కాగా కృష్ణుడు యాదవుడు. **ప్రస్తుతం యాదవులు ఇతర వెనుకబడిన కులాల (ఒబిసి) జాబితాలో ఉన్నారన్నది గమనార్హం. బ్రాహ్మణులు అహంభావానికి ప్రతీకలే అయితే తమకంటే తక్కువ కులాలలకు చెందిన వాళ్ళని వారెందుకు పూజిస్తారు? భోళా శంకరుణ్నే తీసుకొండి ఆయన కిరాతుడని పురాణాలు చెబుతున్నాయి. ఆ జాతులు ఇప్పుడు ఎస్టీలుగా కొనసాగుతున్నారు.**

**మతపరమైన ఆచారాల నిర్వహణ బాధ్యతలు చేపట్టే పౌరోహిత్యం -బ్రాహ్మణుల సాంప్రదాయకమైన వృత్తి. భూస్వాములు (బ్రాహ్మణేతరులు) ఇచ్చే భిక్షతో వారు జీవితం గడిపేవారు. బ్రాహ్మణుల్లోనే మరో శాఖకు చెందినవారు వేతనమేమీ లేకుండానే ఆచార్యులు (ఉపాధ్యాయులు)గా కొనసాగేవారు. మరి ఇవే సమాజంలో అత్యున్నతమైన పదవులా? వాస్తవానికి దళితును అణగదొక్కింది భూస్వాములే తప్ప బ్రాహ్మణులు కారు. ఓబిసీలు సైతం దళితులను అణగదొక్కినవారే. కానీ నింద పడింది మాత్రం బ్రాహ్మణులపైన. బ్రాహ్మణుల్లో పౌరోహిత్యం చేసేవారు 20 శాతానికి మించరన్న నిజం ఎంతమందికి తెలుసు?**

**చదువుకోవద్దని బ్రాహ్మణులు ఎవరినీ ఆదేశించలేదే? ఆ మాటకొస్తే జ్ఞాన సముపార్జనే వారి ఆశయం. ఇదే వారిని శక్తి మంతుల్ని చేసింది. ఇతరులు అసూయ చెందడానికీ ఇదే కారణం. ఇందులో తప్పెవరిది? చదువు సంధ్యలనేవి బ్రాహ్మణులకు మాత్రమే పరిమితమైనవైతే, వాల్మీకి మహర్షి రామాయణాన్ని ఎలా రాయగలిగాడు? తిరువళ్లువార్ తిరుక్కురళ్ ఎలా లిఖించగలిగాడు? ఇతర కులాలకు చెందిన ఎందరో సాధుసంతులు భక్తి పరమైన రచనలెన్నో చేశారుకదా? మహా భారతాన్ని రాసిన వేద వ్యాసుడు ఒక మత్స్య కన్యను జన్మించినవాడు కాదా? వశిష్టుడు,వాల్మీకి,కృష్ణుడు,రాముడు,బుద్ధుడు,మహావీరుడు,తులసీదాసు, కబీర్, వివేకానంద.**

**మిగతా ప్రక్క పేజీలో . . .**


## శ్రీ అనతంపద్మనాభా టూర్స్ & ట్రావెల్స్ ఉత్తరభారత (కాశి,బదరి) యాత్ర

### తేదీ 1-5-2015 నుండి 27-5-2015 వరకు 5-6-2015 నుండి 31-6-2015 వరకు

ప్రతి నిత్యం దేవతార్చన, మడితో తీర్థ ప్రసాదము, 2 టీ/కాఫీ, రాత్రి ఉపాహారము, వసతి సౌకర్యము, బస్సు, రైలు, యాత్రికుల లగేజి కూలి చార్జీలు కలిపి.

***యాత్రాస్థలములు:*** పూరిజగన్నాథ్, కోణార్క్, సాక్షిగోపాల్, భువనేశ్వర్, గయ, కాశి, అలహాబాద్ (ప్రయాగ), అయోధ్య, నైమిశారణ్యము, హరిద్వార్, ఋషికేష్, ఢిల్లీ, ఆగ్రా, మధురా, బృందావన్, అజ్మీర్, పుష్కర్, మాతృగయా, సోమనాథ, ద్వారకా, బేడిద్వారకా, నాగనాథ్, అహ్మదాబాద్ మొ॥ **సీటు ఒక్కింటికి చార్జీ రూ.17,700/-**

**సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ బెర్తు రిజర్వు చేయించుకోగలరు.** కేదార్‌నాథ్ వెళ్ళుటకు ఏర్పాటు చేయబడును. వాటి చార్జీలు అదనం. ***వ్యవస్థాపకులు:-*** డి.విజయేంద్ర చార్య, **ప్లాట్‌నెం.12, రోడ్‌నెం.4, ఆనంద్‌నగర్, బండ్లగూడ,** నాగోల్, హైదరాబాద్, సెల్:**09440702447, 9866305191**

***సూచన:*** **నేపాల్(ముక్తినాథ్), వైష్ణవీదేవి యాత్ర ఎప్రిల్ 9 నుండి 15 రోజుల యాత్ర కలదు. సీటు ఒక్కింటికి చార్జీ రూ.13,500/-**

28వ పేజీ తరువాయి . .

వీరంతా బ్రాహ్మణేతరులే, వీరు చేసిన బోధనలను మనమంతా శిరోధార్యంగా భావించడం లేదా? అలాంటప్పుడు ఇతరులు విద్యార్జన చేసేందుకు బ్రాహ్మణులు అంగీకరించేవారు కారన్న వాదనకు హేతువెక్కడ? మనుస్మృతిని రచించిన మనువు బ్రాహ్మణుడు కాదే! ఆయన ఓ క్షత్రియుడు, కుల వ్యవస్థను వివరించి చెప్పిన భగవద్గీతను రచించినది వ్యాసుడు. **ప్రాచీన గ్రంథాలన్నీ బ్రాహ్మణులకే ఉన్నత స్థానమిచ్చాయి.** అందుకు కారణం వారు ధర్మాన్నీ, విలువలనూ పాటించడమే.



అరేబియానుంచి వచ్చిన ఆక్రమణదారులు బ్రాహ్మణుల తలలు నరికారు. గోవాను దురాక్రమించిన పోర్చుగీసువారు బ్రాహ్మణులను శిలువ వేశారు. బ్రిటిష్ మిషనరీలు అనేక వేధింపులకు గురిచేశాయి. ఇప్పుడు సోదర సమానులైన స్వదేశీయులే వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎవరైనా తిరగబడ్డారా? వారణాసి, గంగాఘాట్, హరిద్వార్ ప్రాంతాల్లో నివసించే **1,50,000** మంది బ్రాహ్మణులను ఔరంగజేబు ఊచకోత కోశాడు. పదిమైళ్ళ దూరం నుంచి చూస్తే కూడా కనపడే విధంగా వారి తలలను తెగ్గొట్టి గుట్టగా పోశాడు. ఇస్లాం మతం స్వీకరించనందుకు ఔరంగజేబు బ్రాహ్మణుల తలలు తెగనరికి, వారి జంధ్యాలను తెంచి వాటిని ఒక చోట చేర్చి నిప్పంటించి చలి కాచుకున్నాడు. కొంకణ్–గోవా ప్రాంతంలో మతం మారేందుకు నిరాకరించినందు పోర్చుగీసు దురాక్రమణదారులు లక్షలాది కొంకణ్ బ్రాహ్మణుల్ని ఊచకోత కోశారు. ఒక్క బ్రాహ్మణుడైనా తిరగబడి పోర్చుగీసు వారిని చంపిన దృష్టాంతముందా? (భారత్‌కు పోర్చుగీసు వచ్చినప్పుడు సెయింట్ జేవియర్, పోర్చుగీస్ రాజుకు ఓ ఉత్తరం రాశాడు. దాని సారాంశమేమిటంటే.., **"ఇక్కడ బ్రాహ్మణులెవరూ లేకపోతే అందర్నీ సునాయాసంగా మన మతంలోకి మార్చేయవచ్చు"** అని), సెయింట్ జేవియర్ బ్రాహ్మణులను విపరీతంగా ద్వేషించేవాడు. **జేవియర్ వేదింపులు భరించలేక వేలాది మంది బ్రాహ్మణులు సర్వస్వం వదులుకుని కట్టుబట్టలతో గోవాను వదిలి వెళ్లిపోయారు.**

కాశ్మీర, గాంధార దేశాల్లో (ఇప్పటి ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ దేశాల్లోని భాగాలు), సారస్వత బ్రాహ్మణులను విదేశీ ఆక్రమణదారులు ఊచకోత కోశారు. ఇప్పుడు ఈ ప్రాంతాల్లో సారస్వత బ్రాహ్మలు మచ్చుకైనా కనిపించరు. ఇంతలా మారణహోమం జరుగుతున్నప్పుడు ఏ ఒక్క సారస్వత బ్రాహ్మడైనా తిరగపడిన దాఖలాలు ఉన్నాయా?

**(పాకిస్తానీ మిలిటెంట్ల దురాగతాలకు తాళలేక కాశ్మీరీ పండిట్లు తమ స్వస్థలాలను వదిలి వెళ్లిపోయారు. ఉగ్రవాదులు చేపట్టిన కాశ్మీరీ లోయ "ప్రక్షాళన" కార్యక్రమానికి తాళలేక కాశ్మీరీ పండిట్లు విలువైన తమ ఆస్తిపాస్తులనే కాదు.. ప్రాణాలనూ కోల్పోయారు. ఐదు లక్షలమందికి పైగా పండిట్లు కాశ్మీర్ లోయను వదలిపెట్టి వలసపోయారు. వీరిలో 50 వేలమందికి పైగా ఇప్పటికీ శరణార్థి శిబిరాల్లోనే కాలం గడుపుతున్నారు.** కాశ్మీరీ పండిట్లు ఇంత పీడనకూ, వేదనకూ గురైనా ఎన్నడైనా తిరగపడిన ఉదంతాలు ఉన్నాయా?)

భారత్‌పైకి అరబ్బుదేశం నుంచి దండెత్తి వచ్చిన మహమ్మద్ బిన్ ఖాసీం బ్రాహ్మణులంతా సున్తీ చేయించుకోవాలని షరతు విధించారట. వారు నిరాకరించినందుకు పదిహేడేళ్ల వయసు పైబడిన బ్రాహ్మణులకు మరణశిక్ష విధించేవాడట. ముస్లిం చరిత్రకారులను ఉటంకిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చెప్పిన వాస్తవమిది. **భారత్‌పై దండయాత్రలు జరిగిన సమయాల్లోనే, మొఘలుల కాలంలోనూ వందలు, వేల మంది బ్రాహ్మణులు ఊచకోతకు గురయ్యారు.** కానీ.. బ్రాహ్మణులు తిరగబడిన ఉదంతాలు ఒక్కటీ కనబడవు.

19వ శతాబ్దం తొలినాళ్లలో ఓ దీపావళి రోజున టిప్పు సుల్తాన్ సైన్యం మేల్కోటే ఆప్రాంతంపైకి దండెత్తివచ్చిన 800 మందిని ఊచకోత కోసింది. **మృతుల్లో అత్యధికులు మాండ్యం అయ్యంగార్లే. సంస్కృతంలో ప్రవీణులు వారు.** (ఇప్పటికీ మేల్కోటేలు దీపావళి పండుగ జరుపుకోరు.) **వారణాసిలో రిక్షా తొక్కేవారు చాలామంది బ్రాహ్మణులనే విషయం ఎంత మందికి తెలుసు? ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో కూలీలుగా పనిచేస్తున్నారనే సంగతి తెలిస్తే చాలా మందికి ఆశ్చర్యం కలుగుతుంది. కాని ఇది నిజం. న్యూఢిల్లీలోని పటేల్‌నగర్‌లో నివసించే రిక్షా కార్మికుల్లో 50 శాతం మంది బ్రాహ్మణులే. ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్లలో పనిచేసేవారు, వంటవాళ్లు 75 శాతం మంది బ్రాహ్మణులే.** మన దేశంలో **60 శాతం మంది బ్రాహ్మణులు పేదరికంలో మగ్గుతున్నారు. వేలాది బ్రాహ్మణుల పిల్లలు ఉద్యోగాల వేటలో అమెరికాకు వలసపోతున్నారు. అక్కడ సైంటిస్టులుగా, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడుతున్నారు. మన దేశంలో నిపుణుల కొరత ఉన్నప్పుడు ప్రభుత్వాలు** y ] >T] +º m+<$W€ý ë +# &ƒ ýñ$Ÿ గత కాలపు బ్రాహ్మణ సమాజం మొత్తం బ్రాహ్మణులందరికీ అంటగట్టడం సబబేనా?

**సమాజానికి బ్రాహ్మణులు చేసిన మేలును. ఈ ప్రపంచం ఏనాడో మరచిపోయింది.** బ్రాహ్మణులు కేవలం వేదాలు, గణిత, ఖగోళ శాస్త్రాల అధ్యయనానికి మాత్రమే పరిమితం కాలేదు. **ఆయుర్వేద, ప్రాణాయామ, కామసూత్ర, యోగ, నాట్య శాస్త్రాలను అభివృద్ధి చేసి మానవాళికి అందించిన ఘనత నిస్సందేహంగా వారిదే.** బ్రాహ్మణులు స్వార్థపరులే అయితే, విలువైన ఈ శాస్త్రాలన్నిటి మీద హక్కు తమదే అని చాటుకునేవారు. అతి ప్రాచీనమైన శాస్త్రాలపై తమ పేర్లు లిఖించుకుని ఉండేవారు. **"లోకాస్సమస్తా సుఖినోభవన్తు" అనే ఒకే ఒక్క ఆశయంతో మానవాళి సంక్షేమం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. అందుకు ప్రతిఫలంగా బ్రాహ్మణుల్ని శిలువ పైకి ఎక్కించేందుకు ఈ లోకం ప్రయత్నిస్తోంది. ఎంత విచారకరం!**

**– ఉదయ్‌లాల్ సాయి,**
ఆంధ్రభూమి
జనవరి 18
దినపత్రిక
సౌజన్యంతో . . .


సాయిసన్నిధి
బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
వార్షిక చందా రూ.200/-
వివరాలకు:-9912417906


స్పందన కోల్పోయిన హృదయాన్ని మించిన జైలు లేదు.

# సుప్రభాత సేవలు గైకొనుమయ్యా ! మల్లయ్యా!!

- పేటేటి రత్నం



సుప్రభాత సేవలు గైకొనుమయ్యా
మహాదేవ శంభో మమ్ముద్ధరించవయ్యా
శ్రీగిరి క్షేత్రాన జ్యోతిర్లింగనివై
వెలసిన మహాదేవ మల్లినాథ మేలుకో ॥సుప్రభాత॥

ఆనంద కెరటాల ఎగరెగిరి గంగమ్మ
నీదు సేలు చేయ నిను అభిషేకించగా
శిరమున చేరి నీ అందము తిలకిఓచగా
చిరు సిగ్గులతో సింగారివేచెనయ్యా ॥సుప్రభాత॥

అమ్మ భ్రమరాంబిక అందాలు తిలకించుచు
అంబ నిను చేరెనరయ్యా నిను సేవించగా
జగతి అందాల కర్దం సౌందర్యలహరి నంటు
అల్లంత దూరాన నిలిచెనయ్యా మేలుకో ॥సుప్రభాత॥

అది యెట్లు సాధ్యమయ్యేనో అంత కోరిక ఏల కట్టెనో
ఆహరి శ్రీహరి ఒక వంక అతివ అయ్యె
యిరు రూపుల కానవచ్చె కామారి వినరో
నీదు లీలలు అపారం, విటలాక్ష మేలుకో ॥సుప్రభాత॥

జగత్రయ స్వామి మేలుకో జగస్సాక్షి మేలుకో
జగమేలు తండ్రి మేలుకో జగదీశ మేలుకో
నీదు పుత్రుడు సాక్షి గణపతి సేవించగా
వచ్చెనయ్యా భక్తుల రాకలు వ్రాయుచుండె ॥సుప్రభాత॥

పంచముఖ దేవర ప్రనపంచనాథ మేలుకో
పశుపతి మేలుకో పరమశివా మేలుకో
షణ్ముఖ స్కందుడు నీదు పుత్రుడు
నీదు ఘనతను చాటుచు సేవించ వచ్చె మేలుకో ॥సుప్రభాత॥

అల్లంత దూరాన ఆ అమ్మ సిరి వచ్చె
పతి ప్రేమ వరమిచ్చి బ్రోచినావట ఆమెను
అదిగదిగో మేలుకో విద్యమాత నీ నామం
జిహ్వనందు దాల్చి సేవించ వచ్చె మేలుకో ॥సుప్రభాత॥

బ్రహ్మ విష్ణు లిరువురు వచ్చిరయ్యా మేలుకో
జ్వాలస్తంభ రూపుడ వంటు చూచిరంట వారు
బ్రహ్మాండ లింగడి వంట అద్భుతుడా వినరో
అభిషేకించగా వారిరువురొచ్చిరిరిగో ॥సుప్రభాత॥

పేటేటి రత్నను సంకీర్తనాచార్యుడ
నీదు సంకీర్తనలు ఆలపించ వచ్చితినయ్యా
మానవ జన్మయిది జీవితం కల్పన
కుమారుడ నేనయ్యా నా తండ్రి మేలుకో ॥సుప్రభాత॥



## తల్లికి మించిన మేలు చేసే గోమాత !



ప్రపంచంలో ఆక్సిజన్ పీల్చుకొని ఆక్సిజన్ వదిలే ఏకైక ప్రాణి మన గోవు, ఇంకొ అద్భుతమైన విషయం తెలుసా? **మనం తల్లిగా భావించే ఈ గోవుతో రోజు కొన్ని క్షణాలు వాటికి మేత పెట్టడం, వాటితో పాటు కొంత సమయం గడపటం వల్ల, మన శరీరంలో ఉన్న అనారోగ్యాన్ని, ఆ గోవు ముక్కులో, వున్న ఒక గ్రంధి ద్వారా గ్రహిస్తుంది.** తరువాత మేతకు వెళ్ళినప్పుడు మన రోగ నివారణకు కావలసిన మూలికలను, గడ్డిని తిని అందుకు తగిన విధంగా పాలు ఇస్తుంది. ఆపాలు తాగడం వల్ల మన వ్యాధి నయం అవుతుంది. ఇది మహా అద్భుతం. అందుకే **ప్రతి ఒక్క ఇంట్లో ఒక గోవు ఉంటే దైవం మన వెంటే ఉన్నట్లు మన పురాణాలలో చెప్పారు.**

**విద్యా,ఉద్యోగ సమాచారం**

**ఉద్యోగ సమాచారమంతా మొబైల్ నెంబర్‌కే!(తెలంగాణా నిరుద్యోగులకు శుభవార్త)**

**పో**టీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు చదువులపైనే దృష్టి సారించి, దరఖాస్తుల దాఖలు తదితరాలపై ఎక్కువ కష్టపడకుండా వీలైనంత వెసులుబాటు కల్పించేందుకు**టీఎస్పీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది.** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ టీఎస్పీఎస్సీ ప్రత్యేక పోర్టల్‌ను రూపొందిస్తోంది. అభ్యర్థి పనిని సులభం చేయటం లక్ష్యంగా ఈ పోర్టల్‌ను తయారు చేస్తున్నారు. వివిధ ఉద్యోగాల ప్రణాళిక సిద్ధమై ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేలోపు ఈ ముందస్తు కసరత్తులన్నీ పూర్తి చేసుకొని ఉండాలని టీఎస్పీఎస్సీ భావిస్తోంది. ఈ దిశగా వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపి ఏర్పాటు చేయటానికి కసరత్తు మొదలు పెట్టింది.

**ఎవరైనా ఒక్కసారి తమసమాచారాన్ని పోర్టల్‌లో నమోదు చేసుకుంటే చాలు.. ఉద్యోగ ప్రకటన సమాచారం నేరుగా వారి మొబైల్‌నెంబర్ (చరవాణి)కి సంక్షిప్త సందేశ (ఎస్ఎంఎస్) రూపంలో అందుతుంది.**

**ఎవరైనా నిరుద్యోగ అభ్యర్థులు టీఎస్పీఎస్సీ ఏర్పాటు చేసే వెబ్ పోర్టల్‌లో నిర్దేశిత రూపంలో తమ వ్యక్తిగత,విద్యా సమాచారాన్ని అప్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తారు.**

**వెబ్‌సైట్‌లో సమాచారాన్ని అందించిన వెంటనే వారికి కోడ్, పాస్‌వర్డ్ వస్తాయి. దానిద్వారా ఎప్పుడు కావలంటే అప్పుడు తమ సమాచారాన్ని అప్‌డేట్ చేసి మార్చుకోవచ్చు.**

ఒకటికంటే ఎక్కువ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాంటే ప్రతిదానికి విడివిడిగా దరఖాస్తును నింపాల్సిన అవసరం లేదు. ఒక్క పరీక్ష రుసుం మాత్రమే చెల్లించి, అప్పటికే నమోదు చేసిన తమ సమాచారాన్ని వాడుకోవచ్చు. వీటితోపాటూ వీలైతే ఆధార్ నంబర్‌ను అనుసంధానించే అవకాశాలను పరిశీలిస్తున్నారు.

**సర్వేఆఫ్ ఇండియాలో 118 టోపో ట్రైయినీలు**

**భా**రతప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ పరిధిలోని సర్వే ఆఫ్ ఇండియా టోపో ట్రెయినీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఖాళీల సంఖ్య 118.

**ఏరియా వారీగా ఖాళీల వివరాలు:** డెహ్రాడూన్ (జియోడెటిక్ అండ్ రిసెర్చ్ బ్రాంచ్)-4 పోస్టులు, డెహ్రాడూన్ (డిజిటల్ మ్యాపింగ్ సెంటర్)-6 పోస్టులు, హైదరాబాద్ (జీఐఎస్ అండ్ రిమోట్ సెన్సింగ్)-3, తిరువనంతపురం (కేరళ అండ్ లక్షద్వీపుల జియో స్పెషల్ డెటా సెంటర్)-1, బెంగళూరు (కర్ణాటక జియో స్పెషల్ డెటా సెంటర్)-15 పోస్టులు, హైదరాబాద్ (ఏపీ జియో స్పెషల్ డేటా సెంటర్)-14 పోస్టులు, జమ్మూకాశ్మీర్ (జె అండ్ కె స్పెషల్ డేటా సెంటర్)-2, చండీగడ్ (హెచ్‌పీ జియో స్పెషల్ డేటా సెంటర్)-3, చండీగడ్ (పంజాబ్, హర్యాన, చండీగడ్ జియో స్పెషల్ డెటా సెంటర్)-3, జైపూర్ 11, భువనేశ్వర్ 12, రాంచీ 10, జైపూర్ (ఎంపి)-11, తదితర సెంటర్లలో ఖాళీలు ఉన్నాయి.

**అర్హతలు:** కనీసం 45 శాతం మార్కులతో బీఎస్సీ (మ్యాథ్స్) ఉత్తీర్ణత

**వయస్సు:** 18-27 ఏళ్ళ మధ్య ఉండాలి

**ఎంపిక:**రాతపరీక్ష ద్వారా, రాత పరీక్షలో మ్యాథ్స్, ఇంగ్లిష్ జనరల్‌నాలెడ్జ్ (సైన్స్ ప్రధానంగా)పై ప్రశ్నలు ఉంటాయి

**ధరఖాస్తు:** నిర్ణీత నమూనాలో

**చివరి తేదీ:** ఫిబ్రవరీ 21, 2015

ధరఖాస్తులను సంబంధిత డైరెక్టరేట్‌లో ధాఖలు చేయాలి. **పూర్తి వివరాలకు** www.surveyofindia.gov.in చూడవచ్చు

**సెయిల్ - బర్న్‌పూర్ రిక్రూట్‌మెంట్**

స్టీల్ అధారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్), ఇస్కో స్టీల్ ప్లాంట్, బర్న్‌పూర్‌లో అపరేటర్ కమ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థులు నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

**మొత్తం ఖాళీలు:**219,**ఖాళీల వివరాలు:**

మెటలార్జీ-46, మెకానికల్-107, కెమికల్-10, ఎలక్ట్రికల్-56,

**వయోపరిమితి:** గరిష్టంగా ఎస్సీ, ఎస్టీ-33, ఓబీసీ-31, జనరల్ కేటగిరీ-28,**విద్యార్హత:** సంబంధిత విభాగాల్లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఉండాలి,**ఎంపిక ప్రక్రియ:** రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

**దరఖాస్తు రుసుము:** ఎస్సీ, ఎస్టీ పిడబ్ల్యూడి అభ్యర్థులు మినహా ఇతర అభ్యర్థులు రూ.250 ధరఖాస్తు రుసుము చెలించాలి,

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి.

**ధరఖాస్తు చివరి తేదీ** 6-2-2015

**పూర్తి వివరాలకు చూడవలసిన వెబ్‌సైట్:**www.sail.com

# ద్రౌపదీదేవి-ఆదర్శ భారతనారి

శ్రీమద్భాగవతంలోని కథ




చిన్నారుల పేజి



మహాభారత యుద్ధములో సర్వనాశనమైన కౌరవపతి దుర్యోధనుని సంతృప్తి పరచుటకై అశ్వత్థామ తన స్వభావానికి భిన్నముగా ప్రవర్తించి అతి కిరాతకముగా ఉపపాండవులను (పాండవుల పుత్రులు) నిద్రిస్తుండగా వధించాడు. ఆ ఘోరకృత్యం తెలుసుకున్న పాండువులు ద్రౌపదీదేవి దు:ఖానికి అంతులేదు. పసిపాపలైన బాలకులను నెత్తుటి మడుగులో చూసిన వారి గుండెలు పగిలాయి. తన పుత్రులందరినీ పోగొట్టుకుని విలపిస్తున్న ద్రౌపదీదేవిని ఓదార్చాడు అర్జునుడు. **"ఇంత దారుణమైన పనిచేసిన ఆ అశ్వత్థామను నీ వద్దకు లాక్కువస్తాను"** అంటూ పారిపోతున్న ఆ ద్రౌణి వెనకాల పడ్డాడు అర్జునుడు. శ్రీకృష్ణార్జునుల రథము తనను త్వరితగతిలో సమీపిస్తున్నదని తెలిసిన అశ్వత్థామ ప్రాణరక్షణకై బ్రహ్మాస్త్ర ప్రయోగం తప్ప అస్త్రమేదీ తనను కాపాడజాలదు అనుకుని, రథమాపి శుచిఅయ్యి, ఆచమించి, మంత్ర ప్రయోగం చేశాడు. ప్రళయకాల రుద్రునిలా సమీపించే ఆ బ్రహ్మాస్త్రాన్ని చూసి శ్రీకృష్ణుడు ప్రతి బ్రహ్మాస్త్ర ప్రయోగం చేయమని ఆజ్ఞాపించాడు.

అర్జునుడు కూడా శుచి అయ్యి ఆచనమించి పరమాత్మకు ప్రదక్షిణ చేసి బ్రహ్మాస్త్ర ప్రయోగం చేశాడు. ఆ రెండు అస్త్రాలు సూర్యాగ్నుల వలే ప్రజ్వరిల్లాయి. వాటి ప్రభావము చతుర్దశ భువనాలను దహింపగలదని తెలిసిన శ్రీకృష్ణుడు ఆ అస్త్రాలను ఉప సంహరించమనినాడు. అస్ఖలిత బ్రహ్మచారి అయిన శ్రీకృష్ణుని ప్రియమిత్రుడైన అర్జునుడు శాస్త్ర కోవిదుడు. అందుకే గృహస్థుడైనా కూడా బ్రహ్మచర్యమును పాటించుటచే రెండు బ్రహ్మాస్త్రాలనూ ఉపసంహరించగలిగాడు. అలా లోకాలను తన బ్రహ్మచర్య శక్తితో కాపాడిన అర్జునుడు ఆ అశ్వత్థామను బంధించి ద్రౌపదీదేవి ముందుకు తెచ్చి పడేశాడు. చిన్న పిల్లల ప్రాణాలు తీసిన ఆ అశ్వత్థామ ద్రౌపదిముందు సిగ్గుతో తల ఎత్తలేకపోయాడు. పరాన్ముఖుడైన గురుపుత్రునికి నమస్కరించి సుగుణవతియైన ద్రౌపదీదేవి ఇలా ధర్మభాషణం చేసింది.

**"నాయనా! మీ తండ్రి గారైన ద్రోణాచార్యుల వారి వద్ద మా మగవారు విద్యాభ్యాసం చేశారు. పుత్రరూపములో ఉన్న ద్రోణుడవునీవు. మాకు గురుతుల్యుడవైన నీవు ఇలా నీ శిష్యనందనులను దారుణంగా వధించడం ధర్మమా? తమకి హాని కలిగించినా ఎదుర్కోలేని పసివాళ్ళను నీకెన్నడూ అపకారము చేయని, అందాలు చిందే పాపలను నిదురించి ఉండగా చంపటానికి నీకు చేతులెలా వచ్చాయి? ఓ గురుపుత్రా! ఇక్కడ నేను నా పుత్రులకై ఏడుస్తున్నట్లే అక్కడ నీ తల్లి కృపి నీకోసం ఎంతగా విలపిస్తున్నదో, అర్జునుడు బంధించి తీసుకుపోయదన్న వార్తవినగానే ఎంత పరితాపమును చెందినదో"** ఇలా అని కృష్ణార్జునులవైపు చూసి –

**"ద్రోణాచార్యులవారు స్వర్గస్థులైనా ఇతని మీదే ఆశలు పెట్టుకుని జీవిస్తున్నది ఆ సాధ్వి కృపి. నాలాగే పిల్లవాడి కోసం ఎంత బాధపడుతూ ఉంటుంది. గురుపుత్రుడైన ఈ అశ్వత్థామను వదలి వేయండి! గురుపుత్రుని వధించుట ధర్మము కాదు"** అని అన్నది పరమ పతివ్రత అయిన ద్రౌపదీదేవి.

ఈ ప్రకారం ద్రౌపదీదేవి ధర్మసమ్మతంగా, దాక్షిణ్యసహితంగా, నిష్కపటంగా, నిష్పక్షపాతంగా, న్యాయంగా, ప్రశంసనీయముగా పలికినది. పాంచాలి మాటలు విని ధర్మనందనుడు ఎంతో సంతోషించాడు. భగవంతుడైన శ్రీకృష్ణుడు ఆమెను ఎంతగానో పొగిడినాడు. అక్కడ ఉన్న అందరూ ఆమె మాటలను సమర్థించారు. కాని భీమసేనుడు **"కన్న కొడుకులను క్రూరముగా చంపినవాడు కళ్ళముందున్నా కోపం తెచ్చుకోకుండా విడవ మంటుందేమిటి? స్వాభావికముగా దయ ఉన్నవాడే బ్రాహ్మణుడు కానీ ఇలా ఘోరకృత్యం చేసిన ఈ అశ్వత్థామ క్షమార్హుడు కాదు"** అంటూ ఆ అశ్వత్థామ పైకి దూకాడు. తొందరలో ఏమి చేస్తాడో అని ఆ గురుపుత్రునికి అడ్డంగా నిలబడినది ద్రౌపదీదేవీ!! శ్రీకృష్ణుడు చతుర్భుజుడై రెండు చేతులతో భీమసేనుడిని మిగిలిన రెంటితో ద్రౌపదిని వారించి ఇలా ధర్మబోధ చేశాడు. **"శిశుఘాతకుడూ, కిరాతకుడూ అయిన ఈ అశ్వత్థామ ముమ్మాటికి చంపదగిన వాడే. కానీ గురుపుత్రుడు పైగా విప్రుడు అయినందువల్ల వీనిని చంపకుండా శిక్షించాలి. ఒక వీరునికి తలగొరగటం కన్నా అవమానకరమైనది ఏదీ లేదు. ఈతని శిరోజాలు ఖండించి అవమానించి పంపుదాం."** అప్పుడు విశ్వమంతా కొనియాడ తగ్గవాడు వీరాధివీరుడూ అయిన అర్జునుడు ఆ అశ్వత్థామ శిరోజాలు ఖండించి అతని శిరస్సు మీదనున్న దివ్య (జ్ఞాన) మణిని తీసుకొని అవమానించి, బయటికి గెంటివేశాడు. అనంతరం చనిపోయిన వారందరికి దహనసంస్కారాలు చేసి గంగాతీరములో పొంగిపొరలే దు:ఖాన్ని దిగమ్రింగుకుని మరణించిన వారికి తిలోదకాలిచ్చారు పాండవులు. తరువాత శ్రీకృష్ణుడు పాండవులని గాంధారీ ధృతరాష్ట్రులని ఓదార్చినాడు. ఇలా శ్రీకృష్ణుడు మహాభారత యుద్ధం ద్వారా దుష్ట శిక్షణ చేసి భూభారాన్ని దించాడు.

**పిల్లలూ ఈ కథలో నీతి మరొక్కమారు చూద్దాం:–**పుత్రహంతకుడు కళ్ళ ఎదుటికి రాగానే **"గురుపుత్ర! నమస్కారం"** అని అనగలిగిన ద్రౌపదీదేవి మనస్సు యొక్క సౌందర్యం వర్ణణాతీతం. అంత దు:ఖములో ఉండికూడా ఏది ధర్మం ఏది అధర్మం అని ఆలోచించి మాట్లాడిన ఆమె ధర్మవర్తనం మనకు ఆదర్శప్రాయం. **"నా వలె ఆ కృపి పుత్రుని కోసం ఎంతగా ఏడుస్తుందో"** అని దయ, జాలి, కరుణ, క్షమ అనే పదాలకు సీమాంతం చూసి మహాపకారికైనా మహోపకారం చేయగల ద్రౌపదీదేవి వంటి ఆదర్శ నారీమణులు పుట్టిన మన భారతదేశం మహోన్నతమైనది.

**మనస్సు తనలోనే నరకాన్ని స్వర్గంగా, స్వర్గాన్ని నరకంగా తయారు చేస్తుంది.**



# ఫిబ్రవరి నెల రాశిఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**మేషం :**



బాగా తెలివిగా ప్రవర్తిస్తారు. ప్రతిపనీ సానుకూలం చేసుకొంటారు. అపవాదులు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఈ నెల అంతా భోజన అసౌకర్యం చాలా ఎక్కువ సార్లు అవ్వడం అవుతుంది. అందరి నుండి సహాయసహకారములు బాగా అందుతాయి. ఉద్యోగరీత్యా తిరుగుడు ఎక్కువ. ద్వితీయార్థంలో ప్రయాణ అసౌకర్యం, వాహన చికాకులు ఉంటాయి. విద్యార్థులు, షేర్ వ్యాపారులు 14వ తేదీ నుండి కొంచెం అధిక చికాకులు పడే అవకాశం ఉంది. ఆర్థిక విషయాలయందు ప్రతి పనిలోను ధనవ్యయం అధికం అవుతుంది. డబ్బు అవసరానికి తగిన విధంగా అందుతుంది. ఆరోగ్య విషయంలో 14వ తేదీ తరువాత అధిక జాగ్రత్తలు పాటించండి. రోజు నవగ్రహ స్తోత్రాలు పారాయణ చేయండి.

**వృషభం:**




అందరూ బాగా సహకరిస్తారు. మీరు కూడా అందరికీ సహకారం చేస్తారు. మీ యొక్క ఆలోచనలు అంతటా వేగంగా పనిచేస్తాయి. వాటి అమలు మాత్రం మందగమనంగా ఉంటుంది. వ్యాపార విషయాలయందు సమస్యలు అధికంగా ఉండి క్రమేణా మీ తెలివివలన వాటిని సరిచేసుకోగలుగుతారు. బుధ, శుక్ర సంచారం అనుకూలం దృష్ట్యా ప్రతిపనీ తెలివిగా, ఓర్పుగా సాధించడమే కాక బాగా ఆనందంగా జీవనం సాగిస్తారు. విద్యార్థులకు మంచి కాలము. ఆర్థిక విషయములయందు ఆదాయం స్థాయిని బట్టి ఖర్చులు చేసుకుంటూ ముందుకు వెళ్ళి సుఖపడతారు. ఆరోగ్యం విషయంలో యిబ్బందులు ఉండవు. ప్రతిరోజూ గణపతిని అర్చించండి.

**మిథునం:**



భోజన అసౌకర్యం ఎక్కువగా ఉంటుంది. గురువులు, పూజ్యులు, పెద్దలు దర్శనం తరచుగా చేస్తుంటారు. పుణ్యకార్యములు, శుభకార్యములలో ఎక్కువగా పాల్గొంటారు. మీ వృత్తి విషయాలయందు అన్ని విధాలా సానుకూల ఫలితాలు ఉంటాయి. యిచ్చిన హామీలు నిలుపుకోలేరు. విచిత్రమయిన అవరోధములు ఉంటుంటాయి. చిన్న చిన్న కలహాలకు అవకాశం ఉంటుంది. రోజూవారి కార్యముల మీద బహు శ్రద్ధ ఉంచవలసిన అవసరం ఉన్నది. ఆర్థిక విషయముల యందు ఆదాయం వృధాగా పోతుంటుంది. అందవలసినవి సమయానికి అందవు. ఋణ చికాకులు తప్పవు. ఆరోగ్యం విషయంలో బహుజాగ్రత్తలు పాటించవలసిన కాలము. విద్యార్థులకు యితర వ్యాసంగములు పెరుగుతాయి.

**కర్కాటకం:**



ఉద్యోగ, వ్యాపార విషయముల యందు స్వయంగా పనులు చేసుకోవడం మంచిది. భయపడనవసరం లేదు. కానీ జాగ్రత్తలు బాగా పాటించవలసిన కాలము. మీ యొక్క వాగ్ధోరణిని నియంత్రించుకొని కలహాలకు దూరంగా ఉండాలి. అన్నీ స్వయంగా పరిశీలించి చేయడమే ఈ నెల పెద్ద శాంతి కార్యము. అంతేకాక రోజూ నవగ్రహాలకు శాంతిపూజలు చేసుకోండి. దూరప్రాంత ప్రయణాలు విరమించడం మంచిది. ఆర్థిక విషయములయందు ఎవరి సలహాలు వద్దు. మీ యొక్క స్వంత ఆలోచనలు ఈ నెల అంతా సర్వదా శ్రేయస్కరము. ఆరోగ్యవిషయంలో పెద్ద యిబ్బందులు ఉండవు. విద్యార్థులకు కాలం అనుకూలంగా లేదు.

**సింహం :**



అతి ఓర్పు, మిత భాషణ ఉన్నవారు ఈ నెల బాగా సక్సెస్ అవుతారు. ఏ మాత్రం దూకుడుగా ప్రవర్తించిననూ సమస్యలు అధికం కాగలవు. కుటుంబ విషయంలో మౌనం మీ ప్రశాంతతకు కారణం కాగలదు. మరి యితర వ్యవహారములలో కూడా 13వ తేదీ నుండి జాగ్రత్త పడండి. నవగ్రహ హోమం చేయించుకోవడం మంచిది. అందరి నుండి సహకారం తగ్గుతుంది. ఉద్యోగ వ్యాపార విషయాలయందు బహు జాగ్రత్తలు పాటించవలసిన కాలమే. ఆర్థిక విషయములయందు ఆదాయం, వ్యయం, ఋణం ఒక పద్ధతిగా సాగవు, కొంచెం చికాకులు సృష్టిస్తాయి, ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించినవారికి మంచి లాభం, విద్యా వ్యాసంగం సరిగాసాగదు.

మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



కొన్ని సందర్భాలలో మంచి ఫలితాలు. కొన్ని సందర్భాలలో చికాకులు ఉంటాయి. మానసిక ఒత్తిడి ఎప్పుడూ వెంబడిస్తుంది. అయితే నష్టపడే దృష్టాంతం ఉండదు. కుటుంబంలో మీరు చేయవలసిన కార్యక్రమాలు సమయానికి చేయలేకపోవడం ద్వారా చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఉద్యోగ వ్యాపార విషయాల యందు మీకు ప్రత్యేక యిబ్బందులు ఉండవు. విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలు బాగా సాగుతాయి. సాఫీగానే ఉంటుంది. ఆర్థిక విషయముల యందు యిబ్బందులు లేకపోవడం దృష్ట్యా మిగిలిన అంశాలలో చికాకులు కూడా మీరు సరిచేస్తారు. ఆరోగ్య విషయంలో మాత్రం కొంచెం 15వ తేదీ నుండి జాగ్రత్త పడాలి. కుజ సంచారం రెండు నెలలు బాగాలేదు.

**తుల :**



ప్రతి పనిలోను తెలివి ఎక్కువగా ప్రదర్శించి అద్భుత విజయం సాధించే అవకాశం ఉన్నది. కార్య విజయం మీకు బాగా ఆనందం యిస్తుంది. ఏ పనిచేసినా తెలివిగా చేస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు బాగా పెరుగుతాయి. వృత్తి విషయాలలో తెలివి, ఓర్పుతో చాలా లాభాలు అందుకుంటారు. ప్రయాణ విషయాలలో జాగ్రత్తలు పాటించండి. ఋణములు యిచ్చి పుచ్చుకునే విషయంలో ఎక్కడా యిబ్బంది ఉండదు. కుటుంబ సౌఖ్యం అధికం. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగా ఉంటుంది. మరియు ఖర్చులు నియంత్రణ చేస్తారు. ముందు జాగ్రత్తల ద్వారా ఆరోగ్య విషయాలలో మంచి ఫలితాలు అందుకుంటారు. విద్యార్థులకు కాలం బహు అనుకూలం.

**వృశ్చికం:**




చికాకులు పెరిగే అవకాశం లేకుండా జాగ్రత్తలు పడతారు. ప్రతి పనీ స్వయంగా చేసుకొని రావలసి వస్తున్న కారణంగా శారీరక, మానసిక శ్రమ ఎక్కువ అవుతుంది. ఉద్యోగం విషయంగా వచ్చే అధికార ఒత్తిడి,వ్యాపారంగా వచ్చే తోటివారి పోటీ సరదాగా ఎదుర్కొంటారు. కుటుంబ సభ్యుల విషయంగా సహకారం తగ్గడం మీరు వారికి అధికంగా పనిచేయవలసి రావడం జరుగుతుంది. ఒక విచిత్రమయిన కాలమే నడుచును. ఆర్థిక విషయాలయందు అసమానతలు ఎక్కువ అవుతాయి. ఆశించిన రీతిగా మీకు ఈ నెల లాభాలు అందవు. ఆరోగ్య విషయాలలో యిబ్బందులు పెద్దగా ఉండవు. విద్యార్థులకు కాలం అనుకూలము. చండీకవచం పారాయణ చేయండి.

**ధనుస్సు :**



క్రమ క్రమంగా మంచి ఫలితాలు అధికంగా అందుకుంటారు. అవసరానికి తగిన ఆర్థిక వెసులుబాటు మీకు అన్ని విషయములయందు కనబడుతుంది. కుటుంబ విషయంలో అనుకూల శాతం బహు ఎక్కువ. ఇష్టార్థ ప్రాప్తి చాలా సార్లు గోచరమవుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలకు ఆటంకం రాగలదు. ఉద్యోగ, వ్యాపార విషయాలలో చిన్న చిన్న సమస్యలు తప్పవు. ఋణములు ఇచ్చిపుచ్చుకోవడం విషయాలలో జాగ్రత్త. ఆర్థిక విషయాలయందు ఆదాయం, వ్యయం రెండూ సమర్థంగా నడిపి మంచి ఫలితాలు పొందుతారు. అంతేకాక, జాగ్రత్తగా ఆరోగ్య విషయంలో ఉండి రక్షణాత్మక జీవనం పొందుతారు. విద్యార్థులకు కాలం అనుకూలము. షేర్ వ్యాపారులకు అనుకూలము.

**మకరం :**



మీ శ్రమ ఫలితాలతో నడిచే కాలము. 14వ తేదీ తరువాత రోజూవారీ కార్యములలో ఎంతో శుభసూచనలు ఉంటాయి. ఈనెల అంతా అనుకూలంగా ఉన్నట్లుగా గోచరిస్తున్నా చిన్న చిన్న సమస్యలు తరచుగా రాగలవు. ఎవరితోనూ కలహములు పెరిగేలా ప్రవర్తించవద్దు. దూరప్రాంత ప్రయాణములు చేయవద్దు. అయితే ఇవన్నీ కూడా పెద్దస్థాయి చికాకులు కాదు. జాగ్రత్తపడితే యిబ్బందులు లేకుండా ఈనెల అంతా కాలక్షేపం చేయవచ్చు. ఆర్థిక విషయములందు ఆదాయం రావడానికి యిబ్బంది లేదు. అయితే ఖర్చులు కొంచెం అధికమే. ఆరోగ్య విషయంలో నేత్ర సంబంధమయిన బాధలు ఉన్నవారు కొంచెం యిబ్బందులకు గురికాగలరు.

**కుంభం :**



ప్రతిపనీ చికాకులు అధికంగా కలుగచేయును. మీరు బాగా తెలివిగా ప్రవర్తిస్తారు. మరియు ధైర్యంగా ఉంటారు. తద్వారా చాలా మంచి ఫలితాలు అందుకొనే అవకాశం ఉంటుంది. అయినా ఏదో తెలియని ఒత్తిడికి గురి అవుతూనే ఉంటారు. మొత్తం మీద లాభదాయకమయిన కాలమే. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం బాగా అధికముగా ఉంటుంది. వృత్తి విషయంగా అభివృద్ధి ఫలితాలు ఉంటాయి. మానసికంగా బాగుంటుంది. ఆర్థిక విషయములయందు అనుకూలస్థితి కోసం చేయు ప్రయత్నాలు 14వ తేదీ తరువాత సానుకూలము. ఆరోగ్య విషయంలో చెప్పుకోదగిన యిబ్బందులు ఉండవు. విద్యార్థులకు కాలము అనుకూలము.

**మీనం :**



కొన్ని సందర్భాలలో కలహములు, కొన్ని సందర్భాలలో సానుకూల ఫలితములు ఉంటాయి. అలాగే కుటుంబ అవసరాలు ఎక్కువ అవుతాయి. వాటిని తెలివిగా సరిచేసుకుంటారు. ప్రయాణ విషయంలో, పనిముట్ల వాడకంలో గాయములు అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉంటుంది. బంధుమిత్రులు బాగా సహకరిస్తారు. ఉద్యోగ, వ్యాపార విషయాలలో సానుకూల ఫలితాలు అందుకుంటారు. ఆర్థిక విషయములయందు ధనం అవసరానికి తగిన విధంగా సర్దుబాట్లు కాకపోయినా యిబ్బంది ఉండదు. ఆరోగ్య విషయములో సానుకూలం కొంచెం తక్కువ. జాగ్రత్తలు పాటించాలి.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు:

**1.**ఆదిశైవ, కౌండిన్యస, అయ్యలూరి సుబ్రహ్మణ్య కామేశ్వరశర్మ, పుతే:5-10-1974, ఎత్తు:5.5, విద్య:10వ తరగతి, ఉద్యోగం: భూస్వామి (8 ఎకరాలు కొబ్బరి, 2 ఎకరాలు వరి), సంవత్సరానికి 3లక్షలు ఆదాయం, ***కాంటాక్టు:*** సెల్:9848599235.

**2.**ఎం.శ్రీరామ ఉమామహేష్, పుతే:23-11-1975, ఎత్తు:5.2, విద్య:బి.కాం., ఉద్యోగం: యానిమేషన్ డైరెక్టర్, జీతం: లక్ష, **కాంటాక్టు:**సెల్:8886867939.



**3.** మధ్వ,కౌశికస, ముప్పవరపు సుధీర్, పుతే:29-5-1977, ఉదయం గం॥5.58 నిము॥, అర్ధంకి, ఎత్తు:5.2, నక్షత్రం:హస్త 4వ పాదం, విద్య : బి.టెక్, ఉద్యోగం:సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (ఇమ్యూలెక్స్) నెలకు జీతం:3లక్షలు, ఎడమ మోకాలి క్రింద జైపూర్ కాలు కలిగి ఉన్నాడు. కావి:మంచి సాంప్రదాయం పి.జి. ఉంటేచాలు, శాఖాబేధం లేదు, కాంటాక్టు:యం. లక్ష్మీనరసింహ రాఘవేంద్రరావు, ఇం.నెం. 3-92-1, ఐ.యల్.టి.డి.కాలని, కొత్తపేట, చీరాల, ప్రకాశంజిల్లా, సెల్: 9849806827. (6-4)

**4.**వై.తె., భారద్వాజస, స్వయంపాకుల శివరామకృష్ణప్రసాద్, పుతే:15-9-1987, నక్షత్రం: మృగశిర 1వ పాదం, ఎత్తు:5.9, రంగు: చామనచాయ, విద్య:యజుర్వేదం (పుష్పగిరి పీఠం, హైదరాబాద్), ఉద్యోగం:, ధర్తీ డ్రెడ్జింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో ప్రధాన పురో హితుడు, జీతం:నెలకు 35వేలు, కావి: 10వ తరగతి/ఇంటర్/డిగ్రీ, వైదికులు, సంప్రదాయ కుటుంబం, కాంటాక్టు:స్వయంపాకుల లక్ష్మీనరసమ్మ, కంభంపాడు, మాచర్ల మండలం, గుంటూరు జిల్లా, సెల్:98481 67302, 9581378069.(6-5)

**5.**వై.తె., కౌశికస, సాగి వంశీకృష్ణ, పుతే:10-5-1985, నక్షత్రం:పూర్వాభాద్ర 1వ పాదం, ఎత్తు:5.10, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, ఉద్యోగం: హెచ్.పి.కంపెనీలో టీమ్‌లీడర్, జీతం:నెలకు 50వేలు, కావి:బి,టెక్/ఎం.టెక్/ఎంసిఏ/ఎంబిఏ, వైతె, ఎత్తు 5.5 పైన, సంప్రదాయ కుటుంబం, కాంటాక్టు:సాగి వెంకటనరసమ్మ, పవర్‌హౌస్ దగర్గ, మాచర్ల, గుంటూరు జిల్లా, సెల్:889711 8258, 958137 8069(6-5).



**6.**.వైదికులు, కాశ్యపస, తెల్కపల్లి వెంకటనరేష్, పుతే:10-11-1982, మధ్యాహ్నం 12.40, నక్షత్రం:పుబ్బ, ఎత్తు 5.8, రంగు:చామనఛాయ, విద్య:ఎం.ఎస్సీ, బిఇడి (ఫిజిక్స్) ఉద్యోగం: కేశవరెడ్డి స్కూల్, కర్నూలు, టచర్, మెటీరియల్ కో ఆర్డి, జీతం: నెలకు 20వేలు, కావి:ఎత్తు 5.8, కనీసం డిగ్రీ కాని బిఇడి, టిటిసి, చామనచాయ, వైదిక వధువు, నియోగులైన ఫర్వాలేదు, కాంటాక్టు:టి.వి. సత్యనారాయణ (ల్యాబ్ టెక్నీషియన్) 3వ లైన్,యన్‌జిఓకాలని,పామూరు (మం),ప్రకాశంజిల్లా సెల్: 9848742467, 9492087884.(3-3)



**7.**శ్రీవైష్ణవ, జమదగ్ని, శ్రీనివాస పొట్దర్, పుతే:9-3-1981, సమయం: ఉదయం 11.30 నక్షత్రం:అశ్వని, ఎత్తు:5.5, విద్య:బి.ఎస్సీ, డిప్లమో ఇన్ ఎలక్ట్రానిక్స్,ఉద్యోగం:కటర్ కంటర్(గ్రూప్‌ప హైటెక్‌సిటి, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 6లక్షలు, కావి:గృహిణి, శాఖా బేధం లేదు, గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలి, ఉద్యో గం ఉన్నా లేకున్నా ఫరవాలేదు, కాంటాక్టు:శ్యామ సుందర్, సెల్:8686900911, 900 0220208.(3-2)



**8.** వైదిక,వెలనాడు,హరితస,ఉత్తరాషాడ,వలివేటి శేఖర్,3-5-1982,విద్య: బి.టెక్, 5.6",రంగు: ఛామనఛాయ,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బెంగుళూరు,నెలకు రూ. 65వేలు,కావి: బి.టెక్ చదివి ఉద్యోగం చేసినా/ఉద్యోగం చేయలేకపోయినా ఫర్వాలేదు. విశాపట్టణం నుండి ఒరిస్సా వైపు అమ్మాయిలకు ప్రాధాన్యత కలదు. కాంటాక్టు:తండ్రి: వి.విశ్వేశ్వరరావు,ప్లాట్ నెం.302,ప్లాట్ నెం.539.540,శ్రీలక్ష్మీ బాలాజీ టవర్స్, ఐకాన్ హాస్పిటల్, కె.పి.హెచ్.బి.ఫేజ్-6,హైదరాబాద్:500085,సెల్:94948 6823.(3-2)

## వధువు

1.వాకిచర్ల కాంతసుధ,(లీగల్‌డైవర్సీ) పు.తె.:8-12-1980,నియోగి,ఆత్రేయస,మూల-2వపాదం,విద్య:డిప్లొమా ఎలక్ట్రానిక్స్, ప్రైవేటు,ఉద్యోగం, టాటా ఇన్సూ రెన్సు కంపెని, ఎత్తు: 5.0", రంగు: తెలుపు, నెలకు:రూ.9,500,**కా.వి:** మంచి కుటుంబం,స్థిరమైన చదువు,ఉద్యోగంలో 40 వేలకు పైగా జీతం రాబడి వుండాలి,శాఖాభేదం లేదు.**కాంటాక్టు** :వాకిచర్లవెంకటసుబ్బయ్య, ఇం.నెం. 3-6-89/2, అడ్వకేటు,పాతబద్వేలు రోడ్డు,గిద్దలూరు- 523 3 58.ప్రకాశంజిలాసెల్:9989372426. (3-2)

**2.**ఆరమద్రావిడ, కౌండిన్యస, కూచిభోట్ల సాయి మానస, పుతే:19-4-1992, ఎత్తు:5.8, రంగు: తెలుపు, రవిద్య:బి.టెక్ (సిఎస్‌సి), ఎంబిఎ (2వ సంవత్సరం చదువుచున్నారు), **కావి:**ఎత్తు 5.10 పైన ఉండాలి,వయసు తేడా 4సంవత్సరాలు ఉండాలి, సాఫ్ట్‌వేర్/సిఎ/రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి, ***కాంటాక్టు:*** తండ్రి: కే.జనార్ధనస్వామి, ముంగండ,సెల్::8886867939.

### కుర్తాళం స్వామివారిచే ఫిబ్రవరి 6వతేదీన వృద్ధాశ్రమ నూతన భవన ప్రారంభోత్సవం

ఒంగోలు: శ్రీబొల్లాపల్లి వెంకటసుబ్బారావు,శ్రీమతి వరలక్ష్మిగార్ల బ్రాహ్మణ వయోవృద్ధుల సేవాశ్రమ నూతన భవనమును ఫిబ్రవరి 6వతేదీన ఉదయం 11గం.కు కుర్తాళం శ్రీసిద్దేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీస్వామివారు ప్రారంభోత్సవం చేయనున్నట్లు జిల్లా బ్రాహ్మణసేవా సంఘ కార్యదర్శి చీమలమర్రి వెంకటసుబ్బారావు తెలిపారు. విశిష్ట అతిధులుగా ఆంధ్రరాష్ట్ర ఛీఫ్ సెక్రటరీ ఐ.వి.ఆర్. కృష్ణారావు,శ్రీసిద్దేశ్వరీపీఠ ముఖ్యపాలనాధికారి చామర్తి ఉమామహేశ్వరరావు,(రిటైర్డ్ ఐ.ఏ.యస్), సిద్దేశ్వరీ పీఠ ధర్మాధికారి పొత్తూరి వెంకటేశ్వరరావు విచ్చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బ్రాహ్మణసంఘాల వారందరూ రావాలని ఆయన కోరుతున్నారు. ఈ సేవాశ్రమము లాయర్ పేట,రాజీవ్‌నగర్‌ఎక్స్‌టెన్షన్‌లో కలదు. 5అంత స్తులు, 40గదులు,ఒక సమావేశం,వంటగది,భోజన శాల, లైబ్రరీ గది,సంరక్షకునికి గది,భజన మందిరం ,పార్కింగ్‌హాలు,అతిధుల వసతి గదులు,కమోడ్ టైపు లావెటరీలు,వేడినీరు,చల్లనినీరు వచ్చు ఏర్పాటు, అన్నిగదులకు ఏ.సి,టీ.వి.కేబుల్ కనెక్షన్ మరియు లిఫ్ట్ వసతికలదు. 24ముంది బ్రాహ్మణ వృద్ధులకు(పురుషులు, స్త్రీలు) వసతి,భోజన సౌకర్యంతోపాటు ప్రతిభ కలిగిన 24మంది బీద బ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత వసతి,భోజన సౌకర్యం కల్పించబడుతుందనివారు తెలిపారు. వివరాలకు:970 545 6900,950 2431397

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

దుర్మార్గంతో పోలుకొన్నప్పుడే మంచితనాన్ని గుర్తించగలం.



# ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం - హైదరాబాద్



ఎ. సుదర్శనరావు, మియాపూర్, హైదరాబాద్, ఫోన్: **040-23046192, సెల్: 9963203924.**

## వధువులు:

**1.** వై.వె., భారద్వాజస (స్పంగి), తంగెళ్ళ శ్రీవిద్య, పుతే:24-8-1989, కాకినాడ, నక్షత్రం:రోహిణి-2పాదం,ఎత్తు:5.6, విద్య: ఎరుపు, విద్య:బి.టెక్(ఇసిఇ), **కావి:**అదేశాఖ, సాఫ్ట్‌వేర్, బి.టెక్/పిజీ, మంచిఉద్యోగం, **కాంటాక్టు:** తండ్రి తంగెళ్ళ సూరిబాబు, బంసంత్ నగర్, పెద్దపల్లి తాలుక, ఫోన్:08728-228866, సెల్:97031 8198.

**2.** మురికినాడు, స్మార్త, హరితస, పి.నాగప్రవల్లిక, పుతే:12-9-1988,నక్షత్రం:ఉత్తర 3వ పాదం, రంగు:ఎరుపు, ఎత్తు:5.5, విద్య: యం.టెక్, హైదరాబాద్‌లో ఉద్యోగం,**కావి:**శాఖ/ఉపశాఖలు, సాఫ్ట్‌వేర్, మంచి ఉద్యోగం, పి.జి., **కాంటాక్టు:**తండ్రి పి.రామమోహన్‌శాస్త్రి, అనంతపూర్, సెల్:7032731920.

**3.**ఆ.ని., భారద్వాజస, తరగ లక్ష్మీ తేజశ్విని, పుతే:4-11-1994, సమయం:ఉదయం 11.45, ప్రత్తిపాడు, నక్షత్రం:అనూరాధ 1వ పాదం, ఎత్తు:5.5, విద్య:బి.ఎస్సీ, యం.బి.ఎ., **కావి:**అదేశాఖ, గవర్న మెంట్/ప్రైవేట్, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**వెంకటేశ్వరరావు, తల్లి లీలా, గుంటూర్, సెల్:8985111703, 9290793966.

**4.** వైదికి, మురికినాడు, గౌతమస, భైరవజోసుల కౌముది, నక్షత్రం: ఆరుద్ర 3వ పాదం, ఎత్తు:5.3, విద్య**యం.డి (యనస్తీశియా)**స్టూడెంట్, **కావి:**యం.డి., క్లినికల్ సైడ్, శాఖలు/ఉపశాఖలు, **కాంటాక్టు:** తండ్రి:బి.రాఘవశర్మ, కర్నూలు, సెల్:9490552488.

**5.**నందవదీకి నియోగి, కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే: 30-10-1989, నక్షత్రం:స్వాతి 4వ పాదం, ఎత్తు:5.0, రంగు:ఎరుపు, విద్య:.యం.టెక్, (ఇసిఇ), **కావి:**అదేశాఖ/ఉపశాఖలు, పీ.జీ, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి యస్.రాము, మహబూబ్‌నగర్, ఫోన్: 0854-2247577, సెల్:9491307175, 9440636965.

**6.** గోల్కొండ వ్యాపారులు, భారద్వాజస, బోయనపల్లి రుక్మిణి, పుతే: 17-10-1984, సమయం:రాత్రి 7.32, రామచంద్రాపురం, నక్షత్రం: పునర్వసు 3వ పాదం, ఎత్తు:5.2, ఉద్యోగం:కాకినాడలో డాక్టర్, **కావి:**ఏదైనా మెడికల్, పి.జి., సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి బోయనపల్లి రామదాసు, కాకినాడ, సెల్:9618087598, 0900 8767327, 8978942404.

**7.**వై.తె., హరితస, బొడ్డుపల్లిరేఖ, పుతే:5-11-1988, ఎత్తు:5.8, రంగు:ఎరుపు, అందం, విద్య:బి.ఎ., (డిగ్రి), ఉద్యోగం:విశాల్ యఫెక్ట్సు, **కావి:** 5.9పైన, సాఫ్ట్‌వేర్, పి.జి., మంచి ఉద్యోగం, **కాంటాక్టు:** నటరాజన్, సెల్:9701944908, 9963674080.

**8.**ఆ.ని., కాశ్యపస, కొలిపాక మనస్విని ఆనందమయి, పుతే: 24-9-1989, నక్షత్రం:పునర్వసు 4వ పాదం, ఎత్తు:5.6, విద్య: బి.టెక్, ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైదరాబాద్, జీతం:45వేలు, **కావి:** అదేశాఖ పి.జి., సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి రామకృష్ణ, హైదరాబాద్, సెల్:9848905357.

## వరులు:

**1.**ఆ.ని., భారద్వాజస, కొచ్చెర్ల మణికంఠ, పుతే:9-10-1984, సమయం:ఉదయం 6.20, నర్సరావుపేట, ఎత్తు:5.8, నక్షత్రం:ఉత్తరాభాద్ర 2వ పాదం, అందం, విద్య:బి,టెక్, ఉద్యోగం:ఇన్ఫోసెస్, జీతం:నెలకు 75వేలు, **కావి:**శాఖ/ఉపశాఖలు, బి.టెక్/సాఫ్ట్‌వేర్/మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి:రామకృష్ణ, హైదరాబాద్, సెల్:8522954671.

**2.**ప్ర.శా.ని., కౌండిన్యస, ఇంటూరు అనీల్‌కుమార్, పుతే:27-6-1982, సమయం:రాత్రి 2.16, గుంటూర్, నక్షత్రం:పుబ్బ 4వ పాదం, ఎత్తు:5.3, విద్య:బి.టెక్(ఇసిఇ), ఉద్యోగం:క్వాలిటీ ఇంజనీర్, హైదరాబాద్, జీతం:నెలకు 40వేలు, **కావి:**శాఖ/ఉపశాఖలు, డిగ్రి, ఇంటర్, **కాంటాక్టు:**తండ్రి సత్యనారాయణ, ఒంగోలు, సెల్:7702999149, 9704959511.

**3.** వై.వె., భారద్వాజస, అద్దంకి వంశీకృష్ణ, పుతే:23-7-1976, సమయం:రాత్రి 1.08, నెల్లూరు, నక్షత్రం:రోహిణి 3వ పాదం, విద్య:బి.కాం., యం.కాం., ఉద్యోగం:హైటెక్‌సిటీలో ఉద్యోగం, జీతం:నెలకు 50వేలు, **కావి:**డిగ్రి, శాఖ/ఉపశాకలు, **కాంటాక్టు:**అక్క లక్ష్మి, హైదరాబాద్, సెల్:9912206033, 99122 206633.

**4.** ఆ.ని., శాంఖ్యాయనస, అడివి పవన్‌కుమార్, పుతే:24-2-1979, బాంబె, నక్షత్రం:ఉత్తరాషాఢ 4వ పాదం, ఎత్తు:6.2, అందం, విద్య:యం.సి.ఎ., ఉద్యోగం:టీమ్‌లీడర్, హైదరాబాద్, జీతం:నెలకు 1లక్ష,, **కావి:**అదేశాఖ/డిగ్రి/ఉద్యోగం, **కాంటాక్టు:** తల్లి, సావిత్రి. హైదరాబాద్, సెల్:8793546001.

**5.**ఆ.ని., సాంఖ్యాయానస, అడివి శ్రీధర్, పుతే:1-12-1978, సమయం:సాయంత్రం 6.00, నక్షత్రం:మూల 1వ పాదం, అందం, విద్య:యం.బి.ఎ., ఉద్యోగం:లాబ్‌లో ఉద్యోగం, జీతం: నెలకు 40వేలు, **కావి:**శాఖ/ఉపశాఖలు, డిగ్రి, **కాంటాక్టు:** సావిత్రి, హైదరాబాద్, 9793546001.

**6.**ఆ.ని., కాశ్యపస, ఏడిద రవికుమార్, పుతే:28-6-1981, సమయం:రాత్రి 10.30, కాకినాడ, నక్షత్రం:కృత్తిక 2వ పాదం, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:బి.ఎ., ఉద్యోగం: సీనియర్ అసిస్టెంట్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్, జీతం:నెలకు 25 వేలు, హైదరాబాద్, **కావి:**అదేశాఖ, డిగ్రి/ఇంటర్, **కాంటాక్టు:** తల్లి శారద, హైదరాబాద్, ఫోన్:040-64628681, సెల్:955 3155372.

**మిగతా 36వ పేజీలో . . .**

**బాగా చెప్పడం కంటే బాగా చేయడం ఉత్తమం.**

35వ పేజీ తరువాయి. . . . . .

**7.**గో.వ్యా, విష్ణువర్ధన్,అనాసపురపు రాజగోపాల్, పుతే:9-12-1977, నక్షత్రం:అనూరాధ 3వ పాదం, ఎత్తు:5.8, అందం, విద్య:బి.ఇ., ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, టిసియస్, జీతం:నెలకు 80వేలు, సొంతిల్లు, కారు, **కావి:**శాఖబేధం లేదు, సాఫ్ట్‌వేర్, యమ్‌సిఎ, బిఇ, **కాంటాక్టు:**ఎ.రామమోహన్‌రావు, హైదరాబాద్, సెల్: 09885 832978, 9000502002.

**8.**ఆ.ని., కాశ్యపస, కొలిపాక శ్రీకృష్ణసాకేత్, పుతే:7-2-1987, సమయం:సాయంత్రం 6.22, గుంటూర్, నక్షత్రం:రోహిణి 1వ పాదం, ఎత్తు:5.10, అందం, విద్య:బి.టెక్ యం.బి.ఎ.,ఉద్యోగం: యం.యన్‌సి,, జీతం:నెలకు 60వేలు, **కావి:**ఎత్తు 5.3పైన ఉండాలి, ఉద్యోగం, డిగ్రి, పి.జి., **కాంటాక్టు:**తండ్రి రామకృష్ణ, హైదరాబాద్, సెల్:9848905357.

**9.**వై.వె., కౌశికస, యనమండ్ర శ్రీకాంత్, పుతే:5-9-1981, సమయం:ఉదయం 12.04, కొత్తగూడెం, ఎత్తు:5.8, నక్షత్రం: విశాఖ 3వ పాదం, విద్య:బి.కాం., ఎం.బి.ఎ., ఉద్యోగం:ట్రస్టు కాప్టెల్ బెంగళూరు, జీతం:నెలకు 70వేలు, **కావి:**డిగ్రిపైన శాఖబేధం లేదు, ఉపశాఖలు, **కాంటాక్టు:** వై.సోమానందశర్మ, హైదరాబాద్, సెల్:9966669244.

**10.**ఆ.ని., భారద్వాజస, రేవూరి రామకృష్ణన్, పుతే:25-7-1985, సమయ: 12.20, జగ్గయపేట, నక్షత్రం:స్వాతి 4వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్, ఉద్యోగం:టెక్ మహేంద్ర, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 5లక్షలు, **కా.వి.:** డిగ్రీపైన, **కాంటాక్టు:** తండ్రి రామకృష్ణ, హైదరాబాద్, ఫోన్:040-27036233, సెల్:9490 626233.

**11.**వై.వె., కౌశికస, నారుమంచి వెంకటలక్ష్మీ నాగ ఆనంద్ పుతే:7-10-1980, నక్షత్రం:ఉత్తర 2వ పాదం, ఎత్తు: 5.3, విద్య:బి.ఎ., విద్య:ఐటిఐ, ఎలక్ట్రికల్, ఉద్యోగం:సి. యమ్.ఎసి. ప్రయివేట్ లిమిటెడ్, హైదరాబాద్, జీతం:నెలకు 15వేలు, సొంతిల్లు,కా.వి: గృహిణి,ఇంటర్, **కాంటాక్టు:** తల్లి సీతామహాలక్ష్మీ, మేన మామ కడియం హరనాధశాస్త్రి, ఫోన్:040-23045075, సెల్: 8185026152, 9701358738.9951881127.

**12.**ఆ.ని., గౌతమస, పింగళి నరసింహం, , పుతే:31-5-1974, రాత్రి 8.45,నక్షత్రం:చిత్త 2వ పాదం, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:బి.కాం.,మార్కెటింగ్ మేనేజర్,జీతం:నెలకు 25వేలు,**కా.వి:** శాఖాభేదం లేదు **కాంటాక్టు:**తండ్రి సోమశేఖరశర్మ, హైదరాబాద్, సెల్:9440356643, 834110 3549.

**13.**ఆ.ని., శ్రీవత్సస, కావూరి వై.యన్.యస్.రామకృష్ణ, తండ్రి నరసింహరావు, పుతే:2-12-1981, చిలకలూరిపేట, ఎత్తు:5.5, నక్షత్రం:శ్రవణం 1వ పాదం, అందం, సొంతిల్లు, విద్య:బి.కాం., టాక్స్‌కన్సల్‌టెంట్, సొంతం, జీతం:నెలకు 50వేలు, **కావి:**శాఖ/డిగ్రి, **కాంటాక్టు:**తండ్రి నరసింహరావు, హైదరాబాద్, సెల్:8500884455, 9700884455.040-3249970.

**14.**ఆ.ని., సాంఖ్యాయనస, కోనంకి ఫణిసాయిగోపాల్, పుతే:21-9-1982, నక్షత్రం: స్వాతి 3వ పాదం, ఎత్తు:5.11, విద్య:ఎం.బి.ఎ, ఉద్యోగం:శాప్, ఇప్రొ, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 10లక్షలు, సొంతిల్లు, ఆస్తి, **కావి:**అదేశాఖ, డిగ్రి, పి.జి., ఉద్యోగం, **కాంటాక్టు:** తండ్రి నరసింహమూర్తి, హైదరాబాద్, ఫోన్: 040-27615048, సెల్:9441206396.

**15.**వై.వె.,కౌండిన్యస, శిష్టాల నీలవెంకటశేషాచలం, పుతే:15-8-1986, తెనాలి, నక్షత్రం:ఆరుద్ర 2వ పాదం, ఎత్తు:5.5, రంగు: నలుపు, విద్య:ఇంటర్, ఉద్యోగం:పౌరోహితం, తెనాలి, జీతం:నెలకు 25వేలు, **కావి:**గృహిని, **కాంటాక్టు:** 9849920726.

**16.**వై.వె., కౌండిన్యస, శిష్టాల శ్రీమన్నారాయణ, పుతే:9-1-1969, తెనాలి, నక్షత్రం:ఉత్తరాభాద్ర 4వ పాదం, ఎత్తు: 5.6, రంగు:ఎరుపు, విద్య:ఎం.ఎ.,ఉద్యోగం:కాటరింగ్,హైదరాబాద్, జీతం:నెలకు 25వేలు ఆదాయం, **కావి:**గృహిణి, శాఖబేధం లేదు, **కాంటాక్టు:** హైదరాబాద్, సెల్:9849920726.

# తెలుగువారి వివాహ సంప్రదాయం

**వివాహంలో జరిపించే ముఖ్యమైన అంశాలు:**

1.పెళ్ళి చూపులు, 2.నిశ్చితార్థము, 3.స్నాతకము, 4.కాశీప్రయాణం, 5.వరపూజ-ఎదుర్కోలు, 6.గౌరీవ్రతం, 7.మంగళ స్నానాలు, 8.కన్యావరణము, 9.మధుపర్కాలు, 10.యజ్ఞోపవీతధారణ, 11.మహాసంకల్పము, 12.కాళ్ళు కడుగుట, 13.సుముహూర్తం, 14.కాళ్ళు తొక్కించటం, 15.కన్యాదానం, 16.స్వర్ణజలాభిమంత్రం, 17.యోత్రబంధనం, 18.మంగళసూత్రధారణ, 19.తలంబ్రాలు, 20.బ్రహ్మముడి, 21.అంగులీకాలు తీయడం, 22.సప్తపది పాణిగ్రహణం, 23.హోమం, 24.సన్నికల్లు తొయడం, 25.రాజహోమం, 26.స్థాలీపాకలం, 27.నాగవల్లీ, 28.సదస్యం, 29.నల్లపూసలు కట్టడం, 30.అరుంధతీ దర్శనం, 31.ఉయ్యాలలోని బొమ్మను అప్పజెప్పడం, 32.అంపకాలు, గృహప్రవేశం, 33.సత్యనారాయణ స్వామి వ్రతం, 34.కంకణ వియోచనం, .2.గర్భాదానం.






**ఫోటోతో రూ.200/- ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:…………………………………………………………………………………..

పుట్టిన తేది:…………………… నెల:……………………….సంవత్సరం:……………………………

శాఖ……………………………… గోత్రం:…………………………

నక్షత్రం:………………………………

చదువు:……………………………………

ఎత్తు:………………………………రంగు:………………………

ఉద్యోగ వివరాలు:………………………………………………జీతం వివరాలు (నెలకు)రూ………………

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:………………………………………………………

………………………………………………………………………………………………………

పూర్తి చిరునామా:: –………………………………………………………………………………

………………………………………………………………………………………………………

ఫోన్:…………………………సెల్:……………………………మీరు యం.ఓ. చేసినతేది:………………

**గమనిక:1.** ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/- ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)


2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.





**= 130/-**

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛారణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) అందించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, కొరియర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

**వివరములకు :** యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !



మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " యజ్ఞోపవీతం " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "యజ్ఞోపవీతం" పత్రిక విడిప్రతి రూ. 15/-కాగా, మీరు ఈ సందర్భంగా అందించే పత్రికలకు కేవలం రూ.13/- లకే అందజేయబడుతుంది. అయితే కనీసం 20 కాపీలు రూ. 260/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీరు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీరు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ చేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో అందజేయబడతాయి.

ప్రపంచంలో ఇపుడా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, నిశ్చితార్థం, వివాహం, శ్రీమంతం, నామకరణం, స్వదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ పొందినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మీ వ్రతం, నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పు కునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీవంతు సహకారం అందిస్తారు కదూ !

**మరింత సమాచారం కొరకు :** ఏ సందర్భ, ఎన్ని కాపీలు, ఏ తేదీనాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్/ ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.



Cell : 9966250595, 9912417906

# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం దగ్గర,
## త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

# మహాశివరాత్రి పర్వదిన సందర్భముగా భక్తులకు చేయు అన్నదాన కార్యక్రమంలో మీరు భాగస్వాములు కండి !

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన పుణ్యం, శ్రీశైలప్రాకారమును ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ఒక్క ముద్ద పెట్టినను అంతటి పుణ్యము లభించును.

ఈ అన్నదాన కార్యక్రమంలో మీరు భాగస్వాములు కండి. కుల, మతాలకు తావు లేకుండా అందరికీ అన్నదానం జరుపబడును. కావున అన్నదానంపై విశ్వాసమున్న ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చు. రూ. 500/- ల నుండి ఎంత మొత్తమైన ఈ క్రింది చిరునామాకు పంపిన మీకు కొరియర్‌లో శ్రీ త్రిపురాంతకేశ్వరుని, శ్రీ బాలా త్రిపురసుందరీదేవి ల్యామినేషన్ ఫోటోను, ప్రసాదం పంపబడును. విరాళమిచ్చిన వారి పేర్లు యజ్ఞోపవీతం పత్రికలో ప్రచురించబడును.

రూ. 500/- పైన అన్నదాన విరాళము పంపే దాతలు SBI Online లో 32192389779, I.F.S. Code No. SBIN0012918 అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం పేరు మీద నగదుగా చెల్లించేవారు విరాళ మొత్తంతో పాటు అదనంగా రూ. 50/-లు (బ్యాంకువారి ఖర్చులు) చెల్లించవలెను. అలాగాక నెట్ ద్వారా ట్రాన్స్‌ఫర్ లేదా SBI చెక్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసేవారు అదనపు చార్జీలు చెల్లించాల్సిన పని లేదు.

రూ. 2000/- ల పైన అన్నదాన విరాళం పంపిన వారి ఫోటోను " యజ్ఞోపవీతం " లో మల్టీకలర్‌లో ప్రచురించబడును. డి.డి. / చెక్ M.O. లు పంపేవారు ఈ క్రింది చిరునామాకు కొరియర్ / పోస్ట్ ద్వారా పంపగలరు.

**చందాదారులకు గమనిక :** జనవరి నెలలో యజ్ఞోపవీతం పత్రికతో పాటు పంపిన రశీదు పుస్తకమును, తమ పూర్తి అడ్రస్, సెల్ నెంబరు మరియు మీరు బ్యాంకులో జమ చేసిన కౌంటర్ ఫైల్‌ను తప్పక పంపగలరు.

**ఓరుగంటి మల్లిక్,** అధ్యక్షులు
అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా కు పంపవలెను.
సెల్ : 99662 50595, 94404 58966, 99124 17906

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell: 9440458966
Printed at Sri ... 5/51, Sivalayam Street, Markapur ... Editor: ORUGANTI MALLIK